


ఆంధ్ర
వారపత్రి
మగవారికి మాత్రమే
8-3-61
25నయాపైస



ప్రత్యూషంలో ప్రయాణం

చిత్రకారుడు :—ఎన్. ఎం. మోహన్ (తిరుపతి)


మార్చి
విడుదల!
పూర్ణ
రిలీజ్
KAS. ప్రొడక్షన్స్
సమర్పించు
B.V.N ప్రొడక్షన్స్ వారి
పాతాళ
భైరవుడు
(తెలుగు)
మాటలు
పద్మరాజు
పాటలు..
వడ్డాది, వరప్రసాదరావు
సంగీతం
పామర్తి
నిర్మాతలు
కె. ఆంజనేయులు, కె. సత్యనారాయణ
FLOODLIGHT

ఆంధ్రసచిత్ర
వారపత్రిక

ఉత్తరాలు

తెలుగు వెలుగులు

ఈవారం (22-2-61) ఆంధ్ర సచిత్ర వారపత్రికలో "తెలుగువెలుగులు" చూడగానే అత్యధికమైన ఆనందంకలిగింది. అంతటి ఆనందంలోను కొంత నిరుత్సాహం కలిగింది. ఎందుకంటే శ్రీ రామానుజరావుగారి ప్రజ్ఞా ప్రాభవాన్ని గురించి, ప్రతిభా సంపదను గురించి "తెలుగువెలుగుల్లో" వ్రాసింది చాలా తక్కువ. 'దిక్కూ మొక్కూ' లేనివాడు ఆయన తెలంగాణా సాహిత్యరంగంలో ప్రవేశించి 'దిక్కూ మొక్కూ' లేని తెలుగు సారస్వతరంగంలో పట్టినదుమ్ము దులిపివేసి వచ్చేతోరణాలు కట్టిన భాషాసేవకుడే. నేడు ప్రయోజకులై ప్రఖ్యాతులైన సాహిత్యవేత్తలందరికీ ప్రారంభాన 'ప్రీతికలు' వేసి నిలబెట్టినది శ్రీ రావుగారే. కవితనల్లడంలోనే ఊరుకోకుండా ఆయన తనకలాన్ని, బలాన్ని విద్యా, రాజకీయరంగాలకు కూడా మరలించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రప్రభుత్వం హిందీమయంచేయ తలపెట్టినప్పుడు గట్టిగా ఎదిరించి విజయం సాధించిన విద్యావేత్త శ్రీ దేవులపల్లి. బహుశాస్త్ర సాధక ప్రణాళికగా తెలంగాణాకు ఆయన చేసినసేవ ఇపుడు విస్తృతంగా ఆంధ్రదేశానికంతకు అందుతున్నది. అందుకే ఆయన పార్లమెంటులో ప్రవేశించడం సార్థకమైనది. మీకుమిక్కిలిగా కృతజ్ఞతాస్తులు.

కల్యాణకుమార్ (హైదరాబాదు)

*   *   *

అందరి హృదయాలకు ఆహ్లాదపరచే మీ (మా) ఆంధ్ర సచిత్ర వారపత్రికలో 'తెలుగు వెలుగులు' శీర్షికలో ప్రతిసారి ఆంధ్రదేశములో నున్న ప్రతిభావంతుల గురించే వ్రాస్తూయున్నారు. ఆంధ్రలోనే గాక ఆంధ్రేతర ప్రాంతములలోకూడ మన తెలుగువారు మిక్కిలి ప్రతిభావంతులై ప్రకాశిస్తూయున్నారు. అలాంటి వారిని గూడ 'తెలుగు వెలుగులు' శీర్షికక్రింద ప్రచురిస్తే ఆ పేరుకు వన్నె తెచ్చినట్లుంటుంది.

యం. వి. యస్. ప్రసాద్ (రాజంపేట)

మీ ఆంధ్ర సచిత్రవారపత్రికలో ఈ వారం తెలుగు వెలుగులలో శ్రీ దేవులపల్లి రామానుజరావుగారిని గూర్చి వ్రాయటం చాల సంతోషకరమైన విషయం. మీరు వారిని గూర్చి ప్రచురించినపుడు వారి యడ్రస్‌గూడ పంపినచో చాల బాగుండునని తలచుచున్నాను.

వి. యస్. గంగాధరశాస్త్రి (తణుకు)

*   *   *

తెలుగు వెలుగులు శీర్షికద్వారా ఉత్తమ దేశసేవకులు ప్రముఖ సాహితీపరులు అయిన శ్రీ దేవులపల్లి రామానుజరావుగారిని పరిచయం చేసినందులకు మీకు నా (మా) ధన్యవాదములు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీకి రెండుదఫాలు కార్యదర్శిగా పనిచేసి వీరు చేసిన సాహితీసేవ అపారము.

అవంత్స శ్రీరామకృష్ణ వెంకటేశ్
(గొల్లప్రోలు)

*   *   *

ఈ వారం (22-2-61) సచిత్ర వారపత్రికలోని 'తెలుగు వెలుగులు' శీర్షికలో 'శ్రీ దేవులపల్లి రామానుజరావు'గారిని గూర్చి ప్రచురించిన అఖండసేవ మిక్కిలి కొనియాడదగినది.

"సారస్వత సేవలో మాత్రం రామానుగతుడైన, రామానుజునిలాగ నిశ్చలమనస్సుతో జీవితమే పణంగా ఒడ్డినా"రని వ్రాసిన విషయం కడురమ్యంగా ఉంది.

తెలుగుదేశంలో ఈవిధంగా వెలుగులోనికి వచ్చిన మహానాయకులు, కళాకారులను గూర్చి వరుసగా ప్రచురిస్తూ మా అభిమానం చూరగొంటున్న మీకు మా ధన్యవాదములర్పిస్తూ...ముగిస్తున్నా.

కొండపల్లి వేంకటేశ్వరరావు
(హనుమకొండ)

*   *   *

అభిరుచులకు అనుగుణం

ఆంధ్ర సచిత్ర వారపత్రిక క్రొంగ్రొత్త శీర్షికలతో దినదినాభివృద్ధి చెందుచు, పాఠకుల అభిరుచులకు అనుగుణముగా తయారగుచున్నదని తెలుపుటకు చాల సంతసించుచున్నాను. 22-2-61 వ తేది పత్రికలోని కార్టూనులు బ్రహ్మాండముగా నున్నవి. "80 రోజులలో భూప్రదక్షిణం" వారం వారం చాల కుతూహలము కలిగించుచున్నది. "మన మూ-మన దేహస్థితి" శీర్షిక విజ్ఞానాభివృద్ధికి తోడ్పడునట్టిదై నను సామాన్యపాఠకులకు అందుబాటులో లేదు. కె. రాజ్యలక్ష్మిగారి "ఉండీలేకపోవడంకన్న లేకపోవటమే మేలు" అను వ్యాసము నిర్మాణాత్మకముగా యున్నది. రచయిత్రికి నా ధన్యవాదములు. "లేఖలు" శీర్షికకు ఎక్కువగా ప్రాముఖ్యమునిచ్చి వివిధ అభిప్రాయములతో కూడిన ఉత్తరములు ప్రచురించవలసినదిగా కోరుచున్నాను.

మచ్చా లక్ష్మీనరసింహారావు (ఇప్పగుంట)

ఉన్నత ప్రమాణం

15-2-61 వ తేది పత్రిక మరో మెట్టు పైకి పోయి ఉన్నత ప్రమాణాన్నందుకుంది, చక్కని వ్యాసాలతో, క్రొత్తపంథాలో నడచిన కథలతో, చక్కిలిగింతలు పెట్టే కార్టూనులు, పొట్టికథలతో నన్ను ముగ్ధుణ్ణిచేసింది "వారపత్రికలో ఇన్ని విలువైన రచనలుంటాయేమే?!" అనుపించింది. ఇటువంటి 'స్టాండర్డు'ను కంటిన్యూ చేస్తూ మాకు క్రొత్త శీర్షికల నందిస్తున్న పత్రికకు, రచయితలకు, సంపాదకునికి ధన్యవాదాలు.

ఆర్. శేషగిరిరావు (అహ్మదాబాద్)

*   *   *   *

కార్టూనులు

ముక్కోటి ఆంధ్రులకు ముచ్చటైన మా (మీ) వారపత్రికలో నానాటికి కార్టూనులు చాల వింతగాను, వినోదముగాను వుంటున్నాయి. నేడు నవ నాగరకత ప్రజలలో ఎట్లాగైతే అభివృద్ధి చెందుచున్నదో అట్లాగే, విజ్ఞానానికి, వికాసానికి ఉపయోగపడుచున్న మా (మీ) వారపత్రికలోని కార్టూనులుకూడా ప్రజలకు రెట్టింపుగా నవనాగరకతను నేర్పుచున్నవి. దీనికి తగినట్లుగా 22-2-'61 వ తేదీన వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని కార్టూనులన్నిటిలోను "ఈ గుడ్లమీద కూర్చోలేకచస్తున్నాను! డైరీ ఫారం తీసుకుపోయి పిల్లలు చేయించి తీసుకురండి!" అను కార్టూను చాల బాగున్నది.

ఎమ్. రాధాకృష్ణ (నిజామాబాద్)

*   *   *

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించుచున్న కార్టూనులు చాలా బాగున్నాయి. 22-2-61 వ తేది పత్రికలో ప్రచురించిన, ఎగోని శ్యామ సుందర్ (గుత్తి)" గారి కార్టూను చాలా బాగున్నది. మమ్మల్ని ఆ కార్టూన్ కడుపుబ్బ నవ్వించింది.

ఎమ్. శ్రీనివాసమూర్తి వయస్సు 12 సం॥ (మదనపల్లి)

*   *   *

ఊరమెన్ కార్టూను

22-2-1961 వ తేది ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని ఊరమెన్ గారి కార్టూనులో నేటి ఆంధ్రరాజకీయ ముఠా తత్వమును చక్కగ చిత్రించారు. ఊరమెన్ గారికి పత్రికద్వారా అభినందనములు. ఇకనైన మన ఆంధ్ర నాయకులు ఎంతవరకు సరి దిద్దుకోనగలరో వేచి చూద్దాం.

ఎస్. పెద్ది రెడ్డి (మదనపల్లి)

*   *   *

అభినందనలు

మీయొక్క విలువైన ఆంధ్ర సచిత్ర వారపత్రిక (22-2-61) లో 6 వ పేజీనవున్న కార్టూనుచూచి ఆశ్చర్యపడ్డాను. మరొకవైపు విచారింనానుగూడ. భారత ప్రధాని ఆంధ్రలో మురాతత్వాలను నిర్మూలించడానికి కృషిచేశారు. తన హైదరాబాదు రాక యావద్భారతదేశ నిమ్నజాతికోక / కలవరపాటు కల్గించినది. కులతత్వవర్గాలుండరాని ప్రభుత్వమవసరమని, నిమ్న జాతి సమాఖ్యలాంటి సమావేశసభలు జరిపించడం నిరుపయోగమని హెచ్చరించారు. కానీ శ్రీ వారు నిజాన్ని మరచిపోయినట్లున్నారు. దానికితగ్గట్లు మీ కార్టూనులో అభివృద్ధిలోవున్న వర్గాలు అన్నివిధాల బలవంతులైయుండ, వారితో బక్కబడి బలహీనులైన నిరుపేదలు నిమ్నజాతులు పోటీ౦డగలశక్తిగలదా, అన్నట్లుచూపారు మీ ఆదర్శమైన సూచనకు నా హృదయ పూర్వక అభినందనలు.

సి. వి. సిద్దయ్యమూర్తి (పాకాల)

*   *   *

ముఖచిత్రం మాట

అన్ని విధాలా అభివృద్ధి పొందిన మీ ఆంధ్ర సచిత్రవారపత్రిక అట్టమీద బొమ్మలు మాత్రం యథాస్థితిలోనే ఉండిపోవడం కొంచెం నిరుత్సాహ జనకమైన విషయమే. అట్టమీద ప్రచురించడానికి అందమైన వేవీ లేనేలేవా. మన కోణార్కలో, హంపి మహాబలిపురం మొదలైనచోట అందమైన శిల్పాలున్నాయి. ఈ సినీతారల చిత్రాల బదులు వాటి ఫోటోలు లేక వేసిన చిత్రాలు అట్టమీద ప్రచురించితే అవి మీ పత్రికకు అందాన్నివ్వడమేకాక ఆహ్లాదకరంగా ఉంటాయి

వి. వి. రమణారావు (విశాఖపట్నం)

*   *   *

ఆంధ్రసచిత్రవార పత్రిక సర్వాంగ సుందరముగ తయారై మమ్ములను ఆనందింప జేయుచున్నదనుటలో సందేహము ఏ మాత్రమును లేదు. కాని ముఖచిత్రము విషయమే కొంచె మిదిగా యున్నది.

చక్కని ముఖచిత్రములు కానవచ్చుట లేదు. సినిమా తారల బొమ్మలు దక్క మరే వియు పై విషయమునకు పనికిరావా?

టి. మనోహర్ రావు (మంథెన.)

*   *   *

మీరు వారపత్రికయందు ప్రతివారమున్నూ సినిమాతారల ముఖచిత్రములే వేస్తారే. మీరు ఇంతకుముందు 8-2-61 నుండి సరిక్రొత్త శీర్షిక ప్రారంభిస్తామని ప్రకటించియుంటిరి. కాని జరుపలేకపోయారు. ప్రస్తుతము మన జాతీయ నాయకులవి, అమరజీవులైన నాయకుల చిత్రములను తప్పనిసరిగా ప్రతివారమున్నూ ప్రచురించిన, విద్యార్థులు, యువకులు, తదితరులు గొప్పవారియొక్క జీవితములు గ్రహించుటయే గాక, వారి అడుగుజాడలలో, విస్వాస్థతతో మెలగి, మున్ముందు ప్రజాసేవకులుగా అభివృద్ధిలోకి వచ్చుటకు, చాలా వెనుకబడియున్న మన భారత దేశమునకు (అటు పాశ్చాత్య దేశములైన ఇంగ్లండు. అమెరికాలతో పోల్చిచూచిన) చాలా అవసరమని భావింతును. పత్రికా సంపాదకులును ఈ అంశమును సదుద్దేశముతో గ్రహింతురని ఆశిస్తున్నాను.

అడపాల రామసుబ్బయ్య (అనంతపురం)

*   *   *

మనమూ—మన దేహస్థితి

మీ (మా) ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సీరియల్ గా ప్రచురితమవుతున్న "మనమూ మన దేహస్థితి" వ్యాసములు నన్ను (పాఠకుల్ని) ఎంతగానో ఆకర్షించినదని చెప్పటానికి నేను ఎంతో సంతోషించుచున్నాను. మన దేహస్థితినిగూర్చి తెలియజేయుచున్న డా॥ గాలి బాలసుందర రావు గారికి పత్రిక ద్వారా నా ధన్యవాదములను తెలియజేయుచున్నాను. పళ్ళు తోమడానికి 'ఉత్తరేణి' పుల్ల క్షేమము అని 22. 2-1961 వ తేదీ పత్రికలో తెలియజేశారు. ఉత్తరేణిపుల్ల ఉపయోగించడానికి మా బోటి పల్లెటూరివాండ్లకు వీలౌంటుంది. కాని పట్టణవాసులకు అది అసాధ్యమని తలంచుచున్నాను.

శ్రీధర్ (కొండావుపల్లె)

కథలు

ఈవారం పత్రిక (22-2 61)లో 'క్రొత్త పద్ధతి' రచయిత అందే గోపాలకృష్ణ గారి అనుభవములతో కూడియున్నట్లు తోస్తున్నది. ప్రస్తుతకాలపు కాలేజి విద్యార్థులు చేసే పనులు, 'గోడుకొయటం...' వగైరాలను చక్కగా చిత్రించారు రచయిత. ఎలాగైనా కథ మంచి హుషారుగా నడిచింది. కాని, ఆఖరికి 'ఖాన్' ఏం చేస్తున్నట్లు? ఆనంద్ స్వరాజ్యలక్ష్మిల పెళ్లికి మమ్మల్ని ఆహ్వానిస్తారాండీ?

నూనుకొండ మురళీ (రాజమండ్రి)

*   *   *

22-2-61 వ తేదీ ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని "క్రొత్తపద్ధతి" అనేకథ మమ్మల్ని తెగనవ్వించేసింది. కథ చాలాబాగున్నది.

ఆ. గాయత్రి (మద్రాసు)

*   *   *

మీరు 22-2-61 తేదీ వ సంచికలో ప్రచురించిన కథలన్నియు బాగున్నవి. ముఖ్యంగా "శిక్ష" కథ చాలా బాగుగానున్నది. ప్రత్యేకించి యీ సంచికలో ప్రచురించిన ఊరమెన్ గారి ఆంధ్రలో మురాతత్వం గురించి వేచిన కార్టూను చాలబాగుగానున్నది.

కల్లూరి శేషారెడ్డి (రాజమండ్రి)

'విమోచన' మణిపూస

మీ 15-2-61 వ తేది పత్రికలో 'ప్రతీ

కారం', 'అంతేనా?', 'విమోచన', 'మిథ్యా సుందరి' శీర్షికలతో నాలుగుకథలు ప్రచురింప బడాయి. కథలదృష్ట్యా యీ వారపు సంచిక శ్లాఘనీయము. (ఇదివరలో చాలా కథారచనలు చదివాను—మీపత్రికలో. కాని చాలా మటుకు అర్థరహితమైన, కాల్పనికమైన, కేవల ఊహాపోహాలతో నిర్మితమైన పేక మేడలే! సుందర కథాశిల్పముగాని, భావ సౌందర్యము కాని, శీలచిత్రణముగాని,

ఉత్తరాలు

సాధుభాషా శైలీప్రయోగములు కాని శూన్యము.) ఈ వారపు కథలన్నింటిలో "విమోచన" మణిపూస. ఇందలి కథావస్తువు సామాన్యమేయైనా యీ కథా ప్రాముఖ్యము పాత్రల చిత్రణలోవుంది. రాధమ్మ, ధరణిల పాత్రలపై విధ్యాన్ని చక్కగా నిరూపించడం జరిగింది. మిగిలిన మూడుకథలూ వాస్తవికతకు సుదూరమైనా ఆకర్షించగలిగాయి. సత్సాహిత్యముతో, భావసంపదతో, చక్కని కథాశిల్పంతో వ్రాయబడిన కథలనే ప్రచురింతురుగాక!

చింతాదాస్ (బనారస్)

★

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 26

8-3-61
బుధవారం

శార్వరి ఫాల్గుణ బహుళ షష్ఠి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి,
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం:

చేతనావారి 'గుళ్ళోపెళ్ళి' లో

కృష్ణకుమారి

కథకానికథ

కథకాని కథల పోటీకి రచనలు పంపేవారు కొంతమంది తమ రచనలు కేవలం చిన్న చీటీముక్కలమీద వ్రాసి పంక్తిలో పంక్తిని ఇరికిస్తున్నారు. ఇలాంటివి పరిశీలించటం కష్టం కాబట్టి. రచనలు పంపేవారు రచనకుతగ్గసైజు కాగితంమీద పంక్తికీ పంక్తికీ మధ్య బాగా ఖాళీవదలుతూ వ్రాయాలని కోరుతున్నాము. కాగితాలకు ఒక వైపునే వ్రాయడం కూడా అవసరం.

—సంపాదకుడు


వచ్చేవారం……

పిక్నిక్, అతను, ప్రతిక్రియ—కథలు

తిరుపతి వేంకటకవులు—చాటు కథామంజరి

ముక్తి—బాలసాహితి


మీరు వెళ్ళకండి బాబూ! వెళ్ళితే ఎలా? మీరు ఉండడం మాకు చాలా అవసరం
పగాలు మీ చేతికివ్వడమే? వీల్లేదు పొండి.
కాంగ్రెస్
ఇప్పుడు మీరు స్వతంత్రులు కనుక నన్ను వివాహం చేసుకోండి!
ఒరిస్సాలో మెహతాబ్ మంత్రివర్గం రాజీనామా సమర్పించిన తదుపరి
OOMMEN



క్రమ్మని కవిత, గుమ్మైన గమకిత సమపాళాలలో మూర్తీభవించినవాడు యువకవి శ్రీ సింగిరెడ్డి నారాయణరెడ్డి. ఇంతేకాదు. రచనకన్నా ప్రచురణ, ఆవిష్కరణ గొప్పవన్న లోక రహస్యం ఆకళించుకున్న వాడూను. కనుకనే, ఏ చిరుమువ్వనైనా పురుష పుంగవుల కంఠాన్నే అలంకరించి జేగంటగా జనానికి వినిపిస్తాడు. మూడు పదులు నిండని ప్రాయమైనా ముత్తాడి గడుసుదనం గడించిన వివేకవంతుడు.

జన్మస్థలమైన కరీంనగర్ జిల్లా సహజ సౌందర్యంతో చిన్నవాడే చిగిర్చిన ఈయన కవితా హృదయం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి దశలోనే బంగారు మొగ్గ తొడిగి, రాజకీయ వాతావరణంతో, దాశరథి దోహదంతో విరిసి, తేనెసోనలు కురిసింది. ఉరుదూ కన్నడ మహారాష్ట్ర కవి పండితుల సాహచర్యంతో ఈయనకు గమకిత్వం, కవిగోష్ఠులను రాజకీయ మహాసభలవలె నడిపే చమకు అబ్బినవి. కమనీయ కల్పనలతో కమ్మగా వినిపించే కవితాగానాన్ని విని ఆనందించని వారెవరు? ఏ టన్నిటికీ వన్నెపెట్టే పిన్న వయస్సు!

శ్రీ నారాయణరెడ్డి లోకప్రియతకు ప్రధాన కారణాలలో ఒకటి తెలుగు భాషకు సహజమైన, ప్రజాకవులు సృష్టించిన మాత్రాఛ్ఛందస్సును చేపట్టడం. మాత్రాఛ్ఛందస్సులో గూడ మంచి కావ్యాల్ని వ్రాయవచ్చుననే గట్టి నమ్మకం గలవాడీయన. దీనిని సాధించడానికి పూనుకున్నాడు. కొన్నిటిలో ఖండగతిని త్రిస్రగతిని కొన్నిటిలో మిశ్ర చతురస్రగతులను వాడాడు. ఒకే విధమైన గతిలో మాత్రలను పెంచి, కుంచించి గతులను మారుస్తూ పఠితలకు, శ్రోతలకు గిలిగింతలు పెడుతాడు. తెలుగు ఛందస్సుకు సహజమైన వర్ణావృత్తి అనే యతినో, ప్రాసనో మాత్రమేకాక, కన్నడ సాంగత్యాలకు, హిందీ, ఉరుదూ గీతాలకు సహజమైన అంత్య ప్రాస నియమాన్ని పాటించి మరింత శ్రుతిసౌఖ్యం కలిగిస్తాడు. పాఠకుల హృదయాలను పాలిస్తాడు.

ఈయన మరొక చక్కని ఎన్నిక వస్తువు. "ఆంధ్రుల చరిత్రలో అక్కడక్కడా నిల్చిఉన్న వెలుగు కంబాలను కావ్యజగత్తులో నాటాలనే సంకల్పం". "కావ్యానికి వస్తు బలం అత్యంత పోషకమనే ప్రగాఢ విశ్వాసం" కలవాడు. ఈ సంకల్ప విశ్వాసాల సుందరస్వరూపాలే నాగార్జునసాగరం, కర్పూరవసంతరాయలు, విశ్వనాథనాయుడు, రామప్ప.

ఈయన ఇంకొక ఉత్తమ కృషి గేయనాటికలలో, ముఖ్యంగా రేడియో నాటికలలో నూతనత్వానికి, వాటి వ్యాప్తికి చేసిన మహాప్రయత్నం. రేడియోరూపకాలలో మాట వినికిడిచేతనే శ్రోతకు దృశ్యకావ్యానుభూతి కలిగించవలసి వుంటుంది. శ్రోతను అవధరింపజేసి, కథారంగంలో దృశ్యం కావలసినదాన్ని శ్రవ్యంగా అందించి ఆకట్టుకోవాలి. చటులమైన సంభాషణ క్రమము, జటిలమైన భావావేశమూ చూపించాలి. లేదా, శ్రోతలవూహాలను పల్లవింపజేసి, మత్తుగొల్పి, ఆ అరనిద్దురలో అట్లే కలగంటూ కూర్చునేట్టు చేయాలి. ఈయన వెన్నెలవాడ—గేయ నాటికల సంపుటి శ్రోతృ పాఠక ప్రేక్షక హృదయాలలో పండు వెన్నెలలు విరియించగలగడంలో ఆశ్చర్యమేమీ లేదు.

ఈయనకు సాహిత్య అకాడెమీ కార్యవర్గ సభ్యత్వం, విశ్వవిద్యాలయంలో ఆచార్య పదవీ పెద్దవేమీ కావు. మహాకవిగా ఈయన జనం హృదయంపై నిలవవలసివుంది. కమనీయ కల్పనలకు కావలసిన లలితపదాలు, చిక్కని చక్కని తీర్పు, మెత్తని వూహాలు ఈయనకు సమృద్ధిగా ఉన్నవి. అలరించి మురిపించే నేర్పూ ఉన్నది. కనపడిన దాన్నంతా కల్పనా కమనీయంగా చూడగల కన్నూ ఉన్నది. ఈయన వస్తువుకు లోతులు మరింత సంతరించి, ఉరుకులుతీసే వూహాలను ముకుదాడు పట్టి మురిపెంగా నడిపించి, భావాలకు వ్యాఘాతాలు దొర్లకుండా చూచుకొని, పాత్రలపై వెలుగు నీడలు ప్రసారింపజేస్తే, కవులలో పెద్ద పీట వేసుకొని, తన జనప్రియత్వాన్ని సుస్థిరం చేసుకుంటాడు. ★

అంగ రక్షకుడు

వస్తుందేమో, వస్తుందేమో అని భయపడిన శ్రీముఖం రానే వచ్చింది. వచ్చిన శ్రీముఖం సీతాపతిని రామన్నపేటకు వెళ్లమని ఆదేశించింది.

చెంపకు చపేటం తగిలినట్టుగా ఉలిక్కిపడ్డాడు సీతాపతి. అమ్మో, రామన్నపేట! పేటగాదు, అది తనబోటివారికి పద్మవ్యూహం. లోపలికి వెళ్లచ్చు కానీ, భద్రంగా తిరిగి రావటం కష్టం!

సీతాపతికి స్వానుభవాలు లేని మాట నిజమే! కాని కన్నవీ, విన్నవీ చాలా ఉన్నాయి.

నిరుడీలాంటప్పుడు రామ్మూర్తి రామన్నపేటకు వెళ్లొచ్చాడు. ఎలా వచ్చాడు ? అతడి దుస్తులన్నీ వెనుక భాగంలో నల్లటి, ఎర్రటి సిరా ముద్రలతో ఖరాబైపోయాయి. మధ్యాహ్న విశ్రాంతి సమయంలో ఓ తరగతి గదిలో పడుకుని కునుకు తీస్తుండగా, గోడకు తగిలించిన చొక్కాలో నుంచి ఎవరో పర్సును కాజేశారు. బస్సు ఛార్జీలకు ఎవరి దగ్గరో చేబదులు పుట్టించుకుని, వాడిపోయిన ముఖంతో తిరిగి వచ్చిన రామ్మూర్తి బస్సు స్టాండులో సీతాపతి కనుపించగానే ఖాళీజేబు చూపించి, ఓ కప్పు కాఫీ పోయించమని ప్రాధేయపడ్డాడు !



మధురాంతకం రాజారాం





అప్పటికే రామ్మూర్తి విషయమే కొంత నయం! నరసింహానికైతే దావుదప్పి కన్ను లొట్టబోయినంతపనైంది. రాయి రాయి కరిగే అర్ధరాత్రివేళ ఎవరో తలుపు తడుతుండగా విని, మేల్కొన్నాడు నరసింహం. ఆతిథ్య మిచ్చిన గృహస్థుడు తెరచిన కిటికీగుండా బయటికి చూచి వచ్చి "ఎవరో వస్తారుల్లా వున్నారయ్యా నరసింహం! వాళ్ల మీసాలూ, వాళ్లూ చూడ్డానికే భయంకరంగా ఉన్నారు" అన్నాడు ఏం చేస్తాడు నరసింహం! పెరటి తలుపు తెరచుకుని పొలాల కడ్డంపడి నాలుగైదు మైళ్లు పరుగెత్తి, తెల్లవారిన తరువాత ఓ బస్సును పట్టుకుని చచ్చి సేయంగల విన్నపాలతో యిల్లు చేరుకున్నాడు

చెప్పుకోగూడదు గానీ నీలకంఠానికి మెత్త మెత్తగా దేహశుద్ధే జరిగిందట. ఎప్పుడు ఎలా తిరిగి వచ్చాడో ఎవ్వరికీ తెలియదు. వారం రోజులు సెలవు వ్రాసి పడేయడం మాత్రం అందరికీ తెలుసు! ఆ లోపల నొప్పులు తగ్గిపోవచ్చునని అభిజ్ఞ వర్గాల్లోనుంచీ గుసగుసలు వినిపించాయి.

అలాంటి రామన్నపేటకే [illegible] వెళ్లబోతున్నది!

సీతాపతికి తిండి సయించడంలేదు నిద్ర పట్టడంలేదు! తోడున్నవైన మిత్రులెవరైనా తారసిల్లితే మాట్లాడ్డానికి మనస్కరించదు. వాళ్లంతట వాళ్లే పలకరించినా బదులు చెప్పడానికి మాటలు స్ఫురించవు!

కానీ అంధకారంలో ఓ ఆశాకిరణం మాత్రం కనిపిస్తోంది సీతాపతికి! ఆ కిరణం వెంట బయల్దేరి, అది ఉద్భవించిన చోటుకు వెళ్తే అక్కడ కనిపించే వ్యక్తి పేరు అనంతమూర్తి అతడు రామన్నపేట నివాసి. స్థానికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు. సీతాపతికి బాల్య మిత్రుడు ఉక్కుపిండం లాంటి మనిషి! గిట్టలతో భూమిని గోరాడుతూ తల వంచుకుని పైకొచ్చే పోట్ల ఎద్దును కొమ్ములు పట్టుకుని నిలవేయగల బాహుబలం అతడి సొత్తు. గ్రహాలు చాలక పాఠాలు చెప్పుకొనే వృత్తిలో ప్రవేశించాడు గానీ, సైన్యంలో చేరివుంటే ఈపాటి కొక దళపతి కావలసినవాడు అనంతమూర్తి!

సీతాపతి తన రాకను గురించి అనంతమూర్తి కొక జాబు వ్రాద్దా మనుకొన్నాడు. కానీ ఆలోచించగా జాబు వ్రాయకపోవడమే మంచి దనిపించింది అనంతమూర్తి ఎంతటి సాహసమూర్తో, అంతటి బద్ధకస్థుడు. ఇదేమిటీ బాదర బందీ అనుకుని అతడు తనకు రక్షణ ఏర్పాట్లు చేయడానికి వెనుకాడినా వెనుకాడవచ్చు. చెప్పకుండా, పెట్టకుండా తుఫానులా వెళ్లి పడితే వూ ఆ అనడానికి వీల్లేకుండా అతడు తన అవస్థ ఏదో తాను పడక తప్పదు!

కానీ ఆశ్చర్య మేమిటంటే సీతాపతి గమ్యస్థానం చేరుకునేసరికి అనంతమూర్తి అతడి రాక కోసం ఎదురు చూస్తున్నట్టే కనబడాడు. "[illegible] శావా సీతాపతీ! నేనూ అనుకుంటూనే ఉన్న[illegible] లిస్టులో నీ పేరు కనిపించింది. నువ్వు [illegible] స్నేహితాన్ని విస్మరించేవాడివి కాదని న[illegible] తెలుసు! మన యింటి కొక అతిథి రాబోతున్నా


మగవారికి మాత్రమే

సామాజిక, వ్యక్తిగత, ఆర్థిక దృక్కోణాలనుంచి, ఈ నాటి వైవాహిక వ్యవస్థకు ప్రధానమైన కొన్ని అంశాలను ప్రస్తావించటమే ఈ ప్రశ్నావళి లక్ష్యం. ఈ సూచనలకు "అవును", "కాదు", అని మాత్రమే మీరు సమాధానాలు చెప్పుకోవాలి. అన్నింటికీ సమాధానాలు చెప్పుకున్న తరువాత, మీరు ఏ వర్గానికి చెందినవారో 61వ పేజీలో చూచి నిర్ణయించుకోండి.


• ఈ ప్రశ్నావళి 40 సంవత్సరాలలోపు వయస్సుగలవారి కోసమే నిర్దేశింపబడింది. మీకూ ఈ అర్హత ఉంటేసరే. సమాధానాలు చెప్పుకునేటప్పుడు నిజాయతీని పాటించాలని మాత్రం మర్చిపోకండి



1. వివిధ విషయాలపై తరుచు మీరు మీ భార్యతో దీర్ఘంగా వాదిస్తూ ఉంటారు.
2. కుటుంబంలో ప్రధాన సంపాదనాపరులు మీరే; అయినా ఇంటి అవసరాలకు కానివ్వండి, మీ సొంతానికి కానివ్వండి డబ్బు ఖర్చు చేయవలసి వచ్చినప్పుడల్లా విధిగా మీరు మీ శ్రీమతితో సంప్రదిస్తారు



3. మీరు కులాసాగా కాలం గడిపేందుకు సినిమాలకో, పార్కులకో, తదితర చోట్లకో వెళ్లినప్పుడల్లా మీ భార్యా పిల్లలు మీ వెంట వుంటారు.
4. మీ సతీమణికి మీ మిత్రులందరితోనూ పరిచయం ఉంది. అలాగే ఆమె మిత్రులతో మీకూ పరిచయం ఉంది.
5. గృహ కృత్యాలలో మీరు మీ భార్యకు తోడ్పడుతూ ఉంటారు.
6. మీరు మీ శ్రీమతిని పుస్తకాలుగాని, లేక ఆమెకు ఇష్టమైన రచనలుగాని చదవమని సాధారణంగా ప్రోత్సహిస్తూ ఉంటారు.
7. మీ ఆదాయానికి సంబంధించిన వివరాలన్నీ మీరు మీ ఆవిడకు చెబుతారు.
8. అప్పుడప్పుడు మీరు మీ సతీమణికి చిన్న చిన్న కానుకలు ఇస్తూ వుంటారు.
9. మీరు మీ ఇబ్బందులన్నింటినిగూర్చి మీ అర్ధాంగితో చర్చిస్తారు



10. సాధారణంగా సాయంత్రం 6 గంటలకల్లా మీరు ఇల్లు చేరుకుంటారు.

తాను మా ఆవిడతో చెప్పాను గూడా! .... ఇదిగో ప్రభావతీ! మా సీతాపతి వచ్చేశాడు. అయిదు నిమిషాల్లో కాఫీ తయారు కావాలి ...."

తన కిలాంటి ఘన స్వాగతం లభ్యం కాగలదని కలలోనైనా అనుకోలేదు సీతాపతి. మిత్రుడి ఆదరణలో అతడు ఉక్కిరిబిక్కిరి అయిపోయిన మాట నిజం! కానీ ఆ స్వాగతం తాలూకు సంబరంలో అతడికి తన చుట్టూ ముట్టివున్న పరిస్థితులను మరిచిపోయేపాటి మైమరపు కలిగిందని చెప్పడానికి మాత్రం వీల్లేదు! అవకాశం దొరకగానే అతడు మెల్లగా ప్రారంభించాడు—

"ఎలాగో వచ్చేశాను అనంతమూర్తీ! వచ్చి నీ గొడుగు నీడలో పడిపోయాను. ఇక్కడి కెలాగైతే వచ్చానో, అలాగే నన్నిల్లు చేర్చే భారం నీది!"

ఓహ్, అదెంత పని—అన్నట్టుగా శిరఃకంపనం చేస్తూ "నే నదంతా ఆలోచించానులేవోయ్ సీతాపతీ! నీకు మరేం భయంలేదు. నీ అదృష్టంకొద్దీ నా కీసారి సూపర్‌విజన్ వర్కు లేకుండాపోయింది. పరీక్షలు పూర్తయ్యేసరికి నేను గేటుదగ్గరుంటాను. నువ్వు బయటికి రాగానే మన మిద్దరమూ కలిసి చక్కా యింటి కొచ్చేస్తాము. అంతే, ఆ తరువాత మరునాటి ఉదయం తొమ్మిదిన్నర గంటలకే నువ్వు లోకానికి కనిపించడం! అప్పుడైనా ఒంటరిగా కాదు. స్కూలు కాంపౌండు దాకా నేను నీడలా నిన్ను వెన్నంటి ఉంటాను. నువ్వు లోపలికి వెళ్తావు. మళ్ళీ నువ్వు బయటి కొచ్చేసరికల్లా నేను గేటుదగ్గర హాజరు!" అన్నాడు అనంతమూర్తి.

విస్మయచకితుడైపోయాడు సీతాపతి. తన పూర్వజన్మ సుకృతమంతా ఒక్కుమ్మడిగా లేచివచ్చి అనంతమూర్తి రసనాగ్రాన నిలిచి అతడి నోట ఆ మాటలు పలికిస్తున్నట్టుగా తోచిం దతనికి! ఆ ఆనందంలో సీతాపతి కా యింటి యిల్లాలు అన్నపూర్ణలా కనిపించింది. ఆమె తీసుకొచ్చిన కాఫీ కషాయం అమృతంలా రుచించింది.

కాఫీ సేవించిన తర్వాత స్నానాల గదిలోకి గెంటబడ్డాడు సీతాపతి. అక్కడ ఓ అండా నిండుకూ కాగుతున్న వేడినీళ్ళు, అప్పుడే బజారు నుంచి వచ్చినట్టున్న కొత్త సబ్బుబిళ్ల, యింకా చాకలి మడతలు చెరగని తెల్లటి టవలు అతని కా యింట్లో జరగబోతున్న ఆతిథ్య మర్యాదల స్థాయిని తమ తమ మూగ గొంతుకలతో తెలివిడి చేస్తున్నాయి. స్నానంచేస్తూ ఆలోచనలో పడ్డాడు సీతాపతి. పెట్టిన దినములలో నట్టడవుల్లోనైనా కామితార్థాలు లభ్యం కావడమంటే యిదే కావచ్చు. కాకపోతే అనంతమూర్తి తనతో ఒకటి, రెండు నిమిషాలు మాట్లాడి, వీధివైపు గదిని బసగా చూపించి, హోటల్లో భోజనం చేసివచ్చి ఆ గదిలో పడుకోమని చెప్పి ఉండినా తా నాశ్చర్యపడి ఉండేవాడు కాదు. అనంతమూర్తితో తనకు గాఢమైన స్నేహసంబంధాలేవీ లేవు. స్నేహ మనడంకన్నా కొన్నాళ్లపాటు రెండు కుటుంబాలు ఒక వీధిలో ఉన్నందువలన కలిగిన పరిచయమని చెప్పుకోడమే సమంజసం! ఆ కారణాన్ని పురస్కరించుకొని అనంతమూర్తి తన రాకను గురించి ముందుగానే వూహించి, అపాయాలు దరిజేరడానికి వీల్లేకుండా

> ఎడతెగని ఆలోచనతో సీతాపతి తల దిమ్మెక్కిపోయింది. భోజనకాలం మధ్య మధ్యలో హరినామస్మరణంలా అతడి ఆలోచనలు అనంతమూర్తి మరదలిమీదికి ప్రసరిస్తున్నవి. ఆమెకు బొత్తిగా ఇంగ్లీషు రాదంటాడు అనంతమూర్తి. ఎందుకురాదు? ముద్దారనేర్పిస్తే ముదితలు నేర్చుకోలేని విద్యేలేదుకదా! అందునా వాళ్ళనాన్నగారికి ఇద్దరే కుమార్తెలు. ఏడెనిమిది ఎకరాల మాగాణి. పదివేలరూపాయల రొక్కం వడ్డీకి తిరుగుతూంది...

తనకోసం కట్టుదిట్టమైన బందోబస్తు విధానాన్ని రూపొందించి ఉన్నాడంటే ఇదంతా తానింటి దగ్గర బయల్దేరిన వేళా విశేషం కాక మరేమవుతుంది?

స్నానంచేసి సీతాపతి ఈవలి కొచ్చేసరికి బాగా చీకటి పడిపోయింది. ఇల్లంతటా దీపాలు వెలుగుతున్నాయి. అనంతమూర్తి హాల్లో వాలు కుర్చీలో మేను వాల్చి, కుర్చీకి అల్లంత దూరాన చాపమీద కూర్చున్న అమ్మాయికి యింగ్లీషు పాఠం బోధిస్తున్నాడు.

"అప్పుడే స్నానమైపోయిందా సీతాపతీ! రా, కూర్చో రాక రాక యింత కాలానికి వచ్చావు. నీతో కాసేపు యిష్టాగోష్ఠి జరపాలనే ఉంది. కానీ ఏం చేయమంటావు చెప్పు! ఈ అమ్మాయి రేపు పరీక్షకు కూర్చోబోతోంది" అన్నాడు అనంతమూర్తి.

"అలాగైతే నేను గదిలో కూర్చుని చదువుకుంటానులే బావా!" అంటూ ఆ అమ్మాయి పుస్తకాలు సర్దుకోసాగింది.

"వద్దొద్దు. కూర్చో హేమా! మా మాటలకేమి! రే పెప్పుడైనా తీరిగ్గా మాట్లాడుకోగలము. ఆ మాటకొస్తే ఈ పరీక్షలు గూడా రేపటి కొచ్చి రేపటికే ముగిసిపోయేవి కావనుకో! కాలచక్రం తిరుగుతున్నంతకాలం యివి మార్చిలోనూ, అక్టోబరులోనూ అలాగే మళ్లీ మళ్లీ వస్తుంటాయి. కానీ గ్రహపాటు పొరబాటుగా మారి, అలవాటుగా పరిణమించకుండా ముందుగానే జాగ్రత్తపడడం మంచిది ...."

మంచుదెబ్బ తిన్న తమ్మి పువ్వులా ఆ అమ్మాయి ముఖం ముడుచుకుపోయింది. చిన్నబోయిన ముఖం సీతాపతికంట బడుతుందేమోనన్న కించపాటుతోనే గావచ్చు, ఆమె అవతలి వైపుకు తిరిగి కూర్చుంది.

"మావా సీతాపతీ! ఇదీ వరస! పరీక్షలు రేపు గదా! ఈరోజు పుస్తకం చేతికి తీసుకుంటే 'సబార్డినేట్ క్లాసంటే ఏమిటి బావా? అదెలా ఉంటుం'దని ప్రశ్నిస్తుం దీ విద్యార్థిని. ఇంక నేనా సబార్డినేట్ క్లాసును తీసుకొచ్చి దాని రంగూ, రుచీ, వాసనా యిలాంటివని ఎలా విశదపరచగలను చెప్పు! ఆకాడికీ రెండు మూడు రోజులనుంచీ ఎక్స్‌పెక్టెడ్ కొశ్చన్స్ డిక్టేట్‌చేసి, వాటికి జవాబులు వ్రాయిస్తున్నాను. అవేం జవాబులు సీతాపతీ! నామరూప గుణరహితుడైన భగవంతుడికి మల్లే ఆ వాక్యాల్లో కర్త, కర్మ క్రియలు లేవు. ఎండమావిలో నీటికి మల్లే ఆ పదాల సముదాయానికి అర్థంలేదు. పటిష్టమైన ప్రభుత్వానికి నోచుకోని దేశంలో చెలరేగే అరాచకాలకు మల్లే ఆ కాగితాల్లో ఎక్కడ బడితే అక్కడ కాపిటల్ లెటర్సే! ఎక్కడ చూచినా కామాలే! ఎక్కడ చూచినా ఫుల్‌స్టాపులే! మనవాళ్ళు కవుల్ని నిరంకుశులంటారు. కవులు నిరంకుశులైతే వాళ్ల పాపాన వాళ్లే పోతారు. కానీ, ఈ విద్యార్థుల సంగతి అలా కాదు. వీళ్ళ మన దుంప తెంచేస్తారు ...."

ఆవిధంగా తన ప్రవచనాన్ని ఎంతసేపైనా కొనసాగించేవాడే అనంతమూర్తి. ఈ విమర్శ యిలాగే మరికొంతసేపు కొనసాగితే యిప్పటికే కళ్లనీళ్ల పర్యంతమైపోయివున్న ఆ ముద్దరాలు బావురుమని ఏడ్చేస్తుందేమోనని గూడా భయపడ్డాడు సీతాపతి. కానీ అంతటి ప్రమాదం వాటిల్లేలోపుగా, అనంతమూర్తి భార్య యిక్కడ స్వయంగా కలుగజేసుకుంది.

"చాల్లెండి మీరు మరీనూ! అప్పటికి చదువుకున్న చదువంతా తల్లి కడుపులోనే నేర్చుకొచ్చి కట్టు మాట్లాడగలరు మీరు! ఇలా హడలగొట్టేస్తే అదింక పరీక్ష లేం వ్రాస్తుంది? భోజనంచేసి హాయిగా పడుకుని నిద్రపోదువుగానీ, నువ్వు లేచిరా హేమా! .... పాసైతే అవుతుంది. కాకపోతే కాదు. ఆ కాబోయే మొగుడు సర్టిఫికెట్టు చూచే పెళ్లి చేసుకుంటా డేమిటి? దానికేమండీ, బంగారంలాంటి పిల్ల! ...."

"ఎటొచ్చీ చెడిపోయినవాళ్లం మేమే నంటావా ప్రభావతీ!" విసుగుపోతున్నట్టుగా అడిగాడు అనంతమూర్తి. బదులు చెప్పకుండా ఆవిడ వంట గదిలోకి వెళ్లిపోవడంతో, అతడు మళ్లీ సీతాపతి వైపు తిరిగాడు. "ఎందుకులే సీతాపతీ! ఓ వైపున విద్యాస్థాయి యిలా దిగజారి పోతోందా, మరో వైపున శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు తెగ బలిసి పోతున్నాయి. అప్పటికీ పై అధికారులు ఈ పరీక్షల తతంగంలో చిల్లర మల్లర వ్యవహారాలు జరుగకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నా రనుకో! కానీ వాళ్ళు మాత్రం ఏం చేయగలరు చెప్పు! నువ్వు కాపీలు జరగకుండా చూచుకోగలవు. విద్యార్థులు పరస్పరం సంప్రదింపులకు దిగకుండా చూచుకో

గలవు. కానీ ఖుర్ర గోక్కుంటే సమాధానం 'ఏ' అనీ, ఒళ్ళు విరుచుకుంటే ప్రత్యుత్తరం 'బి' అనీ, చూపుడు వ్రేలిని భ్రుకుటిపైన నిలిపి ఆలోచన నభినయిస్తే జవాబు 'సి' అనీ, పెళ్లి కూతురికి మల్లే తల బాగా క్రిందికి వంచేస్తే అన్సరు 'డి' అనీ సుస్థిరంగా ఏర్పడిపోయిన సంకేతాలను నువ్వేం చేయగలవు ?"

"వాళ్ళ తిప్పలేవో వాళ్ళు పడి, వాళ్ళ పరీక్ష లేవో వాళ్ళు పాసౌతూంటే మధ్యన మీకు దిగులెందుకండీ! మీ సొమ్మేం పోయిందని ? నేనేమో యిక్కడ ఆకులు వేసేశాను. భోజనాలు చేసి వెళ్ళరుగానీ లేచి రండి !" వంటగదిలోనుంచీ పిలుపు వచ్చింది.

భోజనం చేస్తుండగా సీతాపతికి కొత్త విషయాలు కొన్ని తెలిశాయి. తన ఆంగ్లభాషా పరిజ్ఞానంతో అనంతమూర్తిని ఆశ్చర్యాంబుధిలో మునకలు వేయిస్తున్న ఆ అమ్మాయి స్వయానా అతడి మరదలట! వాళ్ల నాన్నగారికి యిద్దరే కుమార్తెలట! ఆయనగారికి ఏడెనిమి దెకరాల మాగాణి ఉందనీ, పదివేల రూపాయల రొఖ్ఖం వడ్డీ వ్యాపారంతో చేతులు మారుతోందనీ మరి మరీ నొక్కి చెప్పాడు అనంతమూర్తి.

సీతాపతి కా రోజు రాత్రి సరిగ్గా నిద్ర పట్టింది కాదు. రకరకాల కల్లోలాలకు నిలయమై ఉన్న విద్యారంగానికి సంబంధించిన తలపులు మనసులో మెదిలినప్పుడు నిద్ర పట్టకపోవడం సహజమే ! ఈనాడు విద్య ఐహికాముష్మిక సుఖాలకు సాధనంగా భావింపబడడంలేదు. ఏవో మార్పులు సాధించాలని కలలుగంటున్న విద్యావేత్తల్ని మినహాయిస్తే, మిగిలినవాళ్ళ కెవరికీ ఈ విద్యను గురించిన గొడవ కాబట్టడంలేదు. ఇప్పుడు పాసు కావలసినవి పరీక్షలు. అందు కవసరమైనవి మార్కులు. ఆ మార్కులకోసం అసంఖ్యాకమైన అడ్డదోవలు. తప్పంతా విద్యార్థులదని కొందరు. ఉపాధ్యాయులదని కొందరు వాళ్లదీ కాదు, వీళ్లదీ కాదు, విద్యావిధానందని కొందరు! .... ఎడతెగని ఆలోచనలతో సీతాపతి తల దిమ్మెక్కిపోయింది. భోజన కాలం మధ్య మధ్యలో హరినామస్మరణలా అతడి ఆలోచనలు అప్పుడప్పుడూ అనంతమూర్తి మరదలి పైకి వెళ్లక పోలేదు. దీవిల్లు బంగారంగానూ, ఈ విద్యా వ్యవస్థ ఆ అమ్మాయిని సైతం పీడిస్తోంది ఆమెకు బొత్తిగా యిగ్లీషు రాదంటాడు అనంతమూర్తి. ఎందుకు రాదు ! ముద్దార నేర్పిస్తే ముదితలు నేర్చుకోలేని విద్యే లేదన్నారు పెద్దలు! అలా నేర్పించడానికి చేతగాకపోతే వూరుకోవాలి గానీ, కఠినంగా వ్యవహరించడ మేం సబబు !

ఆ మరునాటి ఉదయం విద్యార్థులకు ఆందోళనకరంగానూ, వాళ్ళపైన తనిఖీ చేయడానికంటూ నియమింపబడిన ఉపాధ్యాయులకు భీతావహంగానూ, మిగిలిన ప్రపంచానికి మామూలుగానూ తెల్లవారింది. రాత్రంతా నిద్రలేక జపాకుసుమాల్లా మండిపోతున్న కళ్లతో, గోడపైన వ్రేలాడుతున్న మహాత్ముడి పటాన్ని చూస్తూ లేచి కూర్చున్నాడు సీతాపతి. ఈ రోజే పరీక్ష ! పాతికేళ్ల జీవితంలో తనేనాడూ యిలాంటి పరీక్షకు లోనుగాలేదు ఏనాడూ యింతగా తొట్రుబాటు పడలేదు. తనవల్ల ఏం తప్పిదం జరిగిందని తన కీ భయం! ఈ ప్రపంచం భయస్థుడిది గాదు. పిరికివాడిది గాదు. అంతకూ యింతకూ బెంబేలు పడిపోయి దడదడలాడే గుండెతో దినదిన గండం నూరేళ్లాయుస్సుగా బ్రతికే పిరికివాడి నిరర్థక జీవితం వల్ల లోకానికి ఒరిగే దేమీ లేదు. వాడు వాడికే బరువు. వాడు భూమికే బరువు. ఆరడుగుల బక్కపలచటి మనిషి మహాత్ముడు. ఆత్మ విశ్వాసంలో మేరు పర్వతం ఆయన ఎదుట తీసికట్టు ! నా జీవిత మంటే ఏమిటి, సత్యంతో నేను చేసిన సాధనలే గదా నంటాడు మహాత్ముడు. వెయ్యి కష్టనష్టా లెదురైనా మానవుడు సత్యపథంనుంచీ అడుగు మరల్చగూడదు. కర్తవ్యాన్ని విస్మరించగూడదు.

గూనివాడి వెన్నెముకను సైతం నిట్ట నిలువుగా చేసి నిలబెట్టగల మహత్తర శక్తి ఆత్మవిశ్వాస పూరితమైన దృఢ నిర్ణయంలో ఉంది. దృఢ నిశ్చయానికి వచ్చిన సీతాపతి జంకు గొంకులు లేకుండా తన బాధ్యతను నిర్వర్తించడానికే పూనుకున్నాడు.

పాఠశాల ఆవరణలోని కోలాహలాన్ని చీల్చుకొంటూ తొమ్మిదీ నలభై అయిదు కల్లా మొదటి గంట మ్రోగింది. ఆఫీసు రూము దగ్గర తల వంచుకున్న సీతాపతి తనకోసం నిర్దేశింప బడిన గది లోపలికి వెళ్లిన తర్వాత తల పైకెత్తాడు. దాదాపు నలభై మంది విద్యార్థులు కొరకొర చూపులతో అతణ్ణి నఖశిఖ పర్యంతమూ పరీక్షిస్తున్నారు. సీతాపతి ప్రతి విద్యార్థినీ పరకాయించి చూచాడు ముఖాన్ని ప్రసన్నంగా ఉంచుకుని, చిరునవ్వును పెదవులపైకి తెచ్చుకుని వీలైనంత సౌమ్య కంఠంతో "సోదరులారా ! పరీక్షల్లో మీ కందరికీ విజయం చేకూరాలని హృదయపూర్వకంగా వాంఛిస్తున్నాను ... " అన్నాడు.

ఈ ఎత్తుగడ కర్థ మేమిటో తెలియక విద్యార్థులు తెల్లబోయారు. తమ విజయానికి ఈయన సల్పబోతున్న దోహదక్రియ లేవో తెలుసుకోవాలన్న కుతూహలంతో వాళ్ళు సీతాపతికేసి అనిమిష నయనాలతో చూడసాగారు.

"కానీ నేను మీ కొక్కమాట మాత్రం చెప్ప దలచుకుంటున్నాను .... "

కుర్రవాళ్లల్లో కదలిక లేదు. వాళ్ళు తమ ఉచ్ఛ్వాస నిశ్వాసాల్ని సైతం బిగపట్టేసినట్టున్నారు.


"ఈనాడు మీరు విద్యార్థులు. మీరే భావి పౌరులు. ఈ దశలోనే మీలో నియమాతిక్రమణకు బీజారోపణ జరిగితే దేశం బాగుపడదు. మానవుడి శీలానికి జవాన్ని, జీవాన్ని ప్రసాదించేవి నీతి నియమాలు. అవి లేనినాడు మనిషి దేనితో సమానమో నేను ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు. అవి మీలో పుష్కలంగా వున్నాయనే నేను భావిస్తున్నాను .... "

టంగు టంగున రెండో గంట మ్రోగింది.

"అదిగో గంట గూడా మ్రోగింది. నామాట పొల్లుగాదన్నమాట !" అంటూ చమత్కరించుకున్నాడు సీతాపతి.

ఈ నీతి బోధలుగానీ, ఛలోక్తులు గానీ విద్యార్థులకు లేశమాత్రమైనా రుచించినట్టు లేదు. ఈ





అంగరక్షకుడు

సరికొత్త మానవాకారం ఎక్కడినుంచీ దిగుమతి కాబడిందన్న స్వగతాలతో వాళ్ళు సీతాపతి కేసి బిక్క చూపులు చూస్తున్నారు.

వరుసగా ఒక్కొక్క విద్యార్థినీ సమీపించాడు సీతాపతి. అక్షయతూణీరాల్లా పై కుట్టియున్న జేబుల్లోనుంచీ కాగితాలను బయటకు లాగేశాడు. డస్కులో నుంచీ పుస్తకాలు వెలుపలికి తీసేశాడు. వాటిని వసారాలో పదిలపరచి ప్రత్యుత్తరాలు వ్రాయడం కోసం యివ్వవలసిన తెల్ల కాగితాలను విద్యార్థుల కందరికీ పంచిపెట్టేశాడు.

"ఇంతేనా మాష్టారూ! ఇంక మీరు చెప్పవలసిం దేమీ లేదా?" ఓ విద్యార్థి మిక్కిలి వినయంగా ప్రశ్నించాడు.

సీతాపతి మళ్ళీ గొంతు సవరించుకున్నాడు. "మూడో గంట మ్రోగగానే మీ చేతికి కొశ్చన్ పేపర్లొస్తాయి. మీ దగ్గర కలా లున్నాయి. ఎట్ట యెదుట కాగితా లున్నాయి. ఆలోచించి బదులు వ్రాయడానికి మూడు గంటల వ్యవధి కూడా ఉంది. ఆలోచించడం మా పని గాదనీ, ఆలోచించినా లాభం లేదనీ ఉపాయాంతరాలు అవలంబిస్తే బయటికి సాగనంపడానికి నే నెలాగా ఇక్కడ ఉండనే ఉన్నాను. ...."

ఈమాట లంటూ సీతాపతి టేబులువైపు తిరిగాడో లేదో వెనుకనుంచి ఓ విసురు బాణంలా దూసుకొచ్చింది "మీరు బొత్తిగా ఎలిమెంటరీ స్కూలుటీచరుకు మల్లే ప్రవర్తిస్తున్నారండీ మేష్టరుగారూ!"

ఐతే ఈ విసురును సరకుచేయదలచుకో లేదు సీతాపతి. అతడా వైపుకు తిరిగైనా చూడకుండా "ఎలిమెంటరీ స్కూలు టీచరు చేతిలో ఓ పేము బెత్తం ఉంటుందన్న విషయం మనం మరచిపోకూడదు" అన్నాడు.

"అబ్బబ్బ! ఎవరోగానీ అగ్గిరాముడిలా ఉన్నాడురా బాబూ!"

ఈ నిశితోక్తి సైతం సీతాపతి గాంభీర్యానికి స్వస్తిచెప్పలేకపోయింది. "నిజాన్ని యింత త్వరగా గ్రహించినందుకు చాల సంతోషం. పనిలో పనిగా ఈ అగ్గిమీద గుగ్గిలం వేయడంవల్ల లాభం లేదని కూడా గ్రహిస్తే మరింత సంతోషం" అంటూ అతడు తుది సారిగా హెచ్చరించి కటకటాల కీవల గస్తీ తిరుగుతున్న పహారా సిపాయికి మల్లే గదిలో పచార్లు ప్రారంభించేశాడు

సీతాపతి నాడి చూచిన ఈ క్రొంగ్రొత్త వైద్య ప్రక్రియ విద్యార్థుల జబ్బుపైన అమోఘంగా పనిచేసిందనే చెప్పాలి! ఎందుకంటే ఆ మూడు గంటల యింగ్లీషు పరీక్ష ఆశించినంత కంటే ప్రశాంతంగా పరిపూర్తి అయిపోయింది.

చివరి గంట మ్రోగిన తర్వాత కాగితాలను తీసుకెళ్ళి అధికారులకు అప్పగించి, జేబు గుడ్డతో ముఖం తుడుచుకుంటూ బయటికి వచ్చిన సీతాపతికి "అభినందనలు సీతాపతీ! ఎక్కడ చూచినా

నిన్ను గురించే చెప్పుకుంటున్నారు ...." అంటూ వరాండాలోనే ఎదురయ్యాడు అనంతమూర్తి.

"అప్పుడే మన కీర్తి దశ దిశలకూ విస్తరిల్లిందన్నమాట !" అంటూ సీతాపతి విజయగర్వంతో నవ్వేశాడు.

ఐతే కలకాలం నుంచీ ఉన్న జబ్బు ఒక్క రోజుతో, ఒక్క చిట్కాతో అంతరించేది గాదు. కర్ఫ్యూ అమల్లో వున్న ప్రాంతంలో చెదురు వాటుగా జరిగే సంఘటనల్లాగా, సీతాపతి విజయగర్వాన్ని సవాలుచేస్తూ చిన్నచిన్న కల్లోలాలు కొన్ని చెలరేగుతూ వచ్చాయి. ఓ విద్యార్థి మాటకు మాట రెట్టించి 'చూడు నీ గతి ఏమవుతుందో' అన్నంతగా విజృంభించాడు. మరొక విద్యార్థి తన తండ్రిగారి హోదా ఏమిటో సూచించి, తన జోలికి రావడం కొరివితో తల గోక్కోడమే నని హెచ్చరించాడు. ఇంటికి వెళ్లి చొక్కా తీయగా, వెనుక భాగాన సిరా డాగులు కనిపించి పరిహసించేవి. జాగ్రత్తగా మసలుకోకపోతే కష్టనష్టాలు తప్పకపోవచ్చునని తోడి సూపర్వయిజర్లు పిరికిమందు నూరి పోసేవారు. ఎదురీతకు పూనుకోనే గూడదు ! పూనుకున్న తర్వాత అది అడుగడుగునా దృఢ సంకల్పాన్ని బీటలు కొట్టడానికే ప్రయత్నిస్తుంది. ఇంతలో మొండి తెగువ అంతలో అధైర్యం. ఈ వెలుగు చీకట్ల మధ్య తారట్లాడుతున్నాడు సీతాపతి. చూసినా చూడనట్టు వూరుకుని, పబ్బం గడిచిందంటే గడిచిందనుకొని తిరిగి వెళ్లిపోక తన కీ లేనిపోని పట్టింపులు అనవసరమేమో నని గూడా అతడు తలపోసి చూశాడు. కానీ తీరా గదిలోకి వెళ్లిన తర్వాత కళ్లఎదుట జరుగుతున్న తప్పుకు ఒప్పుదల ప్రకటించలేకపోయేవాడు సీతాపతి. ప్రతిఘటించి, అది జరుగకుండా చూచేదాకా అతడి నరనరాల్లో రక్తం జివ్వు జివ్వున పరుగులు వారేది. పరీక్ష ముగిసి గదిలోనుంచి బయటపడినప్పుడల్లా గండం గడిచి గట్టెక్కినట్టే ఉంది అతడి పరిస్థితి !—ఇంక భయంలేదు ఇక్కడెక్కడో అనంతమూర్తి తనకోసం వేచిఉంటాడు. కిష్కింధా రాజ్యంలో సుగ్రీవుడికి ఋష్యమూక పర్వతం ఎలాంటిదో, ఈ రామన్న పేటలో అనంతమూర్తి ఆశ్రయం తన కలాంటిది !

మూడు రోజులిలాగే గడచిపోయాయి. అసిధారావ్రతం నిరాటంకంగా పూర్తి కాబోతున్నందుకు సీతాపతి మనసులో ఓ వైపున సంతోష వీచికలు పొరాడుతున్నాయి. మిగిలిఉన్న ఒక్క రోజు గూడా ప్రశాంతంగా గడిచిపోతే తనీ విషమ పరీక్షలో కృతార్థుడైనట్టే ! రామన్నపేట కొక నమస్కారం పెట్టి బ్రతుకుజీవుడా అనుకుంటూ ఆరుగంటల బస్సులోనే వచ్చిన దారి పట్టవచ్చు ....

కానీ విధి విధానంలోని వైచిత్ర్యమంతా మానవుడు అనుకున్నట్టుగా జరగక పోవడంలోనే వుంది. గతాన్ని వర్తమానాన్ని చూచే రెండు కళ్లు మాత్రం ఉన్నాయి మానవుడికి ! భవిష్యత్తులోకి చూడగల మూడో కన్ను అతడికి ప్రసాదింపబడలేదు. అందువల్ల కాలం కడుపులో దాగివుండి, హఠాత్తుగా తన దారి కడ్డం రాగల క్లిష్ట సమస్యలను గురించి అతడు ముందుగానే వూహించలేడు.

రాత్రి భోజనాలైన తర్వాత అనంతమూర్తి సీతాపతిని డాబామీదికి తీసుకెళ్లాడు. పుచ్చపువ్వు లాంటి వెన్నెల్లో మిత్రు లిద్దరూ తాంబూలం సేవిస్తూ చాపపైన కూర్చున్నారు. ఏదో లోకాభిరామాయణంతో కాలహరణం జరిగిపోతుండగా ఉన్నట్టుండి అనంతమూర్తి ముఖ్యమైన విషయం లోకి వచ్చాడు—

"చూడు సీతాపతీ ! బెండకాయ గానీ, బ్రహ్మచారి గానీ ముదిరిపోకూడదని చెబుతారు. సాధారణంగా నూటికి తొంభై తొమ్మిదిచోట్ల ముదిరి పోనివ్వరు నీకు పాతికేళ్లొచ్చాయి. నీ పెళ్లి విషయంలో మీ నాన్నగా రెందుకు ముఖావంగా ఉండి పోతున్నారో నాకు తెలియదు. బహుశా మంచి సంబంధం కుదరకపోవడంవల్లనే గావచ్చు. నా ఎరుకలో ఓ సంబంధం ఉంది. చల్లకు వచ్చి ముంత దాచుకోవడ మెందుకు ! అమ్మాయిని నువ్వు చూస్తూనే ఉన్నావు. వాళ్లక్కయ్య చెప్పినట్టు హేమ రూపంలోనే గాదు, గుణంలో కూడా బంగారంలాంటి పిల్ల. నీ కిష్టమైతే మా మామగారిని ఒప్పించే భారం నాది !"

కర్ణ కఠోరమైన వివిధారావాల మధ్య నుంచి శ్రావ్యమైన సంగీతం ప్రారంభమైనప్పుడు కలిగే అనుభవం ఎలాంటిది ? సీతాపతి అలాంటి అనుభూతికి లోనయ్యాడు పది పదిహేను రోజులుగా ఈ పరీక్షల గొడవల్లో పడి మిగిలిన ప్రాపంచిక విషయాలను విస్మరించాడు గానీ, లేకుంటే యిది ఈపాటి కెప్పుడో తన మదిలో మెదిలి ఉండవలసిన వూహ ! జీవిత గ్రంథంలో ఎంతో రసవత్తరమైన ప్రకరణం వివాహం ! అందులోనూ హేమలాంటి అందమైన అమ్మాయితో ! అంతకంటే కావలసిందేముంది ?

"తరవాలేదు సీతాపతీ ! నిదానిగా ఆలోచించుకోవచ్చు నువ్వు. తొందరేమీ లేదు" అన్నాడు అనంతమూర్తి.

తీయటి తలపుల్లో తేలిపోతూ సీతాపతి క్రిందికి దిగి వచ్చాడు. ఫ్లాస్కు తీసుకుని నడవ గదిలోకి వెళ్తున్న ప్రభావతి అతనికి హాల్లో ఎదురైంది "ఈవేళప్పుడు ఫ్లాస్కుతో ఏం పని పడిందండీ ?" అంటూ పలుకరించాడు సీతాపతి.

నవ్వును చీరె చెరగులో దాచుకుంటూ ఉపక్రమించింది ప్రభావతి. "అంతా మీ బడి పంతుళ్ల మహిమే ! పది పదిహేను మంది పంతుళ్లు ఒకటిగా చేరి ఓ పెద్ద పగలరాతి గుండంత చదువును పైకెత్తి విద్యార్థి తలపైన మోపేస్తారు. "చదివితే చదువుకో. లేకుంటే మానుకో. నువ్వే మౌతే మాకేం కావాలి. పరీక్షల్లో మాత్రం బోలెడన్ని మార్కులు రావాలి" అంటారు. విద్యార్థులేం చేస్తారు పాపం ! కుర్ర సన్యాసులు అయినటీ నీళ్లన్నీ త్రాగి, రాత్రంతా జాగరణచేసి ఆరోగ్యాలు పాడుచేసుకుంటారు. కానీ పాపాలు వూరికే పోవు సుమండీ ! అందుకు గాకపోతే బడి పంతుళ్లకు యింటినిండా ఆడపిల్లలు పుట్టడం మరెందుకు ?"

అప్పుడే మెట్లుదిగుతున్న అనంతమూర్తి "ఐతే మీ నాన్నగారు బడిపంతులు కారే !" అంటూ సంశయం వెలిబుచ్చాడు

> మొదటివాడు: మామామకు బ్రహ్మచెముడు అందుచేతనే చావకుండా ఉన్నాడు.
>
> రెండవవాడు: అదేమిటిరా, చెముడుకు చావుకు సంబంధం ఏమిటిరా?
>
> మొ. వా. అదేరా. బ్రహ్మచెముడు కనుకనే యమధర్మరాజు ఎంత పిలిచినా మామామకు వినిపించడంలేదు.
>
> పి. వి. శారత్ రావు (కటకం)

"కాకపోవడం వల్లనే ఆయనకు ముచ్చటగా మేము యిద్దరం మాత్రమే పుట్టాము ...."

"పోనీలెండి ! మంచిపని చేశారు !"

భార్యాభర్తల్ని వాళ్ల వాగ్వాదానికి వాళ్లని వదిలిపెట్టి సీతాపతి ఆ వ్యవధిలో నడవ గదిలోకి చూచాడు. అమ్మ దొంగా ! చదువుతున్నట్టు నటిస్తూ హేమ తనవైపు ఓర చూపులు సంధిస్తోంది.

సీతాపతి పెదవులపైన లీలగా ఓ చిరునవ్వు మెరిసింది.

ఆనందలాస్యం సలుపుతున్నట్టు కనురెప్పలు సంచలించిపోతుండగా హేమ సిగ్గుపడిపోయింది.

సింగారానికి నిగ్గులు సంతరించిపెట్టే సిగ్గులో హేమ మరింత అందంగా ఉంటుంది—అనుకుంటూ తన కోసం ప్రత్యేకింపబడినగదిలో ప్రవేశించాడు సీతాపతి

అతడి వెనువెంటనే లోపలికి వచ్చేశాడు అనంతమూర్తి. "ఓ చిన్న విషయం చెప్పడానికి మరచిపోయాను సీతాపతీ !" దగ్గరగా వచ్చి అదొక రహస్యంలాగా చెబుతున్నాడు అనంతమూర్తి. "మరేం లేదు ! ఇంతవరకూ జరిగిన పరీక్షలన్నీ బాగా వ్రాశానని చెబుతోంది హేమ. వ్రాసే ఉంటుంది. ఎందుకంటే ఆరోజు నేనేదో మాట వరుస కన్నానుగా ఇంగ్లీషులో నైనా ఆమెకు పాసు మార్కులు రాకపోవు పేజీలకు పేజీలే కంఠస్థం చేయడం ఆమెకు ఉగ్గుపాలతో వచ్చిన విద్య. ఎటొచ్చీ సోషల్ స్టడీస్ ఒక్కటే ఆమెను పట్టిచూచే సబ్జక్టు ! రేపు ఉదయం సోషల్ స్టడీస్ పరీక్ష గదా ! అందులో నీ సాయం కాస్త అవసరం !"

"నేను చేయగల సాయ మేముంది అనంతమూర్తీ !" నివ్వెరపడిపోతూ అడిగాడు సీతాపతి.

"ఆ సందేహం నీ కనవసరం ! హేమ కూర్చునే గదిలో నిన్ను వేయించే పూచీ నాది" అంటూ తుర్రున బయటికి జారుకున్నాడు అనంతమూర్తి.

ఎవరి అండదండల వల్లనైతే గడచిన రెండు మూడు రోజుల నుంచీ వూబిలో దిగబడిపోకుండా తనను తాను రక్షించుకో గలిగాడో ఆ అనంతమూర్తి

మూలంగానే తనొక ధర్మసంకటంలో తగులుకో వలసి వస్తుందని సీతాపతి ఎలా వూహించగలడు ? కవాటాలు బిగించి ముంత పొగ బెట్టినా సీతాపతి కింతటి బాధ కలిగేది కాదు. ఈ అనంతమూర్తి ఎంతకైనా తగును ! ఇతగాడు తా నింటిదగ్గర బయ ల్దేరక మునుపే తనను అతిథిగా బుక్ చేసేశాడు. వెరపుతున్న ఆతిధ్య మర్యాదలకు వెనుక ఓ గొప్ప ప్రయోజనాన్ని పదిలపరిచాడు. ఇంత చేసీ తన దంతా నిష్కామ కర్మలాగా పోజులు పెట్టాడు. అంబుల పొదిలోనుంచీ ఎప్పు డెప్పుడు ఏయే అస్త్రం పైకి తీయాలన్న రహస్యం ఇతనికి తెలిసినట్టు మరొకరికి తెలియదేమో !

ఎలాగైతేనేం మధుర స్వప్నాలతో తెల్లవార వల సిన రాత్రిని కలత నిద్రతోనూ, పీడ కలలతోనూ నింపి పుణ్యం కట్టుకున్నాడు అనంతమూర్తి. స్నాన పానాలైన తర్వాత మామూలు ప్రకారం మిత్రుణ్ణి తీసుకెళ్లి పాఠశాల ఆవరణలో దిగబెట్టాడు. ఇంటి దగ్గర గానీ, త్రోవలో గానీ సోషల్ స్టడీస్ పరీ

అంగరక్షకుడు

క్షకు తాను చేయవలసిన తోడ్పాటును గురించిన ప్రసక్తి పొడసూపకపోయేసరికి అనంతమూర్తి ఆ విషయం మరచిపోయి ఉండవచ్చునని సీతాపతి సంబరపడిపోయాడు. కానీ గదిలో అడుగు పెట్ట గానే ఆ సంబరం పటాపంచలై పోయింది. అన్నాడా, అన్నంతపనీ చేయగలిగినవాడే అనంతమూర్తి ! చేతి వ్రేళ్ళ వంచుకుని, పగడాల్లాంటి ఎర్రటి గోళ్ళలో ప్రతిబింబాలు చూచుకుంటూ, ఓ మారుమూల డస్కులో ఆసీనురాలై ఉంది హేమ !

ఇప్పటి కింకా పోలేదు గానీ అనంతమూర్తి పథకం ప్రకారం హేమ కాపీ కొట్టడానికి ప్రారం భిస్తే తనకు మతి పోవచ్చు ననుకున్నాడు సీతాపతి.

పరీక్ష ప్రారంభమైంది.

సీతాపతి గుండె — వేగం హెచ్చించి కొలిమి తిత్తిలా రొప్పుతోంది.

అరగంట గడిచింది.

హేమను ఓ కంట కనిపెడుతూనే ఉన్నాడు సీతాపతి.

ఎప్పుడు పరిచిందో గానీ, హేమ డస్కుపైన చేతిగుడ్డను పరిచింది. దానిపైన కుట్టిన పువ్వుల్ని పిందెల్నీ అప్పుడప్పుడూ అవలోకగా పరిశీలించి చూస్తోంది.

సీతాపతికి మతి పోయింది.

హేమ దారి చూపించింది. ఈ దారి వెంట మరికొందరు నడిచినా నడవగలరు. గలరేమిటి ! హేమ కూర్చున్న డస్కుకు నేరుగా ఎడమ వైపు వరుసలో కూర్చున్న ఓ సాయిబుల కుర్రాడు బాహాటంగానే కాపీ సాగించేస్తున్నాడు.

ఉల్లిపొరలాంటి సిల్కు లాల్చీ క్రింద మెలి దిరిగిన కండరాలతో మిసమిస లాడిపోతున్న ఆ సాయిబుల కుర్రాడు తడిపొటి గోడను కుమ్మే ప్రాయపు కోడెదూడలా ఉన్నాడు. చిన్నచిన్న నొక్కులతో నిగనిగ లాడుతున్న క్రాపింగు వాడిది. సన్నగా చుర కత్తుల్లా మొన దేలిన మీసాలు వాడివి. వాడి వాలకంలో సీతాపతి అన్న వ్యక్తి ఒక్కడు అక్కడ కుర్రాళ్లపైన అజమాయిషీ చేస్తున్నాడన్న స్పృహే ఉన్నట్టు లేదు. మాటి మాటికీ ఆన్సర్ పేపర్లలో దాచుకున్న కాగితాన్ని చూచుకుంటూ అతడు శరవేగంతో కాపీ చేసేస్తు న్నాడు....

ఆలోచిస్తూ కాలం గడపడానికి అది సమయం గాదని సీతాపతికి తెలుసు. ఇప్పుడు తనేదో ఒక పరిష్కారమార్గాన్ని అవలంబించాలి. ఆ అవలం బించడం గూడా నిమిషాల్లో జరిగిపోవాలి నాలుగు క్షణాలపాటు ఒకచోట నిశ్చలంగా నిల్చున్నాడు సీతాపతి—జీవితం ఒక ప్రశ్నాపత్రం. ఇందులో ఏ ప్రశ్నకైనా ఛాయిస్ ఉంది గానీ, నీతికి సంబంధించిన ప్రశ్నకు లేదు. ఈ ప్రశ్న కింత దూరం సదుత్తరం వ్రాసుకుంటూ వచ్చి, ఈ క్షణాన ఎర్ర సిరాతో దీనిని చివరంటా కొట్టి వేయడం తన చేతనయ్యే పని కాదు ....

అడుగు ముందుకే వేశాడు సీతాపతి.

"ఈ డిజైను చాలా బాగుంది ! వేసింది నువ్వేనా అమ్మాయ్ ?"

"ఆ. ఆ .... అవునండి ! న్నే ... నేనే వేశాను"

హేమ కంగారుపడిపోయింది. ఆమె కళ్లల్లో భయం తెరలు తెరలుగా కదిలిపోతోంది.


సీతాపతి చేతిగుడ్డతోబాటు దాని క్రింది కాగితాన్ని గూడా చేతిలోకి తీసుకున్నాడు. కాగి తాన్ని పాంటు జేబులో పడేసి, సాయిబుల కుర్ర వాడి వైపు తిరిగాడు.

"అబ్బాయ్ ! నువ్వు కాస్త లేచి నిలబడగలవా బాబూ !"

ఆ విద్యార్థి ముఖాన కత్తివేటుకు నెత్తురు చుక్క లేదు.

వాడి గుప్త నిక్షేపాన్ని సైతం సీతాపతి తన పాంటు జేబులోకి లాగేశాడు. ముఖ భంగిమలో

(62 వ పేజీ చూడండి)



అకస్మాత్తుగా జబ్బుపడి ప్రమాదస్థితిలోఉన్న దేశాంగ వ్యవహారాలశాఖామంత్రి శ్రీ గోవింద్‌వల్లభ్ పంత్
(లోగడ ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థికి యోగ్యతాపత్రం సమర్పించిన దృశ్యం)

న్యూ ఢిల్లీ లేఖ

శ్రీ కృష్ణ

చైనాతో సరిహద్దు వివాదం


భారతకమ్యూనిస్టులవైఖరిలో మార్పు: సిద్ధాంతాల ఓటమికాదు, ఎన్నికల ఎత్తు

రాజధాన్ని నగరాన్ని దుస్సహమైన మాంద్యం ఆవహించినది ప్రతి ఏడాది పార్లమెంటులో బడ్జెట్ ప్రతిపాదించే రోజు దగ్గరపడేకొలది తత్సంబంధమైన వూహాగానం విపరీతంగా చెలరేగుతూ ఉంటుంది ఈ ఏడాది ఆ హడావిడీ కూడా లేకుండా పోయినది కాని కమ్యూనిస్టుల దృక్పథం మాత్రం అధికంగా అందరి దృష్టి ఆకర్షించినది పత్రికలలో పతాక శీర్షికలకు ఎక్కినది

సరిహద్దు విషయంలో చైనాతో ఏర్పడిన వివాదం పురస్కరించుకొని, మనప్రభుత్వ వైఖరిని కొంతమట్టుకు బలపరుస్తూ, భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి ఆమోదించిన తీర్మానానికి కొన్ని పత్రికలు విశేషమైన ప్రాధాన్యం ఇచ్చినవి ఏది ఏమైనా కమ్యూనిస్టులు మూర్ఖులు మాత్రం కారు మరొక ఏడాదిలో దేశంలో సాధారణ ఎన్నికలు జరుగతవని వారికి తెలుసు సరిహద్దు తగాదాలో చైనా వైఖరిని బలపరచడం మూలంగా వారు ప్రజల సానుభూతిని కోల్పోయి అధికంగా నష్టపడుతున్నారు చైనా ప్రధాని శ్రీ చౌఎన్ లై మనదేశం వచ్చినప్పుడు ఆయనకు వల్లజండాలు చమక చూపిఉన్నట్లయితే తమస్థితి చాలా బలంగా ఉండేదనీ వారికి తెలుసు

ఇప్పుడు తిరిగి ప్రజల సద్భావాన్ని తోడ్పాటును సంపాదించడానికి కమ్యూనిస్టులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు ఇందుకు వారికి ఉన్న మార్గం అల్లా ఒక్కటే చైనావారు తాము అక్రమంగా స్వాధీనపరచుకొన్న భారత భూభాగంనుంచి వైదొలగాలని కోరడమే అది మనదేశంలో ప్రజా

(61-వ పేజీ చూడండి)



'గుఱ్ఱము కుంటి సకిలించెను'

(మొదటి బహుమతి రు. 10 లు)

నే నొకసారి మా తమ్ముడిని బడినుంచి తీసుకొని రావలసి వచ్చినది. మా తమ్ముడు చదివే దొక వీధి బడి. ఆ బడిలో ముప్పై, నలభై మంది పిల్లలు చదువుకొనుచు ఉందురు. నేను వెళ్ళే సమయానికి మాస్టారు పిల్లలు అందరికీ డిక్టేషను చెబుతున్నారు. నేను వెళ్ళగానే "డిక్టేషను రాసి వస్తాను కూర్చో" అని తన ప్రక్క బెంచీ చూపెట్టారు.

నేను కూర్చోవగానే ఆయన ఆఖరిసారిగా "గుఱ్ఱము కుంటి సకిలించెను" అని చెప్పి ఆపివేశారు. పిల్లలు అందరూ వరుసగా చూపించ సాగారు. నేను ప్రక్కకు వంగి ఆసక్తితో చూడసాగాను. ఆయన అందరికీ టిక్కులు కొట్ట సాగారు. నేను ఆశ్చర్యపడి "మాస్టారూ, మీరు 'గుఱ్ఱము కుంటి సకిలించెను' అన్నారు గదా, పిల్లలు 'గుఱ్ఱము సకిలించెను' అని రాస్తే కరెక్టు పెడుతున్నారు" అని అన్నాను. ఆయన నవ్వుతూ "మా పిల్లలకు 'శ' ఎలా రాయాలో 'స' ఎలా రాయాలో తెలీదు. అందుకనే అలవాటుగా అలా చెప్తుంటాను" అన్నారు. ఆ మాట విని నవ్వుకుంటూ మా తమ్ముడిని తీసుకొని ఇంటికి బయలుదేరాను.

వి. వీరభద్రరావు (సికింద్రాబాదు)

* * *

జ్యేష్ఠ పుత్రిక, కనిష్ఠ పుత్రుడు

(రెండవ బహుమతి రు. 5 లు)

"నాన్నగారూ జ్యేష్ఠ పుత్రిక, కనిష్ఠ పుత్రుడు అంటే ఏమిటండీ" అని చేతితో ఉన్న శుభలేఖను చూస్తూ వాళ్ళ నాన్నగార్ని ప్రశ్నించింది మా 'కాను'. "జ్యేష్ఠ పుత్రిక అంటే పెద్ద కుమార్తె, కనిష్ఠ పుత్రుడు అంటే చిన్న కుమారుడు" అని వాళ్ళ నాన్నగారు చెప్పారు.

"దీంట్లో 'నారాయణరావుగారి జ్యేష్ఠ పుత్రికను సుబ్బారావుగారి కనిష్ఠ పుత్రున కిచ్చి ....' అని ఉంది. మరి అమ్మ పెండ్లికూతురు చిన్నది పెండ్లికొడుకు పెద్దవాడు ఉండాలని చెప్పిందే, వాళ్ళు పెద్ద కూతురుని చిన్న కుమారుని కిచ్చి పెండ్లి చేస్తున్నారండీ" అని వాళ్ళ నాన్నగార్ని అడిగిందిమా 'కాను'.

గంధం లక్ష్మి (దేవగుప్తం)

* * *

అపశకునం

(రెండవ బహుమతి రు. 5 లు)

నాలుగేళ్ళ క్రితం ఒకసారి మా వూరిలో "సత్య హరిశ్చంద్ర" నాటకం వేస్తున్నారు. నాటకం కొంత పూర్తయింది. "హరిశ్చంద్రుడివద్దకు పోయి ధనము తీసుకు రమ్మ"ని నక్షత్రకుడితో విశ్వామిత్రుడు చెబుతున్న దృశ్యం జరుగుతున్నది. అప్పుడు విశ్వామిత్రుని చేతిలో ఉన్న కమండలము జారి క్రింద పడినది. అది వంగి తీసుకుంటే ప్రేక్షకులు నవ్వుతారని సందేహిస్తున్నాడు విశ్వామిత్రుడు. కాని నక్షత్ర పాత్రధారి చాలా తెలివైనవాడు. వెంటనే, "మహర్షీ! తమ కమండలము క్రింద పడినది. అది మనకు అమంగళము సూచిస్తున్నట్టున్నది" అని చెప్పి తప్పును కప్పిపుచ్చెను.

కేటూరి నాగేశ్వరరావు (హైదరాబాదు)

* * *

మోసం అంతే....

(రెండవ బహుమతి రు. 5 లు)

నేను కొత్తగా మా అక్కాయిగా రింటికి హైద్రాబాద్ వచ్చాను. వచ్చిన మర్నాడే "అక్కా! అలా షికారు వెళ్ళొస్తా" అని చెబుతూంటే మా బావగారు "ఏమోయ్ జాగ్రత్త. అసలే కొత్త. టోపీ వేయగల్రు" అన్నారు. నేను వెంటనే "టోపీ వేసే అలవాటు లేకపోయినా వేయించుకునే అలవాటు లే" దని గంభీరంగా చెప్పి బయటకు అడుగెట్టా.

చార్‌మినార్ దగ్గర బస్సు ఎక్కి "యాబిడ్స్"లో బస్సు దిగి ఎటు వెళ్దామా అని అటూ యిటూ చూస్తున్నా. ఇంతలో ఒకాయన (బట్టలు అవీ బాగానే ఉన్నాయి) పదహారణాల తెలుగు భాషలో "ఏమోయ్ నువ్వు వెంకట్రావుగారి బావమరిదివి కదూ" అని అడిగాడు. నేను అవునన్నట్టుగానుగలా బుర్రాడించా (వంట్లో దడగా ఉన్నా). ఆయన ఎప్పుడొచ్చావు కాఫ్లించి ఇక్కడున్నావే వరకు లక్ష యక్ష ప్రశ్నలనే అస్త్రాలతో చంపేసి, "కాఫీ త్రాగి పోదాం రావోయ్" అనే టప్పటికి నాకు నిజంగా దడ పట్టుకుంది. (ఇందాక బావగారిదగ్గర చేసిన గంభీరోపన్యాసం జ్ఞాపకం ఉన్నా).

దగ్గర్లో ఉన్న హోటల్‌కి పోయాము. నాకు ఆ నూతన వ్యక్తి పక్కన కుర్చీలో కూర్చున్నా, ముళ్ళమీద కూర్చున్నట్టుంది. టిఫిన్ చేశాక చేతులు కడుక్కొస్తానని వాష్ బేసిన్ దగ్గరకెళ్ళి అక్కడనుండి నేరుగా బయటికి పోయి (ఇంటికి) బస్సెక్కా. ఇంటికి పోయి ఈ సంగతి మా బావగారికి చెపితే గట్టివాడివేనోయ్ అని పొగిడారు. మా తమ్ముడంటే మరేంటి అన్నట్టు బావగారి వంక చూసింది మా అక్క.

ఆవేళ సాయంత్రం ఎవరో (ఎవరో ఏంటి ప్రొద్దుట నేను హోటల్లో సత్కరించినాయనే) "ఒరే వెంకట్రావూ ప్రొద్దున్న నీ బావమరిది అని ఎవడో టోపీ వేశాడ్రా" అని సంగతంతా మా బావగారితో చెబుతూంటే ప్రక్క గదిలో పగటి మగత నిద్రలో ఉన్న నాకు మత్తు పూర్తిగా వదిలి పోయింది. ఇప్పు డెలా నా ముఖం ఆయనకు చూపెట్టడం? నేను చూపెట్టక పోయినా బావగారు చూపించేశారు.

ఎమ్. శివ వెంకయ్య (హైదరాబాదు)

* * *

ఏడు తెచ్చిన పేచి

(రెండవ బహుమతి రు. 5 లు)

ఆనాడు మామూడవ తమ్ముడి కేశఖండన మహోత్సవం. ఇల్లంతా బంధుమిత్రాదులతో గందరగోళంగా ఉంది. అంతా వచ్చారు గాని మా మేనమామ ఇంకా రాలేదు. అందువేత మా అమ్మ ఒక్కటే ఏడుపు ఏడుస్తూంది. ముహూర్తం మాసన్న మయినందువల్ల కేశఖండనం జరిగి పోయింది. అది జరిగిన రెండవ రోజు మా మామ వచ్చాడు. "అదేంటోయ్! ఏడవతేదీ రమ్మంటే తొమ్మిదవ తేదీ వచ్చావు. కేశఖండనం ఆనాడే జరిగిపోయిందే" అన్నారు మా నాన్న. "అరే! మీరు వ్రాసిన కార్డులో పదవతేదీ అని వ్రాసి ఉందే" అని కార్డు అందించాడు మామామ. అందులో ఏడు అంకె పదిగా మార్చబడి ఉంది.

"అరె! నేను ఏడు అని వ్రాశానే, పది అని ఎవరు దిద్ది ఉంటారబ్బా!" అన్నాడు నాన్న.

అంతలోనే మా మూడోవాడు "నేనే నాన్నా. మొన్న నన్ను హైస్కూల్లో చేర్పించేటప్పుడు ఏడవ తేదీ మంచిది గాదని పదవ తేదీ చేర్పించలా!" అన్నాడు.

కె. ఇ. జేమ్సు (నరసరావుపేట)



దొరికిన దొంగ

[illegible]

బస్సు దిగి సంచిని కుడిచేతిలోనికి మార్చు కుంటూ చుట్టూ చూశాను. లారీలు, బస్సుల చప్పుళ్ళతో చెవులు గింగురుమంటున్నయ్. ఏదో రైలు వచ్చినట్టుంది. రిక్షాల, సైకిళ్ల గణ గణ లెక్కువయినయ్. వీటన్నిటికి తోడు బిస్కట్లు సోడాలవాళ్ల అరపులు .... బళ్లమీద, కొట్లలోను ఉన్న మిఠాయి సరుకుకు సందులేకుండా మూగిన ఈగల సంగీతం ......

మధ్యాహ్నం పన్నెండింటికి 'అమరావతిలో' బస్సు ఎక్కితే 'గుంటూరు' లో కాసేపు ఆగినా తెనాలిలో యిప్పుడు దిగటం అయింది. ఒళ్ళు విరుచుకుని పళ్ల దుకాణం దగ్గరికి నడిచాను. రెండు అరటిపళ్లు కొన్నాను. ఆకలిగా ఉన్నానేమో ఒక పరిడు తినేశాను. రెండవది తింటుండగా 'నాకు కొంచెం పెట్టండి' అన్న మాటలు విని పక్కకు చూశా. ఒకతను చేయి చాపి నిలబడ్డాడు అతనిని పూర్తిగా చూడకుండానే "ఎంగిలిచేశానోయి" అన్నా. "ఫరవాలేదు. నాకు ఎంగిలిఅంటే భలే యిష్టం. మా చిట్టి ఎంగిలిచేసిపెడుతుంటుంది. బలే బాగుంటాయి" అని లొట్ట లేశాడు. ఇంతలో కొట్టువాడు పళ్లకత్తి తీసుకుని "నువ్వెక్కడ దొరికావురా సైతానుగాడా ! కొట్టు కొచ్చే వాళ్లను గూడా రానివ్వకుండా .... ముందర యిక్కడనుంచి పోతావా పోవా ?" అంటూ కత్తి చూపించి గుడ్లురిమాడు. అతను భయంగా అడుగులు వెనక్కు వేశాడు. ఇంతలో కిందవున్న అరటి పండు తొక్కు మీదకి అతడి చూపు పోయింది. గబుక్కున తీసుకొని గీరుకు తినసాగాడు. అతని చేష్టలకు అసహ్యము, జాలి వేసినయ్. ఒక డజను పళ్ళు కొని, సంచిలో పెట్టుకొని, అతనికి ఒక టివ్వమని చెప్పి, డబ్బులు యిచ్చి వంతెన మీదికి నడిచాను. ఎందుకో వెనక్కు తిరిగాను. అతను నల్లబడిన అరటిపండు ఒకటి తింటూ గంతులు వేస్తున్నాడు. కొట్టువాడిమీద కోపం వచ్చి కేకలు వేద్దా మనుకొని కూడా ముందుకే సాగాను.

రిక్షా ఎక్క బుద్ధికాలేదు వంతెన కిందికి జల జలా కళ్ళు తిరిగే వేగంతో నీళ్ళు పరుగులెత్తుతున్నయ్. దూరంగా, మసకగా కన్పిస్తున్న బ్రిడ్జి మీద రైలు నల్లత్రాచులా బుసలు కొడుతూ పరుగెత్తింది. సాయంకాలం కావటంవల్ల చల్లని గాలి మెల్లిగా సాగింది. పెద్ద బజారు గోలకి భయపడి కాలవల మధ్యగా పాత వంతెన దిగి కొత్త వంతెన చేరుకొన్నాను. కొత్త వంతెన దిగి నిల బడ్డా. వంతెన మీదకు పోతున్న వాహనాల రెండవ వైపుకు మాయమైనా శబ్దం వినిపిస్తూనే ఉంది.

అదిగో పులి అంటే ఇదిగో తోక - లోకంలో రివాజు ఇది. 'దొంగ' అనగానే పట్టుకొని కుళ్ళ బొడిచేశారు.

అంతేకాని ...

మొక్కజొన్న కండెతోను, బటాణీ గింజలతోను సరి పెట్టుకొని దెబ్బలు తినే దొంగలుంటారా అన్న ఆలోచన అయినా కలగలేదు ఆ జనానికి.

అది వాళ్ళ తప్పుకాదు. వాళ్లకు చేతనైనది చేశారు.

ఇంతకూ నిజమైన దొంగల్ని పట్టుకొనడం చేత కావద్దూ?

చప్పుడు చేస్తూ ప్రత్యక్షమౌతున్న బళ్ళు వేగంగా ముందుకు జారుతున్నాయి. తన నాల్గు ఝాముల అనుభవాన్ని అభివర్ణించటానికి సూర్యభగవానుడు ఆకాశంలో వసంతం వెదజల్లి, విషాద కషాయిత వదనుడై పశ్చిమాద్రిలో ప్రవేశించాడు.

పక్కన హోటల్లో ఒక కప్పు కాఫీ త్రాగి బయటపడ్డా. అడ్డదోవన ఒక సినిమా చేరు కొన్నా. ఆ టాకీసువద్ద జనం విపరీతంగా ఉన్నారు. ఆ క్రిందటి రోజే ఏదో క్రొత్త సినిమా వచ్చింది, గావాల్ను. అర ఫర్లాంగులెక్క 'క్యూ'లు ఉన్నాయి. బుకింగ్ దగ్గ జనం పెనుగులాడుతూనే ఉన్నారు. టిక్కెట్లివ్వబోతున్నట్లు గంట మోగింది. దాంతో జనంలో తొక్కిసలాట విపరీతమయింది. 'క్యూ' లో నిలబడ్డవాళ్లు కూడా బుకింగ్ దగ్గరకు పరు గెత్తారు. కొంతమంది పోలీసుల లాటీ దెబ్బలు లెక్కచేయకుండా గోడలెక్కి అతి సాహసంగా 'క్యూ' లో దూకుతున్నారు. ఒక పోలీసు బెల్టు విప్పి బాత్తున్నాడు. కొంతసేపటికి యీ దెబ్బలు పడలేక పరుగెత్తి 'క్యూ' లో వెనకాల నిలబడ్డారు. 'ఈ గోలలోకి ఎందుకు వచ్చానురా !' అనిపించింది. ఎవరో భుజంమీద చెయ్యి వేశారు.

"ఏరా రమణా ! ఎంతసేపయింది వచ్చి" అడిగాడు పక్కనే నిలబడ్డ మూర్తి.

"ఇప్పుడేరా".

"మనవాళ్లంతా కులాసా ? సెలవుల్లో వూరికినే కూర్చోవటమెందుకని 'గుంటూరు అమరావతి' చక్ర గొట్టొచ్చాలే !"

"ఆహా ! నిక్షేపంలా ఉన్నారు. ఎనిమిది లంక ణాలు చేసి నిన్ననే పత్యం తీసుకొంది పిన్ని. రాత్రి మంచి బాబాయి తల నెప్పని అన్నం మానేసి ముసుగు పెట్టాడు. 'వేణి' భారం భరించలేక గోడలు, స్తంభాలు ఖరాబు చేస్తూంది. 'బుజ్జిగాడు' సైకిలు నేర్చుకుంటూ రూపాయి బిళ్లంత గాయం చేసు కొని పదిరూపాయలు ఖర్చు పెట్టించాడు. జీత గాడు గవదబిళ్లలు లేచినయ్యని రెండు రోజులు సెలవు పెట్టాడు ..... "

"ఇంకా బాగుం దెవరూ? దోడ్లో ఝబ్బరోలు, గుళ్లో లింగమూనూ ?" అని పెద్దగా నవ్వాడు.

దొరికిన దొంగ

"అబ్బే రంగడు లేడు వాడూ బాగానే ఉన్నాడు. రిజల్టు దగ్గరకు వస్తున్నయ్యని సాంబశివుడికి కొట్టే కొబ్బరికాయలసంఖ్య రోజు కొకటి పెంచుతూ ఆంజనేయ దండకం బట్టీ చేస్తు న్నాడు." నా చివరి మాటలు రహస్యంగా మాట్లాడి నట్లు బయటపడ్డయ్. మూర్తి విరగబడి నవ్వాడు.

"ఆ గొంతేమిటి అట్లా మారింది. గుంటూరు పాతాళగంగ అంత ఘాటుగా ఉందా !"

"అబ్బే యిది అమరావతి క్రిష్ణవేణి మహత్మ్యం". యిద్దరం నవ్వుకున్నాం.

"సినిమాకు వచ్చావా" అని అడిగాను.

"సినిమాకా ! యివ్వాళేనా ! చూశావుగా ? టిక్కట్ల కోసం కూనీ కావటానికైనా సిద్ధంగా ఉన్నారు, మన ప్రేక్షక మహాశయులు. సరే నేను బజారు పోతున్నా గాని నువ్వు యింటికి వెళ్ళ యిక్కడ అప్పుడప్పుడు చిన్నసైజు కొట్లాటలు సాగుతుంటై" అని వెళ్ళాడు.

'టీ' 'కాఫీ' అంటూ గిన్నెమీద గరిటెతో గబ గబ కొడుతున్నాడు ఒకతను. చౌకబారు హోటలు సరుకులు తింటూ బల్లలమీద కూర్చున్నారు జనం. 'టీ' 'కాఫీ' లు బారలుచాపి తిరగబోస్తున్నారు సర్వర్లు. మరోవైపు ముంత మసాలా వేరుసెన క్కాయలు బళ్లమీద ఉన్నాయి. కొందరు పగిలి పోయిన కుండల్లో నిప్పులు పోసి మొక్కజొన్న కండెలు కాలుస్తున్నారు. ఎర్రని పండు నిప్పుల్లో దోరగా వేగిన కండెలు చూడగానే కొని పెట్ట మంటూ నోట్లో నీళ్ళు తెగ వూరసాగినై. కాని ఎవరన్నా ఎరిగినవాళ్లు చూస్తే ఉన్న పరువు కాస్త హరించిపోతుందేమోనని పీకులాట. అయినా ఎవరూ చూడకుండా ఒకటి కొని జేబులో పెట్టు కుని ఒక్కొక్కటి గిల్లుకు తిందామని అటూ యిటూ చూచి దగ్గరికి నడిచా.

ఇంతలో ఒక చిన్నపిల్ల అక్కడికి వచ్చింది. అయిదా రేళ్లుంటాయి. ఉతికిన చుక్కల గౌను తొడు క్కుంది. మెళ్లో తెల్లని పూసల దండ మెరు స్తున్నది. జడలో ఒక ఎర్రని ప్లాస్టిక్ పువ్వు గుచ్చుకున్నది. ఏ గుళ్లో పెట్టుకున్నదో ఏమో పెద్ద కుంకంబొట్టు ఒక పక్కకి చెరిగినది. చెవులకు చిన్న లోలకు లున్నాయి. అటూ ఇటూ చూస్తున్నప్పుడు లైట్ల కాంతికి కళ్లు తళుక్కు మంటున్నయి. గబగబా వచ్చి నా ముందు నిల బడింది. యిక్కడ కూడా 'క్యూ' ఎందుకులే అని పక్కన ఉన్న బెంచీమీద కూర్చున్నా.

"అమ్మాయి యిదెంతా ?" ఒక కండెను చూపిస్తూ అడిగిందామ్మాయి.

"మూడు కానులు" అన్న దామ్మి విసినికర్రతో విసురుతూ.

"అర్ధనాకియ్యవూ" అడిగింది.

"అర్ధనాకా . .. అది." చిన్నసైజు చూపించింది. ఆ పిల్ల మూడు పైసలు ఆమె చేతికిచ్చి వచ్చి దొకటి తీసికొని కాల్చమంది. ఆపిల్ల చురుకుదనం చూసి ఉండబట్టలేక అన్నాను. "పెద్దది తీసికో పాపా—". నన్ను ఎగాదిగా చూసింది.

"నా కొద్దండీ."

"ఏం ?"

"పెద్దది తీసికొంటే జబ్బు చేస్తుందని మా మామయ్యకి సగం యిప్పిత్తాడు తాతయ్య. మామ య్యకి నే నెందు కివ్వాలి ? పొద్దు నెక్కడో అట్టి పండు తెచ్చుకొని నాకు కొంచెం కూడా పెట్ట కుండా తిన్నాడు గానీ" ఆ పాప చెబుతున్నపుడు ముఖ భంగిమ మార్చటం, కళ్లు గబగబా ఆడిం చటం, మూతి బిగించటం ... ముచ్చటేసింది. ఇక ఆ మామయ్య ఎట్లా ఉంటాడో అనుకున్నా. ఇంకాసేపు మాట్లాడా లనిపించి "మీ మామయ్య మంచివాడేనా పాపా."

"హో ! భలే మంచివాడు. ఏం తెచ్చుకున్నా నాక్కూడా పెడతాడు. మొన్న నన్ను ఉప్పెక్కించు కొని బావిమీద యిటూ, అటూ దూకుతుంటే, మా పెద్ద మామయ్య కర్ర తీసుకొని కొట్టాడు. అప్పుడు పెద్దగా మామయ్య ఏడ్చాడు" అని బిక్కమొహం పెట్టింది.

"మ అట్లా బావిమీద దూకితే నువ్వు పడవూ ? అందుకని మీ పెద్ద మామయ్య కొట్టాడు" అన్నా. ఆ నిముషంలో నామీద కూడా విరక్తి పుట్టి నట్లు చూసింది.

"మే మెందుకు పడతాము. మా చిన్నత్తయ్య గారింట్లో ఉన్నాడే పాపాయి ఉయ్యాలలో నిద్ర పోతాడు .... అంత పాపాయిలమా ? బావెక్కి అందులో పట్టానికి." నాకు నవ్వాగక పెద్దగా నవ్వాను. పాప కూడా నవ్వింది.

"మీ మామయ్య కెన్నేళ్లుంటయి."

"అబ్బో చాలా వుంటై .... తొంబై ఏళ్ళు." అర్ధంకాక బుర్ర గోక్కున్నాను. "మీ మామయ్య ముసలివాడా ?" పాప చప్పరించింది.

"ముసలాడు మామయ్య కాదు. తాతయ్య"

"బాగా పరుగెత్తుతాడా?" ఎందు కడిగానో నాకే తెలియదు.

"ఓ ! మొన్న పండగనాడు గాల్లు చేసు కొన్నాం. మామయ్య చెప్పకుండా బోలెడన్ని గాల్లు జేబులో పెట్టుకొని సూరయ్యగారి దొడ్లో

కూరని తింటున్నాడు. అప్పుడు సూరయ్యగారు కర్ర తీసుకొని కొట్టబోతే పారిపోయాడు. వాళ్ల ఎల్లక్కి దీపస్తంభం పట్టుకొని దిగిపోయాడు." ఆ దృశ్యం వూహించుకున్న నాకు ఒళ్లు జలదరించింది.

"సూరయ్య కొట్టడ మెందుకు ?"

"మరి వాళ్ల దొడ్లో తింటున్నాడు గదూ .... అందుకని" అన్నది.

ఏమీ తెలియని అజ్ఞానములో వున్నా స్వచ్ఛమైన మాటలు కురిపిస్తున్న పాప భుజంమీద చేయివేసి "నీ పేరేమిటి పాపా" అన్నాను.

"నా పేరా ! అమ్మేమో 'బుజ్జి' అని, 'బంగారం' అని పిలుస్తుంది. తాతయ్య, అమ్మమ్మ 'అమ్మలు' అని పిలుస్తారు. పెద్ద మామయ్యేమో 'బుల్లాం' అని పిలుస్తాడు. అందరు 'పాపా' అని పిలుస్తారు" అంది పాప.

"మరి మీ నాన్నో."

"మా నాన్న లేడుగా, చచ్చిపోయాడు" నిర్లిప్తంగా అంది పాప. నాకు మట్టుకు మనసులో కలుక్కుమంది. "ఎప్పుడు పోయాడు ?" ఈ వివరాలన్నీ నీ కెందుకు అన్నట్లు పెద్ద కళ్లను పూర్తిగా విప్పి నా వంక చూసింది. "ఏమో నాకు తెలీదు" అన్నది. యింతలో ఏదో జ్ఞాపకం వచ్చినట్లు అన్నది. "మరి సాయంత్రమే అమ్మ కళ్లు మూసుకు పడుకుంటే నేను కుంకం తీచుకువెళ్లి అమ్మ మొఖంమీద బొట్టు పెట్టాను. తరువాత అమ్మ లేచి 'బొట్టు పెట్టద్దని నీ కెన్నిమాట్లు చెప్పాను' అని పట్టుకో బోయింది. నేను చిక్కకుండా పరిగెత్తి 'సీతాం' గారింటో దాక్కున్నా" అని పకపకా నవ్వింది. నేనూ చిన్నగా నవ్వాను. ఉన్నట్టుండి "అరే ! నే నిచ్చిన కండె కాల్చలేదే మ్మామ్" అంది.

"నువ్వు మాట్లాడుతున్నావుగా" అని పాప విసిరి ఎచ్చి కండెను నిప్పుల్లో పడేసింది.

"అంరికే మాట్లాడనులే. తొందరగా కాల్చు." దానివంకే చూస్తూ కూచుంది. నేను మళ్లీ పిలిచాను. నిప్పుల వంక చూస్తూనే యిష్టం లేనట్లు "వూ" అన్నది. "మరి మీ మామయ్య గోల చేస్తుంటే మీ వాళ్లు కోప్పడరు ?" తల వూపింది. "కొత్తారు. నిన్న కొడితేను మామయ్య పారిపోయాడు. రమ్మంటే రాకుండా కాలవలో పడి చత్తాన్నాడు"

"కండె కాలింది పాపా" అన్న దామె తీసియిస్తూ.

"ఇంక బాగా కాల్చవూ" అన్నది ఎర్రగా కాలిన కండెను చూసి.

"ఎబ్బె, యింకా కాలితే మాడిపోతుందమ్మా. అట్లాగే బాగుంటుంది" అన్న దామె.

"అయితే సరే" అని దానిని ఒళ్లో పడేసుకుని రెండు చేతులతో నలిపి చల్లార్చుకొంది.

టాకీసులోంచి బెల్ వినిపించింది. పోలీసుల ధాటికి ఆగలేక వరసగా నడుస్తున్న జనం బెల్ వినబడటంతో ఆట మొదలు పెడుతున్నారని పరుగు తీసుకో నారంభించారు. మళ్లీ గుంపులో పోలీసుల బెల్టులు వీర విహారం చేసినై.

పాప వెళ్లటానికి లేచి కొన్ని గింజలు నోటితో కొరుక్కొని నములుతూ మెరుస్తున్న కళ్లను నలువైపు తిప్పుతూ ముందుకు ఆనందంగా పరుగెత్తింది.

పల్లెలవైపు, కాలవల వైపు కనిపించే ప్రకృతి సౌందర్యం, ఉద్యానవనాల్లో సొగసు, ఆకాశ హర్మ్యాలలో ఆనందం ఏమిటో గాని చిలక పలుకులు విరజిమ్మిన చిన్నారి పాప చిలిపి కళ్లలో చిలికిన కాంతులు, చలించని చిత్రమై మెదడులో నాటుకొన్నది.

వామోషికి స్థాన మిక్కలి ఒక కండెను కొని లేచి నిలబడ్డాను. నాలుగు గింజలు వలిచి తినబోయి చూచాను. సంతోషంగా పోతున్న పాప దగ్గిరికి ఒకతను గబగబా వచ్చి, కండెను వూడలాక్కొని పరుగెత్తాడు. పెద్దగా అరిచి ఏడ్వసాగింది పాప. ఎవరో 'దొంగ దొంగ పట్టుకోండి' అని కేక లేశారు. మరు క్షణంలో దొంగ అనే మాట కారుచిచ్చులా జనంలో వ్యాపించింది. డబ్బు దగ్గరున్నవాళ్లు జేబులు నొక్కి పట్టుకున్నారు. కొందరు పక్కనున్న టీ స్టాల్సులోకి పరుగెత్తారు. ముసలమ్మలు రాళ్లు రువ్వుతారనే భయంతో తమ పిల్లలను జాగ్రత్త చేసికొంటున్నారు. కొందరు హడావిడిగా తల గుడ్డలు బిగించి అటు ఇటూ పరిగెత్తారు. క్షణంలో ఆ ప్రాంతం అంతా అలజడితో ఉడికిపోయింది.

కొంతసేపటికి అతనిని పట్టుకొన్నారు. జుట్టు పట్టుకుని ఈడ్చుకొస్తున్నారు. అతను పెద్ద పెట్టున ఏడుస్తూ పారిపోవాలని వ్యర్థ ప్రయత్నం విపరీతంగా చేస్తున్నాడు. అతనికి సుమారు పాతికేళ్లుంటాయి. అతుకులు పడిన చొక్కా చినిగి మాసిపోయింది. తొడల వరకు ఉన్న నిక్కరు చీలికలై పీలికలు వేళ్లాడుతున్నై. కళ్లు లోతుకు పీక్కుపోయి తేజో విహీనంగా జాలికి స్థానమైనై.

"కొట్టండి, తన్నండి" అంటూ వీపుమీద, తలమీద, డొక్కలో అందిన చోటల్లా పిడికిళ్లతో పొడుస్తున్నారు. ఒక్కొక్క పోటుకు గిలగిల్లాడిపోతున్నాడు.

"ఏం దున్నపోతల్లే ఉన్నాడు దొంగతనం చేయకపోతే పని చేసికోలేడూ" అన్నా డొకాయన.

"అందులో చిన్నపిల్ల దగ్గిరా" అన్నది మరో కంఠం.

"ఇటువంటి పనులు చేయకుండా చితక పొడవండి" అన్న దొక కరుకు కంఠం.

"పాపం ఏడుస్తుంటే అట్లా కొట్టటం ఎందుకు, అర్ధనా కండె కోసమని ......" అంటున్న ఒకాయన వంక చురచురా చూశాడు మరొకాయన.

"మీకు తెలియదులెండి, యిటువంటి వాళ్లను వదలకూడదు" అన్నారు అనుభవజ్ఞుడల్లే.

వీళ్ల వాదోపవాదాల మధ్య వెలిశాడు ఒక బుర్ర మీసాల భయంకరాకారుడు. అందరినీ నెట్టుకుంటూ ముందర కొచ్చాడు.

"ఏం రా అబ్బీ! చిన్నపిల్లల దగ్గరరా నీ దొంగతనం" అన్నా డా మీసాల వ్యక్తి. వెంటనే అతని బండచేతి అయిదు వేళ్లు అతని చెంపమీద ఎర్రగా ముద్రించినై. అతనికి తెలివి తప్పింది.

"కాసిని నీళ్ళు పట్రండిరా" అన్నా డావ్యక్తి. ఒక గ్లాసులో సిద్ధమైన నీళ్లు అతనిమొహాన చల్లారు. అతను కళ్లు మెల్లిగా తెరిచాడు.

"ఇంకా ఎక్కడ దొంగిలించావు ? చెప్పు." అడిగా డా వ్యక్తి.

ఆ వేకిని పరిశీలనగా చూశాను. చాలా

దొరికిన దొంగ

లావుగా ఉన్నాడు. నల్లటి ముఖము, ఎఱ్ఱబారిన కళ్లు. కట్ బనియన్ తొడగటంవల్ల అతని ఛాతీ పొంగి ఉన్నది.

"చెప్పవేం?" ఆ వ్యక్తి కంఠం పిడుగులా పలికింది.

"ఎక్కడా చెయ్యలేదు" అని మళ్లీ ఏడుపు మొదలుపెట్టాడు

"అరె ఏడుస్తా వెందుకురా?" ఆ వ్యక్తి ముష్టిఘాతం అతని డొక్కలో తగిలింది. అతను మెలికలు తిరిగిపోయినాడు. అతన్ని లాక్కొచ్చి స్తంభానికి కట్టివేశారు.

"జేబులు వెతకండి." జనంలో ఎవరో అన్నారు. అతను వెతకనివ్వలేదు. తన సొమ్మును ఎవరో తింటానికి వస్తున్నట్లు జేబు నొక్కి పట్టుకున్నాడు.

"జేబు చూపించమంటే అట్టా గింజుకుంటా వేంటిరా" అని ఒకతను అతని జుట్టు పట్టుకొని స్తంభానికి గబగబా బాదాడు. అతని నోటి వెంట రక్తం వచ్చింది.

అంతసేపూ నిశ్చేష్టుడనై చూస్తున్న నా గుండెల్లో సమ్మెటలు గబగబ మోగినై. జనాన్ని తోసుకొంటూ ముందుకు వచ్చాను.

"ఎందుకయ్యా అలా కొడతారు. అతను దొంగనుకుంటే పోలీసుల కప్పజెప్పాలి కాని యిష్టం వచ్చినట్లు కొట్టడం మీ యిష్టమే అనుకొన్నారా" అన్నాను తీవ్రంగా.

"పెద్ద చెప్పొచ్చావు లేవయ్యా, స్టేషనులో పెడితే రేపు ప్రొద్దునకల్లా వదిలేస్తారు మెత్తగా దంచితేనే గాని మళ్లీ చెయ్యకుండా ఉండడు. ఇటువంటి దొంగలను వదలచ్చా ?" అన్నాడు మీసాల వ్యక్తి.

నాకు కోపం వచ్చింది. "ఆ అధికారం నీ కెవ రిచ్చారు ?"

"ఒకళ్లిచ్చే దేంటి తప్పుచేస్తే విరగ బొడవటమే"

"ఈమాత్రం దానికే అయితే జనంలో ఉన్న జేబుదొంగ లందరినీ ఏంచేస్తారు ?"

"వాళ్లు పట్టుబడితేనా నా యాళ్లని ఎముకల్లో సున్నం లేకుండా యిరగ్గొట్టనూ . అసలు యీడు మటుకు తక్కువ తిన్నాడూ, జేబు చూపించమంటే చూస్కో" అన్నాడు నేను ఉక్రోషం ఆపుకోలేక "అసలు నువ్వు దొంగవు కాదనెట్లా" అన్నాను అందరూ ఆశ్చర్యంగా చూశారు. ఆ క్షణంలో ఆ వ్యక్తి కళ్లల్లో కదిలిన కెంపులు చూసిన నేను భయంతో ఒక్క నిమిషం కంపించాను. మళ్లీ అందరి దృష్టి అతనిమీద పడింది. "ఈ సోదే కేం వచ్చె జేబులు వెదకండ్రా" అన్నా రెవరో. మొత్తాని కెట్లా గయితే యేం అతని జేబులోవి బయటికి లాగారు. ఒక పాత గుడ్డలో కనిపించిన పొట్లాన్ని విప్పారు. అందరూ ఆశ్చర్యపోయారు. తుప్పుబట్టి వంకర బోయిన మేకులు, అద్దం పెంకులు, గుండ్రటి గులక

రాళ్ళ, నున్నటి చిల్లపెంకులు, నాలు గయిదు బీడీ ముక్కలు, యిత్యాదు లన్నీ వెక్కిరిస్తున్నట్టు బయటపడ్డయ్. కొందరి ముఖాలు వెలవెలపోయినయ్.

"ఏం ! యిప్పుడైనా తెలిసిందా ? ఎంత గొప్ప దొంగని పట్టుకున్నారో ?" ఆ మీసాల వస్తాదుని ఆక్షేపిస్తూ గుంపులో నుంచి ఒకాయన అన్నాడు.

"అంతా దొంగవేషాలు. వాటిని చూసి పిచ్చివాడని వదలిపెడతారుగదాని ముందరే సిద్ధం చేసుకొన్నాడు. చూస్తారేం నలగ బొడవక. వెధవ వేషాలూ, వీడూను" అంటూ చెయ్యి చాపి అతని గూడమీద పొడిచాడు, వస్తాదు.

"బొడ్లోగాని ఎక్కడన్నా పర్సు లున్నయ్యేమో చూడండి" అని జనంలోంచి అన్నా రెవరో.

ఏడ్వటానికి కూడా శక్తి లేకపోవటంవల్ల అతని ఏడుపు ఆగిపోయింది. నోట్లోనుంచి, ముక్కులోంచి రక్తం కారుతూనే ఉన్నది. కళ్ళు మూసుకుపోతున్నయ్. 'ఇవాళ ఎట్లాగూ వీళ్ళ చేతులో చచ్చేట్టున్నాడు' అనిపించింది.

"ఏయ్ ! నీకు చాతనయితే స్టేషనులో వప్పగించు, లేకపోతే వదిలేసెయ్. అతన్ని కొట్టటానికి వీల్లేదు" అన్నాను.

"ను వ్వెవరవయ్యా ! తేపతేప పెద్ద దయుగలవాడల్లే వస్తావు. ఈ దొంగల సంగతి నీ కేం తెలుసు" అని వురిమాడు వస్తాదు. నేనేదో అందామనుకుంటూండగా జనంలోనుంచి 'పర్సు ... పర్సు ... దొంగ దొంగ' అంటూ గోల గోలగా అరుస్తున్నాడొకాయన. కళ్ళన్నీ ఆయన వైపు తిరిగినై. 'అయ్యో! డబ్బు !' అతను గాభరాగా చూస్తున్నాడు

'పట్టుకోండి' అనేవాళ్ళేగాని దొంగెవరో ఎవరికీ తెలియదు.

"ఎప్పుడు పోయిందండీ ?" అడిగా డొక యువకుడు.

"ఏమోనండి గుంపులోకి వచ్చేటప్పుడు గూడా ఉన్నది. ఇప్పుడు చూసుకుంటే లేదు. దుగ్గిరాల వెళ్ళాలి వెళ్ళటానికి కూడా ఛార్జీలు లేవు"

"ఎంత ఉండాలి"

"ముప్పయిఐదు రూపాయలు, ఛార్జీలు కూడా అందులోనే ఉన్నయ్."

ఎవరికి వారు ఏం చేయటానికి తోచక ఒకరి ముఖాలు ఒకరు చూసుకొంటున్నారు. 'అదిగో పోలీసు లొస్తున్నారు' అరిచా రెవరో. వస్తాదుతో సహా అందరూ అటు చూశారు. ఇద్దరు పోలీసులు లాఠీలు వూపుకుంటూ వస్తున్నారు.

ఇంతలో ఒక ముసలాయన ఒక పిల్లని ఎత్తుకొని వస్తున్నాడు. జనాన్ని తోసుకొంటూ లోపలికి వచ్చి పిల్లని కిందకి దించి పిచ్చివాడ్ని కౌగలించుకున్నాడు.

"ఇదేం ఖర్మరా నాయనా ! ఆఖరికి అందరి చేత దెబ్బలు తినాల్సిన గతి పట్టిందా ! ఇంటి పట్టున తిని పడుండక ఎందు కొచ్చిందిరా .... అయ్యయ్యో .... రక్తం గూడా వస్తున్నదే ...." అని గుండెలు బాదుకుంటూ పైగుడ్డతో తుడిచి జనంవంక చూశాడు. "ఏం నాయనలారా ! చల్లారిందా మీ కోపం. చంపేసేదాకా చల్లారదా. ఏం తప్పు చేశాడని. పిచ్చివా డనన్నా లేకుండా యిట్లా కొట్టారు .." ఆయన ఆవేశంగా అంటూంటే మధ్యలో "చిన్నపిల్ల చేతుల్లోది లాక్కెళ్ళవచ్చా" అన్నా డొకతను.

"అవును తాతయ్యా ! నేను కండె కొనుక్కొని తింటుంటే మామయ్య లాక్కొని పరుగెత్తాడు. నేను ఏడ్చాను. అప్పుడు వీళ్ళందరూ మామయ్యను పట్టుకొని కొత్తూంటే భయమేసి నీ దగ్గరికి వచ్చా" అన్నది పాప పిచ్చివాడి వంక జాలిగా చూస్తూ.

మొక్కజొన్న కండెతోను, బటానీ గింజలతోను సరిపెట్టుకొని దెబ్బలుతినే దొంగలుంటారా? ఆమాత్రం ఆలోచలన లేకపోయే యీ జనానికి అనుకున్నా.

"అవునమ్మా అది వాళ్ళ తప్పు కాదు వాళ్ళకు చాతైంది చేశారు. అసలు దొంగల్ని పట్టుకోటం చాత కావద్దూ" అన్నాడు ముసలాయన. కొందరు తలలు వాల్చేశారు. అప్పుడే అక్కడకు వచ్చిన పోలీసులు "ఎవరి డబ్బండీ పోయింది" అన్నారు. ఆ ఆసామీ ముందు కొచ్చాడు.

'గుంపులోవాళ్ళెవరైనా వెళ్ళారేమో' అని సందేహించా డొక పోలీసు. అందరితోపాటు నేనూ నాల్గు వైపులా చూశాను. ఈ రంగంలో శ్రీరంగ నీతులు చెప్పిన వస్తాదు ఎప్పుడు మాయమైనాడో ఎవరికీ తెలియదు. అందరూ నోళ్ళు తెరిచారు.

"విచారించకండి బాబుల్లారా ఎవరినైతే యేం తన్నటానికి. అసలు ఆకార్నాన్ని బట్టి దొంగని నిర్ణయించాలి" అన్నాడు ముసలాయన. ఆయన ఆవేదన గుర్తించి ఎవరూ మాట్లాడలేదు.

"రారా నాయనా ! నీ కర్మ యిట్లా ఉన్నప్పుడు ఒకరి ననేం లాభం. పద అమ్మడూ" అని ముసలాయన పాప నెత్తుకున్నాడు. శక్తిలేక పటుత్వం తప్పిపోయి కూలిపోతున్న పిచ్చివాడిని ఒక చేత్తో పట్టుకొని మెల్లిగా నడిపించుకొంటూ పోతున్నాడు.

"ఈ పిచ్చివాడా నీ మామయ్య బంగారుపాపా !" అనుకున్నాను. ★

ఒంటికంటి కామాక్షి —
(ప్రక్కింటి మంగమ్మతో)
నీకంటే నేనే ఎక్కువగాచూడ
గలను.

ప్ర. మంగమ్మ—అదెట్లా?

ఒం. కం. కామాక్షి నా
ముఖంలో ఒక కన్నే కను
పిస్తూంది; మరి నేనో నీముఖం
లో రెండు కళ్ళూ చూడ
గలను.

తిటవర్తి ప్రసాదరావ్ (హైద్రాబాద్)



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

8-3-61 బుధవారం మొదలు

14-3-61 మంగళవారం వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

నిదానంగా పనులు సాగే సమయం. పెద్ద మనుష్యులలో మీ మాటకు విలువ లభిస్తుంది. ఆడంబరంతో కూడిన పనులు చేస్తూ ఉంటారు. వృత్తిలో మనశ్శాంతి, ఆదాయము బాగుంటవి. ప్రయాణాలు చేయవలసి వస్తుంది. పెద్ద మొత్తాలుగా డబ్బు చేతికి రాగల అవకాశా లున్నవి. నూతన కార్యక్రమాలను గురించి ఇంతకుముందు ఏర్పడిన సందేహాలు తొలగిపోతవి. అకస్మాత్తుగా క్రొత్తవారితో పరిచయం లభిస్తుంది. బంధువుల కార్యభారం పైన వేసుకొనవలసిన అవసరం ఏర్పడుతుంది. కుటుంబంలో సుఖ సంతోషాలు లభిస్తవి. వారాంతంలో పిల్లలకు అనారోగ్యం చేయగల సూచన లున్నవి. ఎదురు చూస్తున్న వార్తలు సకాలంలో అందుతవి. 13, 14 లలో పనులయందు నిరుత్సాహము, జ్ఞాపకశక్తి తగ్గుదల.

*   *   *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

శుభ సంతోషాలతో కూడిన వాతావరణం కనిపిస్తుంది. మీ శక్తిసామర్థ్యాలకు తగినట్లు బంధుమిత్రుల ప్రోత్సాహం బాగుంటుంది. ధన వ్యయం మాత్రం అధికంగానే కనిపిస్తుంది. ఇతరుల వద్ద నుంచి రావలసిన ధనం సక్రమంగా వచ్చి మీ పనులు నిరాటంకంగా సాగుతవి. పుణ్య కార్యాలలో పాల్గొంటారు. వ్యవహార రంగంలో పరిష్కారాలు కుదిరి మనశ్శాంతి లభిస్తుంది. తీవ్రంగా ఏదో ఒకవిషయాన్ని గురించి యోచిస్తూ ఉంటారు. కాని, కొన్ని సందర్భాలలో ముఖ్యమైన పనులు మరచిపోవటం జరుగుతుంది. అధికారులతో పేచీలు వస్తవి. స్వంత వృత్తి ఉద్యోగాలలో సాటివారి ఆదరాభిమానాలు లభిస్తవి. హోదా బాగుంటుంది. డబ్బు అప్పుగా ఇచ్చి పుచ్చుకునే సందర్భాలలో నిష్ఠురాలు రాగల సమయం. 11, 12 తేదీలలో చురుకుగా జరిగే పనులకు ఆటంకాలు, వృధా ధనవ్యయం.

*   *   *

మిధునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

చెప్పిన మాటను నిలుపుకోలేక పోతామనేభయం తోస్తుంది. ఆదాయానికి మధ్య మధ్య ఆటంకాలు వస్తూ ఉంటవి. కోర్టు కచేరీలలో అనుకూలత కనిపిస్తుంది. ఇతరులతో కలసి ధర్మకార్యాలు చేయగలుగుతారు. తాత్కాలికంగా బంధువులతో విరోధం రాగల అవకాశా లున్నవి. చట్టా వ్యాపారం వంటి పనులలో ఆసక్తి పెరగగల అవకాశాలున్నవి. వారం రెండవ భాగంలో వృత్తికి సంబంధించిన అనుకూల వార్తలు వింటారు. రాజకీయాలలో మీ హోదా బాగుంటుంది. మిత్రుల ప్రోత్సాహంతో బాటు సహాయం కూడా లభిస్తుంది. సాధ్యమైనంత వరకు తక్కువ ఖర్చుతో పనులు సాధించుకొనటానికి ప్రయత్నించటం అవసరం. 8, 9 లలో కుటుంబంలో అశాంతి, తలవని తలంపుగా ఖర్చులు.

*   *   *

గ్రహస్థితి

మిధునంలో అంగారకుడు, సింహంలో రాహువు, మకరంలో గురు, శనులు, కుంభంలో సూర్య, బుధ, కేతువులు, మీన మేషాలలో శుక్రుడు, తులా వృశ్చిక ధనుర్మకరాలలో చంద్రుడు.

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

మీ స్నేహం కోరివచ్చే మనుష్యులను ఆలోచించి చేర్చుకొనవలసిన సమయం. సంబంధం లేని విషయాలలో అపవాదులు భరించవలసి వస్తుంది. కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగుండదు. మీ తొందరపాటువల్ల క్రొత్త బాధ్యతలను పైన వేసుకొనవలసి వస్తుంది. భాగస్థులతో చేరి చేయు పనులలో సంతృప్తికరమైన ఫలితం పొందగలుగుతారు. యంత్రాలు, వాహనాలు మొదలయునవి కొనే ప్రయత్నాలు సంపూర్తిగా నెరవేరవు. కాని, అనుకూల సూచనలు కనుపిస్తవి. మీ ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. సంఘంలో గౌరవం పొందగలుగుతారు. మీరు ఎదురుచూస్తున్న వార్తలు సకాలంలో అందవు. పుణ్యకార్యాలకు ఆటంకాలు వస్తవి. 11, 12 లలో తగాదాలు, మీ కార్యక్రమాలలో పొరపాట్లు, ఆందోళన.

*   *   *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఇంతకుముందు దారి కనుపించని వ్యవహారాలు ఈ సమయంలో క్రమంగా దారికి వస్తవి. యంత్రాలు, గృహములు కొనటానికి అనుకూలమైన కాలం. బంధువర్గంలో పలుకుబడి లభిస్తుంది. భాగస్థులతో ఏర్పడిన తగాదాలు క్రమంగా సర్దుకుంటవి. మీ మాట నేర్పుతో ఎదుటివారిని ఆకర్షించ గలుగుతారు. అయితే స్వల్ప విషయాలలో కూడా ధనవ్యయం అధికంగా ఉంటుంది. కుటుంబంలో చిన్న చిన్న కలతలు వస్తూ ఉంటవి. అశక్తులను నమ్మి ఆరంభించిన పనులు మధ్యలో మీ పైన వేసుకుని నిర్వహించవలసి వస్తుంది. మీ ఆడంబరాల నిమిత్తం అప్పు చేయవలసి రావచ్చు. మాటలతోనే మీ మనస్సుకు నొప్పి కలిగించే మనుష్యులు తటస్థ పడతారు. 11, 12 తేదీలలో అధిక సంచారం, అసంతృప్తికరమైన ఫలం, కలహ ప్రసంగాలు.

*   *   *

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1 2 పా)

ధన కుటుంబ విషయాలలో ఉత్సాహకరమైన సూచనలు కనుపిస్తవి. అనుకున్న పనులు సకాలంలో చేయగలుగుతారు. స్నేహితులకు అప్పుగా యిచ్చిన డబ్బును తెచ్చుకొనటానికి శ్రమ పడవలసి వస్తుంది. ఒక రిద్దరు స్నేహితులు తమవల్ల జరిగిన లోపాలను మీ నెత్తికి రుద్దటానికి చూస్తారు. మీ ఆరోగ్యం అసంతృప్తిగా తోస్తుంది. వ్యవహార విషయాలలో చిక్కులు రాగలవనే ఆందోళన మాత్రం తోస్తుంది కాని, ప్రత్యక్షంగా పరిస్థితులు ఎంతమాత్రం విషమించవు దూర ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఆదాయం బాగుంటుంది. శుభ, పుణ్య కార్యాలు సంతృప్తికరంగా నిర్వహించ గలుగుతారు. విలాస వినోద

వస్తువుల నిమిత్తం ఖర్చులు పెరగగల సమయం. 13, 14 లలో సంఘంలో గౌరవం, అధికారుల వల్ల కార్యసిద్ధి.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

మిమ్మలను అనుసరించుకొని ఉండే మనుష్యులు కూడా కొన్ని సందర్భాలలో ఎదురు తిరగగల అవకాశా లున్నవి. మీ ఆరోగ్య స్థితి ఇంతకు ముందు కన్నా బాగుంటుంది. వృత్తి ఉద్యోగాలలో కొత్త విషయాలు తెలుసుకో గలుగుతారు. స్వంత మనుష్యులతో వచ్చే అభిప్రాయ భేదాలవల్ల మనశ్శాంతి లోపిస్తుంది. ఇంతకుముందు కన్నా ఆదాయం బాగుంటుంది. కాని, మిమ్మలను సహాయం కోరి బాధించే మనుష్యులు అధికం కాగల సూచన లున్నవి. వారం రెండవ భాగంలో పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. శుభ కార్య సందర్భాలలో పాల్గొనవలసి వస్తుంది. కాని, ఉత్సాహంతో ఉండలేక పోతారు. దుబారా ఖర్చులు, 11, 12 ధనలాభం, వస్త్రాలు, ఆభరణాలు మొదలయినవి కొనే సూచనలు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

వృత్తి వ్యాపారాలలో తలవని తలంపుగా మంచి అవకాశాలు రాగల అవకాశా లున్నవి. అయితే బంధువులు కాని, స్నేహితులు కాని ఈ సమయంలో బుద్ధిపూర్వకంగా సహాయం చేస్తారని అనుకోవద్దు. శ్రమ అధికంగా తోస్తున్నా స్వల్ప ఫలితంతో సంతృప్తిపడి శక్తికి తగినట్లు పనులు సాగించుకొనటం మంచిది. ఒకటి, రెండు సందర్భాలలో నిష్కర్షగా మాట్లాడి విరోధం తెచ్చుకుంటారు. దూరస్థలం నుంచి ధనలాభ యోగం ఉన్నది. ప్రయాణాలలో వాహనాలు ఉపయోగించటం, యంత్ర సంబంధమైన కార్యాలు, ఆయుధాలకు సంబంధించిన పనులలో జాగ్రత్తగా వుండటం అవసరం. 13, 14 లలో నీచులతో పొత్తు, కష్ట వార్తలు వింటారు., చోర భయం.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

విరోధులు మీతో పోటీ చేస్తున్నా, దైవికంగా మీ శక్తి సామర్థ్యాలు బాగుండటం వల్ల వృత్తిలో పై వారి ఆదరాభిమానాలను పొందగలుగుతారు. కోర్టు కచేరీలలో మీదే పై చేయి అని అనిపించుకో గలుగుతారు. ఓర్పుతో ఇతరుల పనులను నెరవేర్చి సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పొందగలుగుతారు. కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగుండక పోవటంవల్ల మీ పనులకు తాత్కాలికంగా అంతరాయం కనిపిస్తున్నా, పట్టుదలతో ముందుకు పోగలుగుతారు. అకస్మాత్తుగా ధనప్రాప్తి యోగం ఉన్నది. ఈ సమయంలో సాధ్యమైనంత మితంగా మాట్లాడుతూ, ఎదటివారికి సందేహం కలుగకుండా చూచుకొనటం మంచిది. ఇతరుల మెప్పుదల కోసం ధనవ్యయం పెంచుకొని బాధపడతారు. 8, 9 లలో కష్ట వార్తలు, ధనప్రాప్తి, దేహశ్రమ.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

మనశ్శాంతి, ధైర్యము బాగుంటవి. వృత్తిలో ఇంతకుముందు కనుపిస్తున్న మాంద్యము, నిరుత్సాహము తొలగిపోతవి. ప్రయాణాలు నిరాటంకంగా చేయగలుగుతారు. మిమ్మలను వ్యతిరేకిస్తున్న వారే మీ దారికి రావటం జరుగుతుంది. మీకు ఉత్సాహాన్ని రేకెత్తించి సాహస కార్యాలకు దింపే మనుష్యులు వుంటారు. జాగ్రత్తగా ఉండండి. కుటుంబంలోని వారి ఆరోగ్యం చాలవరకు మేలుగా ఉంటుంది. ఈ సమయంలో జరిగే ఖర్చులకు లోపం లేకుండా ఆదాయం లభిస్తుంది. ప్రస్తుతం విశ్రాంతి లేకుండా కార్యభారం కనుపిస్తు ఉంటుంది. పెద్ద మనుష్యులకు చెప్పిన మాటను సకాలంలో జరుపుకొనలేక ఇబ్బంది పడవలసి వస్తుంది. 13, 14 లలో వృత్తికి సంబంధించిన శుభ వార్తలు తెలుస్తవి. పెద్ద మనుష్యులతో అభిప్రాయ భేదాలు.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

మీరు అనుకున్నంత సులభంగా ఏ పనీ జరుగదు. అనుభవంలోకి వస్తే గాని, నిజానిజాలు తెలుసుకోలేకపోతారు. అంతస్థ తెలుసుకోకుండా స్నేహం చేయుటం మంచిదికాదు. ధన సంబంధమైన చిక్కులు తీరిపోతవి. కాని, ఆత్మీయులు మీతో కపటధోరణిలో ప్రవర్తించటంవల్ల విసుగుదల, విరక్తి తోస్తవి. వృత్తిలో తలవని తలంపుగా ముందు ముందు అనుకూలించగల సూచనలు కనుపించగలవు. "యధార్థవాదీ బంధు విరోధి" అనే సామెత మీ విషయంలో సరిపోతుంది. సంఘ కార్యాలలో పాల్గొనవలసి వస్తుంది. 13, 14 తేదులలో గౌరవ ప్రాప్తి, కార్యసిద్ధి, అధికారుల ఆదరణము.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రేవతి)

విడువకుండా మీ కృషి చేస్తూ ఉంటారు. అందువల్ల ఎదుటివారికి మీ మీద తప్పులు వెదకటానికి అవకాశం లేకుండా పోతుంది. దూరపు బంధువుల వద్ద నుంచి అనుకూల వార్తలు తెలుస్తవి. మిత్ర వర్గంలో మీయందు మంచి అభిప్రాయం కనిపిస్తుంది. కుటుంబ విషయాలలో అనుకూల వాతావరణం ఏర్పడి మీ ప్రయత్నాలకు ప్రోత్సాహం లభిస్తుంది. మీ ఆరోగ్యాన్ని గురించి జాగ్రత్తగా ఉండండి. దాదాపుగా అనేక సందర్భాలలో మీ ఆలోచనలకు, అనుమానాలకు సరియైన సమాధానం లభిస్తుంది. ఇతరుల వద్ద నుంచి రావలసిన ధనం గాని, విలువగల వస్తువులు గాని సక్రమంగా చేరుతవి. అయితే కొంత నిదానం అవుతుంది. 11, 12 గౌరవ ప్రాప్తి, అకస్మాత్తుగా ఉద్రేకం కలుగుతుంది. ★

ఈ వారము ధరలు

బంగారు ధర వారం మొదటి భాగంలో తగ్గి 11 నుంచి పెరుగుతుంది. వెండి ధర కొద్దిగా పెరుగుతుంది.

పసుపు ధర మందీ వస్తుంది. ప్రత్తి ధరలో పెరుగుదల వస్తుంది. వారాంతంలో మందీ. నూలు ధర పెరుగుతుంది.

వేరుశనగ పప్పు ధర నిలకడగా ఉంటుంది. నూనె ధరలో తగ్గుదల వస్తుంది. మావుల నూనె ధర కూడా తగ్గే సూచన లున్నవి. బెల్లం ధర వారాంతంలో పెరగగల అవకాశా లున్నవి.

మినుముల ధరలో కొద్ది మందీ వస్తుంది. పెసలకు బాగా మందీ రావచ్చు. మిర్చి ధరలో ప్రస్తుతం తగ్గి ముందు ముందు బాగా పెరుగుతుంది.



చిత్ర కొరకు:— వి. సుబ్రహ్మణ్యం (కర్నూలు)



జూల్స్ వెర్న్ నవల

80 రోజులలో భూప్రదక్షిణం

"రంగూన్" కూడా, 'మంగోలియా' అధిపతులు పెనిన్సులర్ అండ్ ఓరియంటల్ కంపెనీ వారికి చెందినదే. దానికన్న యిది కొద్దిగా చిన్నది. చైనా, జపాన్ సముద్రాలలో ప్రయాణాలకు దీనిని తిప్పుతున్నారు. 1770 టన్నుల ఓడ, 400 అశ్వశక్తి. మంగోలియా అంత వేగంగానూ పోయినా, అందులో సుఖం ఇందులో లేదు. అయూదాకు, ఫాగ్ చేదామనుకున్నన్ని సదుపాయాలు ఇందులో జతపడలేదు. ప్రయాణం 3500 మైళ్ళు గదా అని సర్ది చెప్పుకున్నాడు. ఆ అమ్మాయి కూడా సర్దుకుపోయే తరహాలోనే ఉంది తప్ప పేచీలు పెట్టి వంకలెన్నే విధంగా లేదు.

ప్రయాణం ఆరంభమైన మొదటి నాలుగైదు రోజులలో అయూదాతో ఫిలియాస్‌ఫాగ్‌కు బాగా పరిచయం అయింది. కలుసుకున్నప్పుడల్లా ఆమె వెయ్యివిధాల తన కృతజ్ఞత వెల్లడించి, అతని ఋణం తీర్చుకోలేనని చెప్పేది. ఫాగ్ ఆమె ప్రసంగాన్ని తనను కాదన్నట్టు వినేవాడు. విన్నట్టు నటించేవాడు. సానుభూతి గాని, మరే విధమైన భావోద్వేగం గాని అతని మాటలో, తీరులో బయట పడనిచ్చేవాడు కాదు. ఆమెకు ఏ లోటూ లేకుండా శ్రద్ధగా కనిపెట్టి చూసేవాడు. వేళపట్టున వచ్చి—మాట్లాడడానికి కాకపోయినా, ఆమె మాట్లాడగా వినడానికయినా, పలకరించేవాడు. మర్యాద, మన్నన చూపదలచుకునేవాడు. పాటించేవన్నీ తు. చ. తప్పకుండా పాటించేవాడు. ప్రత్యేకంగా ఈ కార్యక్రమం నెరవేర్చడం లక్ష్యంగా రూపొందించిన మరమనిషిలా మెలిగేవాడు ఫాగ్. అతని వరస చూసి, అయూదాకు ఏమనుకోవాలో కూడా పాలుపోలేదు మొదట. ఇదెక్కడి మనిషనిపించింది.

అదెక్కడి మనిషో, అతని సంగతేమిటో పాస్పర్టూ ఆమెకు నెమ్మదిగా తెలియజెప్పాడు. ఈరోజున యజమాని భూప్రదక్షిణం చేయడానికి కారణమైన పందెంగురించిన కథ అంతా వివరించాడు. అయూదా నవ్వింది. ఆయన తప్పక విజయం సాధిస్తాడన్నట్టు నవ్వింది. అతను తన ప్రాణానికి ప్రాణం ఒడ్డి కాపాడాడు. అందువల్ల ఓడిపోవడానికి వీల్లేదు.

తన సంగతి వచ్చినప్పుడు, పార్సీ మావటీడు ద్వారా ఫాగ్ విన్నదంతా నిజమేనని ధ్రువపరిచింది

అనువాదం:

ఎస్. పార్థసారథి

అయూదా. ఈ దేశీయులలో ప్రథమశ్రేణికి చెందిన జాతి తనది అని చెప్పుకుంది. పార్సీలు పత్తి వ్యాపారంలో ఘటికులు. కోటీశ్వరులైన వాళ్ళున్నారు ఆ కోవకు చెందినవాడే సర్ జేవ్సుజిజీభాయ్. బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు సర్ బిరుదు నిచ్చి అగ్రశ్రేణిస్థాన మిచ్చి సత్కరించింది. బొంబాయిలో ఉన్న ఈ కోటీశ్వరుడికి, బంధుకోటిలో అయూదా ఒకర్తె. ఇప్పుడు హాంగ్‌కాంగ్ వెళ్ళాక తలదాచుకోవా లనుకుంటూన్నది ఆయన బంధువు ఒకరి యింటనే.


ఆయన తప్పకుండా ఆశ్రయం ఇచ్చి ఆదుకుంటాడా అంటే, అయూదా గట్టిగా అవునని చెప్పలేక పోయింది. కాకపోయినా ఫరవాలేదన్నాడు ఫాగ్. అందుగురించి బెంగపడవద్దనీ ఆమె వసతికి అంతా లెక్క ప్రకారంగా లెక్కలు ఏర్పాటు అయిపోతుందనీ ధైర్యం చెప్పాడు.

లెక్కలాటి ఈ మరమనిషి నోట వచ్చిన మాటలోని ఆ భయంకరవిశేషణమునకు అయూదా బాధపడిఉంటుందా అంటే ఏమీ చెప్పలేము. కాని ఆమె విశాలనయనాలను విప్పార్చి, కృతజ్ఞతతో చూసింది. అవి హిమాలయాలలోని పుణ్యసరోవరాలలా నిర్మలంగా ఉన్నాయి. కాని తొణుకూ, బెణుకూ ఆవేగం ఈవేగం కాని ఫాగ్ వాలకం చూడగా, ఆ నిర్మల తటాకాలలోకి దూకే సూచనలు ఏ కోశానా కనబడలేదు. అత నలాటివాడు కాడు.

ప్రయాణంలో ప్రథమ పాదం సాఫీగా, చక్కగా సాగిపోయింది బంగాళాఖాతం దిగువ భాగమంతా ఒడుదుడుకులు పెట్టకుండా అనుకూల వాతావరణంలో గడిచిపోయింది. కొద్ది రోజులలోనే అండమాన్ దీవులు తగిలాయి. రంగూన్ అక్కడెక్కడా ఆగలేదు. 2400 అడుగుల ఎత్తున మనోహరంగా నిలబడిన శాడిల్‌పీక్ పర్వతాన్నిబట్టి ముఖ్య ద్వీపాన్ని నావికులు గుర్తుపట్టారు ఎక్కడా ఆగకపోయినా, కోస్తాకు బాగా దగ్గరగా వెళ్ళారు. అక్కడి ఆటవికులు పాపువాన్‌లు ఎవరూ ఓడను చూసి ఒడ్డుకు రాలేదు. వాళ్ళు పరమ అనాగరకులు కావచ్చు గాని, నరభక్షకులు కారు. అన్యాయంగా వాళ్లకి ఆ అపనిందను అంటగట్టడం జరిగింది

ఓడ ఎక్కడా ఆగకుండా ఆ ద్వీపావళిని దాటి మలకా దీవుల వేపు సాగింది. అక్కడ నుండి చీనా సముద్రంలో ప్రవేశిస్తుంది.

ఎక్కడో కుదురుగా పడుండవలసినా అనుకో



పాస్పార్టు

జరిగిన కథ

80 రోజులలో భూప్రదక్షిణం సాధ్యమని 20 వేల పౌను పందెం వేసి సేవకుడు పాస్పార్టుతో బయలుదేరు తాడు ఫిలియాస్ ఫాంగ్ బాంకుదొంగ ఫాగ్ దొరికాడని, అరెస్టుకు బొంబాయికి వారంటు పంపమనీ లండన్‌కు టెలిగ్రామ్ పంపి, ఫాగ్ వెంట సూయజునుంచి బొంబాయికి చేర తాడు డిటెక్టివ్ ఫిక్స్ కాని వారంటు చేరలేదు బొంబాయినుంచి కలకత్తాకు రైలుబండిలో ప్రయాణం అవుతాడు ఫాగ్ రోథాల్ వద్ద బండి ఆగిపోగా గత్యంతరం లేక ఏనుగునొని అలహాబాదు వెళ్ళుతారు దారిలో బల వంతంగా సహగమనానికి పోతూఉన్న అయూదాను రక్షించి ఆమెతో కల కత్తా చేరుకొంటాడు ఫాగ్ అక్కడ వారిని నిలపడానికి ఫిక్స్ చేసిన యత్నం విఫలమైంది ఫాగ్ ప్రభృతులు 'రంగూన్' ఓడలో పయనం ప్రారం భించారు.

కుండా — దురదృష్టవశాత్తు ఈ భూప్రదక్షిణ యాత్రలోకి జారిపడి తిరుగుతున్న డిటెక్టివ్ ఫిక్స్ ఈ ఓడలోనె వో మూల ఉన్నాడు అత గాడు ఏం చేస్తున్నట్టు ? అరెస్టు వారెంటు వస్తే గిస్తే హాంకాంగ్‌కు పంపించమని కల కత్తాలో వారికి పురమాయించి, ఫాగ్ వెంటబడి పాస్పార్టు కంట బడకుండా ఓడ ఎక్కాడు ఫిక్స్ అడంగి చేరేవరకూ కనబడకుండా ఓ మూల అణగుపడి ఉండాలనే అతని వ్యూహ పాస్పార్టు తనను చూస్తే, సంజాయిషీ చెప్పి అతనికి అను మానం కలుగకుండా చూడడం చాల కష్టం ఫిక్స్‌కి ఇష్టం లేకపోయినా పరిస్థితులు పాస్పా ర్టుతో అతనికి భేటీ ఏర్పాటు చేశాయి వాటి ప్రకారం యిది

ఫాగ్ ఎక్కడి కక్కడ చెయిదాటి పోగాపోగా, చివరికి డిటెక్టివ్ ఫిక్స్ ఆశలన్నీ ఒక్కచోట గూడు కట్టుకొన్నాయి అది హాంకాంగ్ అక్కడే ఫాగ్‌ని అరెస్టు చెయ్యాలి సింగపూర్ ఒకటి మధ్యలో ఉంది గాని, ఓడ అక్కడ ఆట్టేసేపు ఆగదు అక్కడ ఇందుకు వసతి వ్యవధి చాలవు అందు వల్ల కధకి పతాక ఘట్టం హాంకాంగే అక్కడే పట్టుకోవాలి. అది తప్పితే ఫాగ్ ఇంక ఎక్కడా ఎన్నటికీ దొరకడు

హాంకాంగ్ ఇంకా ఇంగ్లీషు హయాములోదే దానికి అదే ఆఖరు మజిలీ ఆ తరువాత, ముద్దాయి చైనా, జపాన్ వెళ్లిపోతాడు అవి దాటితే, ఆనక అమెరికా ఇతనికి తప్పకుండా ఆశ్రయం ఇస్తుంది ఇంగ్లీషువాడి పొలిమేర దాటి అవతలపడితే మామూలు అరెస్టు వారెంట్లు చాలవు పరాయి దేశంలో పట్టుకుందుకు ప్రత్యేక అనుమతిపత్రాలు —ఎక్స్‌ట్రాడిషన్ ఆర్డర్లు—కావాలి అదంతా బోలెడు తతంగం అది తెమిలేదాకా ఫాగ్ గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోడు — అలాటి అలవాటున్నా ఇట్టే ఎగిరిపోతాడు ఆనక ఇక ఎంత చేసినా లాభంలేదు మళ్లీ పట్టుకోవడం అనేది పూర్తిగా అసాధ్యం కాకపోయినా, కష్టసాధ్యం అవుతుంది

డిటెక్టివ్ ఫిక్స్ పొద్దస్తమానం తన కాబిన్‌లో కూర్చొని ఈ సాధకబాధకా లన్నీ ఒకటికి పదిసార్లు తర్కించుకున్నాడు పట్టుకుంటే—వేళకి వారెంటు అందితే హాంకాంగ్‌లో పట్టుకోవాలి లేదా, వారంటు వచ్చేదాకా ఏదో విధంగా హాంకాంగ్ నుంచి ఫాగ్ కదలకుండా కట్టుదిట్టం చెయ్యాలి ప్రయాణం ఆలస్యం అయేటట్టు చూడాలి ఇది బొంబాయిలో తనవల్ల కాలేదు కలకత్తాలోనూ [illegible]

అదే కథ జరిగితే తన పేరు ప్రతిష్టలు నాశనం అయిపోతాయి. ఏది ఏమైనా సరే దొంగని హాంగ్ కాంగ్‌లో ఆపుజేసితీరాలి. కాని ఎలా?

ఫిక్స్ పరిపరి విధాలా ఆలోచించాడు. చివరకి, ఫాగ్ నౌకరు పాస్పర్ట్యూకు అసలు కథంతా 'చెప్పెయ్యాలని తీర్మానించుకున్నాడు. తన యజమాని సంగతి వీడికి ఏమీ తెలిసిఉండదు. అతనికి ఇతను తోడుదొంగ కాడు. అందువల్ల సంగతి చెబితే, పాస్పర్ట్యూ భయపడిపోతాడు. తనతో చేతులు కలుపుతాడు. ఫాగ్‌ని ఆపడంలో వాడిని వాడుకోవచ్చు. కాని ఈ ఉపాయం, గత్యంతరం లేకపోతేనే తప్ప ప్రయోగించకూడదు. పాస్పర్ట్యూ అంతా విన్నాక ఎదురు తిరిగి తన సంగతి యజమాని చెవిలో వూదితే కథంతా అడ్డం తిరిగిపోతుంది.

డిటెక్టివ్ ఫిక్స్‌కు ఇంకో కొత్త సమస్య పట్టుకు వేధిస్తోంది. ఫిలియస్‌ఫాగ్ కూడా ఉన్న ఆడపడుచు ఎవరో తెలియలేదు. ఆమె ఉనికి మరి కొన్ని కొత్త చిక్కులు తెచ్చిపెట్టింది.

ఆమె ఎవరో ? ఇతనికి ఎలా తటస్థపడిందో ? ఎలా పడినా, అదేదో బొంబాయి, కలకత్తాల మధ్య ప్రయాణంలోనే జరిగిఉండాలి. ఎక్కడ అయివుంటుంది ? ఆ అమ్మాయి అనుకోకుండా కలిసి వచ్చిందా ? లేకపోతే ఒకవేళ ఈ చక్కని చుక్కని కలుసుకోవడం కోసమే అతను ఆ దేశం ఆ మూల నుంచి ఈ మూలకి యాత్ర చేశాడా ? ... ఆమె చాలా అందంగా ఉందనడానికి సందేహమేమీ లేదు. డిటెక్టివ్ ఫిక్స్, ఆమెను కలకత్తా కోర్టులో చూసినప్పుడే ఆ మాట అనుకున్నాడు.

కొంపదీసి ఇతగాడు ఆ పిల్లని లేవదీసుకు పోవడం లేదుగదా ? ఏమో. ఆ మాట నిజమే నిజమేమిటి ? అదే అయిఉంటుంది

ఈ వూహా కలగగానే, ఫిక్స్ కిది బాగా నచ్చింది. బుర్రలో గాఢంగా నాటుకొంది. ఇది నిజమైతే అతనికి చాలా మంచిది. ఫాగ్‌ని పట్టుకుందుకు మరో అద్భుతమైన అవకాశం. ఆ పిల్లకి పెళ్లి అయివుండవచ్చు. కాకపోయి ఉండవచ్చు. అది వేరే సంగతి. ఆమె నితడు ఎత్తుకుపోతున్నాడు. ఇది నిజం. ఈ ఆరోపణ గనక తగిలిస్తే, ఇక తప్పించుకోలేడు. ఈసారి జామీను కట్టి పారిపోవడానికి వీలు ఉండదు.

తను చాలా జాగ్రత్తగా ఉండాలి. చురుగ్గా పని చేయాలి. ఈ ఫాగ్ అసాధ్యుడు. ఈ ఓడ హాంకాంగ్‌లో ఆగీ ఆగకుండానే అవతలికి దూకి ఇంకోదాంట్లో ఎక్కిపోతాడు. తను ఫిర్యాదులు గట్రా చేసి వచ్చేసరికి ఇట్టే ఎగిరి చక్కాపోతాడు. అందువల్ల ఈ ఓడ హాంకాంగ్ చేరేలోగానే ఈ వైనంగురించి రేవుకు కబురందజేసి అక్కడి అధికారులను హెచ్చరించాలి ఈ పని, ఆ ఓడ సింగపూర్‌లో ఆగినపుడు చేస్తేసరి అక్కడి నుంచి హాంకాంగ్‌కు టెలిగ్రాఫ్ సౌకర్యం ఉంది.

ఈ కార్యక్రమం ఆరంభించేలోపల ముందొకసారి పాస్పర్ట్యూను కదలేసి సంగతి రాబట్టుకోవడం మంచిది. వా డసలే వాగుడుకాయ. కదిలిస్తే చాలు కథంతా చెప్పుకుపోతాడు. అజ్ఞాతవాసం విరమించి పాస్పర్ట్యూ ఎదటపడి పని ఆరం

భించాలని నిశ్చయించుకున్నాడు ఫిక్స్. ఆ నాళ అక్టోబరు 30. మర్నాడే 'రంగూన్' సింగపూర్‌లో లంగరు వేస్తుంది.

డాక్టర్ కన్న ఎక్కువ తెలుసా?

రెండవ ప్రపంచయుద్ధం జోరుగా సాగుతున్న రోజులు అవి. ఒకానొక చోట చాలా మంది గాయపడ్డారు. కొందరు మృతిచెందారు.

మిలిటరీ డాక్టరు అందరినీ స్వయంగా పరీక్షించి వారిని ఆస్పత్రికి తీసుకువెళ్లేది, లేక స్మశానానికి తీసుకొని పోయేది తెలియ చేస్తూ వారి వారి జేబులకు చీటీలు గుచ్చుతున్నాడు.

ఒకానొక సిపాయికి పొరపాటున "స్మశానానికి" అన్న చీటి తగిలించాడు డాక్టరు.

అతనిని ఆంబులెన్స్‌లో వేసి తీసుకుపోతూ ఉన్నారు. ఆ సిపాయి మూలుగుతూ "బాబోయ్! నేను బ్రతికే ఉన్నానురా" అని గోల పెట్టాడు.

వాళ్ళు వినిపించుకోక "ఛీ, నోర్మూయ్. నీకు డాక్టరు కన్నా ఎక్కువ తెలుసా" అని డాక్టరు తగిలించిన చీటీ చూపారు.

—బి. రత్నవేణి (గుంటూరు)

ఆ రోజునే ఫిక్స్ ఓడ డెక్ మీదకు వచ్చి పాస్పర్ట్యూ కోసం వెదికాడు. అతను కనబడగానే, ఎదురువెళ్లి ఏమీ ఎరగనట్టు అప్పుడే చూసినట్టు బోలెడు ఆశ్చర్యం ప్రకటించాడు.

"హారి ! నువ్వా ! రంగూన్ మీద !" అన్నాడు.

"హారి ! మీరా ! ఇక్కడ !" అంటూ పాస్పర్ట్యూ ఆశ్చర్యపోయాడు. మంగోలియా మీది మిత్రుడు కనబడడంతో అతనికి ఆనందం కూడా కలిగింది.

"బొంబాయిలో మనం విడిపోయాం గదండి. మళ్లీ హాంకాంగ్ యాత్రలో కలుసుకోడం అద్భుతం కాదూ. మీరూ ప్రపంచయాత్ర చేస్తున్నారా ?"

"అబ్బెబ్బే. లేదు. నేను హాంకాంగ్‌లో నాలుగు రోజులు ఆగబోతున్నాను" అన్నాడు ఫిక్స్.

"చిత్రంగా ఉందే? మరి మీరు ఈ ఓడ మీదే ఉంటే కలకత్తా నుంచి ఇందాకా ఎక్కడా కనబడనే లేదే !"

"మరే. జబ్బుచేసింది. ఓడ ప్రయాణం కదూ. తల తిప్పు. హిందూమహా సముద్రంమీద యాత్రలా లేదు ఈ బంగాళాఖాతం ప్రయాణం. వూ. మీ యజమాని ఫిలియస్‌ఫాగ్ బాగున్నారా ?"

"నిక్షేపంలా ఉన్నాడు. ఆయన డైరీలా వేళ తప్పక తిని కూర్చుంటున్నాడు యథాప్రకారం. అవును గాని మీకు తెలుసా—మా కూడా ఇప్పుడో చక్కటి ఆడపడుచు వస్తోంది తెలుసా ?" అన్నాడు పాస్పర్ట్యూ.

"పడుచుపిల్లా !" అన్నాడు ఫిక్స్ కొత్తగా ఆశ్చర్యపోయి ఏమీ అర్థం కానట్టు చూస్తూ.

తక్షణం పాస్పర్ట్యూ, తన మిత్రుడికి జరిగిన కథ యావత్తూ పూసగుచ్చినట్టు చెప్పేశాడు. బొంబాయి దేవళంలో సంఘటన, రెండువేల పౌండ్లు పోసి ఏనుగును కొనడం, సతీ సహగమనోదంతం, అయూదాపహరణం, కలకత్తా కోర్టు, జామీనుమీద పరార్థీ వగైరాలను ప్రకరణాల వారీగా వివరించాడు. కలకత్తా కోర్టునుంచి కథ అంతా తెలిసినా, బొత్తిగా ఏదీ తెలియనట్టే ఎక్కడికక్కడ ఆశ్చర్యపోతూ హాహా కారాలు చేస్తూ అంతా విన్నాడు డిటెక్టివ్ ఫిక్స్ ఇంత శ్రద్ధగా వింటున్నాడు గదా అని ఉప్పొంగిపోయి పాస్పర్ట్యూ ఎక్కడా ఏదీ దాచకుండా చెప్పుకుపోయాడు.

"అయితే యీవిడని యూరప్ తీసుకుపోతా డన్నమాట మీ యజమాని" అన్నాడు ఫిక్స్.

"అబ్బెబ్బే. అదేం కాదు. హాంకాంగ్‌లో ఆపిల్ల బంధువు లున్నారు. బాగా డబ్బున్నవాళ్లు. వాళ్లకి ఒప్పజెప్పి పోతాం" అన్నాడు పాస్పర్ట్యూ.

ఫిక్స్‌కి ప్రాణం ఉసూరు మంది. ఇలా అయితే తను చేసేదేం లేదు.

"సరే. కాస్త జిన్ పుచ్చుకోండి" అన్నాడు.

"ఎంతమాట. తప్పకుండా పుచ్చుకుందాం. మీరు మళ్లీ యిలా అనుకోకుండా కనబడినందుకు అంతమాత్రం కూడా చెయ్యకపోతే ఎలా ?" అన్నాడు పాస్పర్ట్యూ ఉత్సాహంగా.

(ఇంకా ఉంది) ★



మనము మన దేహస్థితి

చిగుళ్ళ రంగుల్లో మార్పులు

సాధారణంగా చిగుళ్ళు ఎర్రగా ఉంటవి. ఆ ఎరుపు లేత గులాబీ ఎరుపు కావచ్చును. పండు దానిమ్మ గింజలలో ఎరుపు కావచ్చును. ఈ ఎర్రనిరంగుమీద మరియింకే రంగు కనిపించదు. కాని కొందరిలో జన్మతః పళ్ళు నలుపు తిరిగిన బూడిద రంగులో ఉంటవి. ఇటువంటి వారిలోనే పళ్ళు, ముదురు గోధుమ రంగులోనూ, పచ్చ రంగులోనూ ఉంటవి. ఇవి వ్యాధి లక్షణములుకావు. పచ్చని దేహచ్ఛాయ గలవారిలోనూ, పాశ్చాత్యులలోనూ ఈ విధంగా ఉండడం చాలా అరుదు. కాని వర్ణ జాతులలో, మరీ నల్లని వారిలో ఈ రంగు చిగుళ్ళ, పళ్ళ అక్కడక్కడ కనిపిస్తూ ఉంటవి. కొందరిలో మధ్యలో పళ్ళు గోధుమ రంగు పొందుతవి. అది వ్యాధి లక్షణం. అప్పుడు వెంటనే వైద్య సహాయం పొందడం అవసరం.

చిగుళ్లలో రంగులు రక రకములుగా మారడానికి కారణములలో ముఖ్యమైన వాటిని క్రింద ఉదహరిస్తున్నాను :

(1) రక్తక్షీణత (Anaemia) (2) సీసం (lead poisoning) (3) పాదరసం (mercury poisoning) (4) బిస్మత్ (Bismuth) (5) రాగి (copper) (6) పయోరియా (pyorrhea) (7) స్కర్వీ (scurvy) (8) పర్పూరా (purpura).

పాండురోగం రావడానికి కారణములు చాలా ఉన్నవి. సందర్భం వచ్చినప్పుడు వివరిస్తాను. కాని రక్తక్షీణత ఏర్పడ్డప్పుడు చిగుళ్లలో ఎర్రదనం తగ్గుతుంది. కంటి రెప్పలలోపల రంగు, వేళ్ల రంగు, చిగుళ్ల రంగునుబట్టి రక్తస్థితిని వూహించవచ్చును.

సీసం :—సీసపు గనులలో పని చేసే వారిలోనూ, సీసమును దానితో తయారయిన పదార్థములను ఔషధంగా వినియోగించువారిలోనూ, రంగులు వేసేవారు వైట్ లెడ్ (white lead) ధూళిని ఎక్కువ రోజులు పీల్చినప్పుడు చిగుళ్లలో మార్పులు జరుగుతవి. అందులో మొదటి మార్పు చిగురు పంటిని చేరిఉండే అంచున నల్లని గీత ఏర్పడడం. చిగుళ్లలోఉన్న క్రిములు ఆహార పదార్థములను మార్పు చేయగా ఏర్పడిన రసాయనిక ద్రవ్యములు, రక్తం ద్వారా చిగుళ్లలోకి వచ్చిన సీసం లవణములను, నీటిలో కరగని లెడ్ సల్ఫైడ్‌గా మార్చివేస్తవి. అది చిగురు అంచున పేరుకొనియూ గీత ఏర్పడుతోంది. ఇటువంటి వారిలో మల ద్వారం చుట్టూ నీలివర్ణం కనిపించవచ్చును. ఈ గీత సాధారణంగా క్రింది దవడలో ముందు పళ్లలోనే ఎక్కువగా కనిపిస్తుంది. ఈ స్థితిలో తగిన చికిత్స జరిగితే, ఏ అపాయమూ ఉండదు. చిగుళ్ళు వ్యాధి గ్రస్తములు, వికృతములు కావు. లేకపోతే పేగుల్లో పొరలూ ముంజేయి నిలవక వాలిపోవడం (wrist drop)ఏర్పడుతుంది.చిన్నపిల్లల్లో పెన్సిళ్ల మొనలు కొరుక్కునితినే దురభ్యాసం ఉంటుంది. అప్పుడు సీసం శరీరంలో ప్రవేశించి వ్యాధి కలిగించవచ్చును. ఒక్కొక్కప్పుడు సీసం శరీరంలో ఉండడానికి సాక్ష్యం ఈ నీలరేఖ మాత్రమే కావచ్చును.

అయితే ఈ నీలరేఖ ఒక సీసం వల్లనే రాదు. ఇంకా ఇతర కారణములవల్ల కూడా రావచ్చును. ఆ కారణములన్నీ విచారించి లేవని రుజువు కాకుండా సీసానికి విరుగుళ్ళు వుపయోగించకూడదు.

ఇంటికి రంగు వేసేటప్పుడు వైట్‌లెడ్ ధూళి పీల్చినప్పుడు, తాత్కాలికంగా ఇటువంటి నీలి రేఖ చిగుళ్ల మీద రావచ్చును. కాని ఇది చాలాసార్లు పుక్కిలిస్తే పోతుంది.

పళ్ళు తోముకుంటానికి బొగ్గుపొడి కచ్చిక మొదలయిన వాటిని వినియోగించే వారిలో ఈ గీత రావచ్చును. ఈ పొడులను వాడుతూ టూత్ బ్రష్ ఉపయోగిస్తే ఈ కణములు చిగుళ్లలోకి పోయి ఒకందాన బయటకు రావు కూడా.

ఇదే స్థితి బొగ్గు గనులలో పని చేసే వారిలోనూ, బొగ్గు ధూళి అధికంగా వచ్చే ఫాక్టరీ సమీపంలోనూ ఇంజన్ షెడ్లవద్ద పనిచేసే వారిలో ఏర్పడవచ్చును.

నోటితో గాలి పీల్చే పిల్లలలో పై దవడలో ముందుపళ్ల చిగుళ్ళువాచి, పాచిపట్టి ఈ విధమైన గీత రావచ్చును.

పాదరసం, బిస్మత్, రాగి వీటితో చేసిన ఔషధములు సేవించినప్పుడు ఈ స్థితి ఏర్పడవచ్చును. ఒకప్పుడు సిఫిలిస్ వ్యాధి నివారణకు పాదరసం, బిస్మత్ విరివిగా వాడేవారు. ఇప్పుడు పెన్సిలిన్ టెర్రమైసిన్‌వంటి మందులు వచ్చాక ఈ మందులు వాడడంలేదు. అందుకని చిగుళ్లలో నలుపు అంతగా కనుపించడంలేదు. పళ్ల పయోరియా మొదటి దశ చిగుళ్ల వాపు. ఆ కారణంచేత పయోరియా ప్రారంభం ఈ నీలి రేఖతోనే కావచ్చును.

పూర్వకాలంలో గర్భ విచ్ఛేదం చేసుకుంటానికి వినియోగించే కొన్ని నాటుమందులవల్ల చిగుళ్ళ నల్లబడి పోయేవి. ఆరోగ్య విజ్ఞానం అధికమైన తరువాత ఈ దురభ్యాసం తగ్గింది.భూతఅద్దంతో ఈ గీతను పరీక్షిస్తే అది బొగ్గు పెన్సిలువంటి

డా॥ గాలి బాలసుందరరావు

పదార్థముల ధూళివల్ల ఏర్పడ్డ గీతో లేక, సీసంతో శరీరంచెడి ఏర్పడ్డ గీతో తెలుసుకోవచ్చును. కాని ఇందుకు వ్యక్తిగతంగా నోటిని శుభ్రంగా ఉంచుకోవడం మాత్రమే. వెంటనే వైద్య సహాయం పొందడం అవసరం.

స్కర్వీ :—ఈ వ్యాధి శరీరంలో విటమిన్ సి లోపించినందున ఏర్పడేది. ఈ వ్యాధికి ఫలితంగా శరీరంలో చాలా మార్పులు వస్తవి. కాని ముఖ్యంగా ఆ మార్పులు చిగుళ్లలో ఏర్పడతవి. ఇది కేవలం ఆహారలోపంవల్ల ఏర్పడ్డ వ్యాధి. ఆ విషయంలో జాగ్రత్త వహిస్తే అసలు రాకుండానూ వస్తే నివారించుకుంటానికీ వీలైన వ్యాధి. అందుకని దానినిగూర్చి విపులంగా తెలుసుకోవాలి.

స్కర్వీ కేవలం ఆహార లోపంవల్ల వచ్చే వ్యాధి అని చెప్పాను. పల్లెటూళ్లలో తాజా కాయగూరలు తిని జీవించే శ్రామికులు, అవి దొరకని ప్రదేశాలకు జీవనార్థం పోయినప్పుడు అనేక మందిలో ఏకకాలంలో ఈ వ్యాధి "ఎపిడెమిక్"గా ఏర్పడుతూ వుంటుంది. విటమిన్ సి, తాజా కూరలలోనూ, ఉల్లిపాయలలోనూ, కొత్తగా కోసిన నిమ్మదబ్బ నారింజ మొదలయిన పళ్ళ రసములలోనూ విరివిగా ఉంటుంది. మనదేశంలో వూరిన ఉసిరికాయ తొక్కులో అతి పుష్కలంగా వుంటుంది. ఎక్కువ వేడి తాకినప్పుడూ కాయగూరలు పళ్ళు ఎక్కువ కాలం నిలవ ఉండి ఎండిపోయినప్పుడు విటమిన్ సి నశిస్తుంది. అందుచేత టిన్నులలోఉండే పళ్ళకూరలు ఇటువంటి వాటిలో విటమిన్ సి ఉండదు. బటానీ, చిక్కుడు వంటి గింజలు తాజాగా ఉంటే అందులో విటమిన్ సి ఉంటుంది. కాని ఎండినప్పుడు ఉండదు. ఆ గింజలే నీళ్ళలోనాని మొలకెత్తినప్పుడు, ఆ గింజలలో విటమిన్ సి పుష్కలంగా వుంటుంది. కార్యాదులలో నవ ధాన్యములు, శ్రావణ మంగళవారముల నోములలో సెనగలు, పెసలు మొలకెత్తించి ఉపయోగించడం అందరికీ తెలిసిన విషయమే. ఈస్టు, తాజా మాంసము, పాలు వీటిలో విటమిన్ సి చాలా స్వల్పంగా ఉంటుంది.

మనమూ-మనదేహస్థితి

అప్పుడే తీసిన నిమ్మపులుసులో విటమిన్ సి బాగా వుంటుంది. కాని, ఆ పులుసు నిలవవుంటే అది తగ్గిపోతుంది. కాని, దబ్బపులుసు బడ్డ నిలవఉన్న కొద్దీ విటమిన్ 'సి' అధిక మవుతుంది. ఇదేవిధంగా పెద్ద ఉసిరికాయ తొక్కు వూరినకొద్దీ విటమిన్ సి అధికంగా తయారవుతుంది. రసాయనికంగా విటమిన్ సి ఒక రకమయిన ద్రావక వస్తువు. కొత్తిమెర, పచ్చి మిరప కాయలలో విటమిన్ సి అధికంగా వుంటుంది. ఒకప్పుడు గ్రామీణుల ఆహారంలో ఇవన్నీ విరివిగా ఉండేవి. ఇప్పుడు ప్రతి ఎకరం మాగాణిఅయి, వరి పంటకు, ఇతర పంటలకు వినియోగించబడుతున్నది. తాజాకాయ గూరలు కరువై పోయినవి. ఉసిరి పచ్చడి తినడం నాగరకతకు దూరమైంది. విటమిన్ సి చిగుళ్ల ఆరోగ్యానికేకాక, వూపిరితిత్తులలోనూ ఇతర శరీర భాగముల అంతరాళములలోనూ ఉన్న మ్యూకస్ మెంబ్రేనులు ఆరోగ్య స్థితిలోఉండి, రోగ క్రిముల ధాటిని తట్టుకుంటానికి విటమిన్ సి అత్యవసరం వూపిరితిత్తుల వ్యాధులలో ఆయుర్వేద వైద్యులు ఉపయోగించే సుప్రసిద్ధ ఔషధమైన చ్యవనప్రాశలో ఉసిరితొక్కు ముఖ్య భాగము. ఆ ఔషధం ఈనాడు పుట్టిందికాదు. ఈనాడు మనకు విజ్ఞాన భిక్ష పెడుతున్న ఇతర దేశీయులు పచ్చి మాంసం పీక్కుని తినే రోజుల్లో మన పూర్వులు ఆహార పదార్థముల విలువ గ్రహించి, రోగ నివారణతో కృతకృత్యులైనారు. వారికి విటమిన్ సి, విటమిన్ బి అన్న సంభావన లేకపోవచ్చును కాని ఏ ఆహార వస్తువులో ఏమున్నదో, ఏ రోగ స్థితిలో అది అవసరమో వారికి పూర్తిగా తెలుసును. అందువల్లనే వేల సంవత్సరముల గా ఒక జాతి ఆహారంలో ఏర్పడిన పథకములు వైజ్ఞానిక సత్యముల మీద విధిగా ఆధారపడి ఉండాలి ఈ పథకాలు మార్చడం కాలక్రమాన ఆహార లోప వ్యాధులను కలిగిస్తుంది సంప్రదాయాన్ని నమ్మి తినే వారికి బాధలేదు. కాని, వచ్చీరాని మిడి మిడి జ్ఞానం తోనూ, కృత్రిమమయిన నా జూకులకోసం ఆహార పథకములు మార్చడం రోగ హేతువు అవుతుంది ఆ విషయం యింకా వివరంగా ఆహార పదార్థములు వివరిస్తున్నప్పుడు చర్చిస్తాను. ప్రస్తుతం విటమిన్ 'సి' లోపం వల్లే శరీరంలో ఏర్పడే మార్పులూ, చిగుళ్లలో ఏర్పడే మార్పులూ చర్చిద్దాము

స్కర్వీ చాలా నెమ్మదిగా వృద్ధిచెందే వ్యాధి. క్రమంగా బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, కాలి కండలు బిగుసుకున్నట్లుగా ఉండడం ప్రారంభ లక్షణములు. రెండవ దశలో చిగుళ్ళు స్పాంజిలాగ గుల్లబారిపోతవి. ఈ గుల్లబారిన చిగుళ్ల అంచుల నుండి, బూజులాగా కొన్ని నిర్మితులు పళ్లమీద పెరుగుతవి. పళ్ళు ఒదులై, రాలిపోతవి చిగుళ్ళు ముట్టుకుంటే జలజల రక్తం కారుతుంది. నాలుక వాస్తుంది. గవదకింద, చెవులముందు ఉండే ఉమ్మి గ్రంథులు ఉబ్బుతవి నోటిలో దుర్వాసన ఏర్పడుతుంది. చిగుళ్లలో ఎరుపు రంగు మారి, నీలవర్ణంతో కూడిన ముదురు ఎరుపు రంగు ఏర్పడుతుంది. చిన్న పిల్లల్లో ఈ మార్పు బాగా తెలుస్తుంది. లింఫుగ్లాండులు పెద్దవి అవుతవి. చర్మం, కాంతితప్పి బెరడెక్కిపోతుంది. చర్మం క్రింది కేపిల్లరీ రక్త నాళములు చిట్లి ఎర్రని మచ్చలు ఏర్పడతవి. భూమికలను క్రమ్మిఉన్న పెరిఆస్టియా అనేపొర క్రింద రక్తనాళములు చిట్లి, ఈ రక్తం కారి గడ్డకట్టి, బాధ కలిగించే బొడిపెలు ఏర్పడతవి. ఈ స్థితి ప్రక్క టెముకల అంచున తరుచు ఏర్పడుతుంది. అందువల్ల పక్క టెముకలమీద వేలుతో రాస్తే పూసలదండమీద రాచినట్లుంటుంది. హృదయం వ్యాధిగ్రస్తమై, నాడి గతితప్పి, వూపిరితిత్తులనుండి, కడుపునుండి రక్తం కక్కుకోడం జరుగుతుంది. మడమలవద్ద నీరు జేరుతుంది. మలబద్ధకం, భేదులు మారి మారి వస్తవి. కాని జీర్ణకోశం చెడదు. ఆకలి తగ్గదు

చిన్న పిల్లల్లో చికాకు అధికమవుతుంది. ఒక నెలనుంచి రెండు వర్షముల మధ్య పిల్లల్లో స్కర్వీ సాధారణంగా ఏర్పడుతూ ఉంటుంది. కాళ్ళ కప్ప కాళ్లలాగా దూరంగాఉండి ముట్టుకుంటే బాధ కలిగి, బిడ్డ ఏడుస్తూఉంటాడు. బాధవల్ల కాళ్ళు కదపలేనందున పక్షవాతం వచ్చిందా అనే అనుమానం కలుగుతుంది.

పై లక్షణములు పరిశీలిస్తే, పళ్ళ పయోరియాలోనూ, స్కర్వీలోనూ నోటిలో కనిపించే లక్షణములు ఒకటిగానే ఉన్నవని తెలుస్తుంది. ఏది పయోరియా, ఏది స్కర్వీ అనీ నిర్ణయించడం సామాన్యులకు సాధ్యంకాదు అందుచేత వైద్య సహాయం వెంటనే పొందాలి. స్కర్వీలోఉన్న ఇతర శారీరక లక్షణములు పళ్ల పయోరియాలో ఉండవు.

స్కర్వీ ఆరంభ దశలో గుర్తించబడితే కేవలం తాజా కూరలు పళ్ళు విరివిగా తీసుకొంటేనే నిరారింపబడుతుంది. కాని ముదిరిపోయిన తరువాత వైద్య సహాయం అత్యవసరము. రసాయనిక విజ్ఞాన ఫలితంగా విటమిన్ సి కృత్రిమంగా తయారుచేసి ఇంజక్షను ద్వారా ఇవ్వడం సాధ్యమై, ఈ వ్యాధినివారణ సులభమైపోయింది. మొక్క మొలిచిన పెసలు, ఇతర గింజలు ఈ వ్యాధి నివారణకు మంచి ఆహారము.

పర్పూరాను వ్యాధి అనడంకంటె వ్యాధి లక్షణమనడం సమంజసం. కొన్ని తీవ్రమయిన క్రిమిదోష వ్యాధులలో చర్మ పరిభాగముక్రింద మ్యూకస్ మెంబ్రేను ఉపరిభాగంక్రింద కేపిలరీలు అనే రక్తనాళములు చిట్లి ముదురు ఎరుపు వర్ణంగల మచ్చలు ఏర్పడుతవి ఈ మచ్చలు దవడల లోపలి భాగంలో ఏర్పడతవి కాని చిగుళ్లమీదగుండా ఈ మచ్చలు రావచ్చును. ఇవి క్రిమిదోషం ఉధృతానికి నిదర్శనములు ఈ పరిస్థితి ఏర్పడిన వ్యాధిలో నిర్లక్ష్యం తాత్సారం ఎంతమాత్రం పనికిరాదు. వెంటనే వైద్య సహాయం పొందడం అవసరం.

తాంబూలం విపరీతంగా వేసుకునే వారిలో లోనూ, కొన్ని రంగులు వేసిన ఆహార పదార్థములు సేవించేవారిలోను, పచ్చకామెరలు వచ్చినప్పుడు చిగుళ్ల రంగు మారవచ్చును. కాని కొన్ని లోహముల వల్ల పయోరియావల్ల స్కర్వీవల్ల ఏర్పడే చిగుళ్ల వైవర్ణ్యం చాలా ముఖ్యమై, వెంటనే చికిత్స చేసుకోవలసిన పరిస్థితి. ★

ఎర్ర బుష్‌కోటు

శ్రీరంగం నారాయణబాబు



గరివిడి మాంగనీసు గనుల్లో మా బావమరది మేనేజరుగా పని చేస్తున్నాడు. సాధారణంగా బంధువుల ఇళ్ళకంటూ వెళ్ళను, నేను ఎప్పుడూ. కాని, మా చెల్లెలంటే నాకు మమకారం ఎక్కువ. అది పుట్టాక మా అమ్మ జబ్బుమనిషై పోయింది. నా చేతులతో నేను పెంచాను. అందుకే మా చెల్లెలంటే నాకు వల్లమాలినఅభిమానం.

వేసవికాలంలో మా ఊళ్ళో ఎండలు దారుణంగా వుంటవి. మా వూరికి అప్పటికింకా ఎలక్ట్రిసిటీ రాలేదు. పంకాలుగాని, దీపాలుగాని, సౌకర్యం కొంచెం కూడా లేదు. వేసవికి రమ్మనమని మా బావమరిది ఉత్తరం రాశాడు. కాస్త ఎత్తయిన జాగా—కొండ మీదవడంచేత, అక్కడ ఎలక్ట్రిసిటీ ఉండడంనుంచీ, మా బావమరిది పెద్ద ఉద్యోగస్తుల్లో లెక్క వస్తాడు కాబట్టి, చిన్న బంగళాలో వుంటున్నాడు. అక్కడ హాయిగా వుంటుందనీ, అంతేకాకుండా గనుల కన్నిటికీ యజమాని—డైరక్టర్ సింగ్—ఇంగ్లండు వెళ్ళి వచ్చినవాడనీ, ఆయన దగ్గర ఎన్నో మంచి పుస్తకాలూ, చక్కని లైబ్రరీ వుంది, చదువుకోవచ్చును. రమ్మనమనీ రాశాడు. బ్రతుకు జీవుడా అని పాముకాటులాంటి వేసవికాలాన్ని తప్పించుకుందుకుగాను, మనకు నల్లమందులాంటి మంచి పుస్తకాలు కూడా అక్కడ లభ్యమవుతాయని, మూటా ముల్లె కట్టుకుని, బస్సుమీద గరివిడి చేరుకున్నాను.

ఆరోజు సాయంకాలమే మా బావమరిది సింగ్ దగ్గరకు తీసుకెళ్తాను రమ్మనమన్నాడు.

సింగ్ పంజాబీ మనిషి ఆజానుబాహు. మంచి వర్చస్సు వున్నవాడు ఇంగ్లండు వెళ్ళివచ్చాడు. ఆ రోజుల్లో ఇంగ్లండు వెళ్ళడమంటే కాశీ వెళ్ళడంకంటే గొప్ప మాట సింగ్ ఇంగ్లండ్ వెళ్ళినా, ఏ పరీక్షలూ పాస్ అవలేదు. ఇంగ్లండ్ వెళ్ళినందుకు ఆయనకు అలవాటైనవి రెండు గుణాలు తాగి తందనాలాడడం—అవకాశంవస్తే వ్యభిచరించడం ఈ రెండు గుణాలూ ఇంగ్లండులో సంపాదించాడు కాబట్టి, ఎంతటి గొప్ప ఉద్యోగానికైనా అర్హుడు. అంచేత ఆ మాంగనీస్ కంపెనీకి డైరక్టరుగా వెయ్యి రూపాయల జీతం, కారూ, బంగళా అన్నీ సమకూరినై.

సింగ్ ఎప్పుడూ ఆఫీసుకు వెళ్ళట్ట. ఇంట్లోనే కూర్చుంటాడు, తాగుతూ. సంతకాలు పెట్టవలసిన కాగితాలన్నీ, సాయంత్రం ఐదు గంటలకి మా బావమరిది తీసుకెళ్ళి సంతకాలు పెట్టించాలి.

అడివి జంతువుకన్నా అధ్వాన్నం. కనుపించదు. మాటలు రావు. చేతలకు హద్దుల్లేవు. ఇదీ కొడుకుస్థితి. సంఘంలో వెలికి, తనవారితో తెగతెంపులకు వెరవక, ప్రేమించి పెళ్ళిచేసుకొంటే భర్త అకాలమృత్యువు వాతపడ్డాడు. దిక్కులేదు. అయినా కొడుకును విడిచిపెట్టలేకపోయింది రంగమ్మ.

ఇంక ఆ అధికారి రాత్రి అంతా త్రాగడంలో గడుపుతాడు. ప్రొద్దెక్కి లేచి, పడక గదిలోంచి బయటపడి, హాలులో కూర్చుంటాడు. ఆ సమయంలో ఎవరైనా కనుపించినా, ఏమైనా చప్పుడుచేసినా సహించడు. ఎంతపనైనా చేస్తాడు.

ఆ అధికారి కొడుకు పుట్టినరోజు పండుగనాడు తొడుగుకొన్న ఎర్రబుష్‌కోటు చూచి రంగమ్మ భయపడిందంటే ఆశ్చర్యం ఏముంది ?

ఎర్ర బుష్‌కోటు

ఐదు మొదలుకొని ఆరువరకే ఈ లోకానికి చెందిన వ్యవహారాలూ, ఈ లోకంలో వుండడం. మళ్ళా ఆరు గంటలు కొట్టారంటే, పీత్వా పీత్వా పునఃపీత్వా అని ఎన్ని గాజుబుడ్లు గొంతులోకి దిగుతాయో చెప్పడం కష్టసాధ్యం.

సింగ్‌కు ఒక భార్యా, ఇద్దరు పిల్లలూ వున్నారు. భార్య ముఖం చూస్తే పూర్వోత్తరపు మనిషి, సాధ్వి అని 'ంచింది. ఒక కొడుకూ, కూతురూ ఆయనకి కొడుక్కి నాలుగేళ్ళూ, కూతురికి ఐదేళ్ళు. ఇద్దరు పిల్లలూ అందంగా, దొరల పిల్లల్లా వుంటారు.

సాయంత్రం మా బావమరిది ఆఫీసు కాగితాలతోపాటు నన్ను కూడా తీసుకెళ్ళి సింగ్‌కు గొప్పగా పరిచయం చేశాడు—కవిననీ, విద్వాంసుణ్ణనీ. సింగ్ కూర్చున్న హాలులో అనేక పులిచర్మాలూ, తుపాకీలూ అవీ వున్నయి. సింగ్ ఒకప్పుడు గొప్ప వేటగాడట. ఇప్పటికి కూడా పట్నంనుంచి విదేశీ సారా రావడం ఆలస్యమైతే—లేదా, సారాకు గ్రహణం పట్టిన రోజుల్లో, వేటకని వెళ్ళిపోతాడు కారు వేసుకొని. సారా బుడ్లు వచ్చాయని తెలిస్తేనే సందెవేళకో, అపరాత్రికో ఇల్లు చేరుకుంటాడు.

సింగు నాతో ముక్తసరిగా రెండు మాట్లాడి ఇక్కడకు అన్ని పుస్తకాలూ తేలేదు, కొన్ని పుస్తకాలే తెచ్చానని, ఆవున్న పుస్తకాలు కావలిస్తే చూడొచ్చని, చూపించమని భార్యకు ఆదేశించాడు. ఆవిడ సవినయంగా సమస్కరించి, పక్కగదిలోకి తీసుకెళ్ళింది. ఒకటి రెండు పెద్ద వరుస బీరువాల్లో నాకు కావలసిన పుస్తకాలన్నీ ఉన్నాయి. కొన్ని ఏరుకొని, అవి చదివి ఇచ్చేశాక, కొత్తవి పట్టుకెళ్తాను మళ్ళీ అని సింగ్‌కు ధన్యవాదా లర్పించి, ఇంటిముఖం పట్టేవేళకి, సింగ్ పిలిచి 'నాతో మీకిక పనిలేదు మీకు కావలసినప్పుడు వచ్చి, నా భార్య నడిగి పుస్తకాలు పట్టుకెళ్తుండం'డని నాతో గౌరవంగా చెప్పాడు. నేను బ్రతుకుజీవుడా అనుకున్నాను. ఆయన తాగుడికి ఆటంకం రాకుండా వుండేందుకు అనుకుంటాను అలా అన్నాడు.

త్రాగినవాడితో ఎలా మాట్లాడడమో, ఎంత తెలివైనవాడైనా, త్రాగనివాడైతే తెలియదు. వెర్రివాణ్ణి వెర్రివాడే తెలుసుకున్నట్టుగా తాగేవాడే అర్థం చేసుకోగలడు.

మా బావమరిది ఆఫీసుపక్క, నేను ఇంటి పక్కా తిరిగి నడుస్తున్నాము. సింగ్ బంగళాకు ఎదురుగుండా చింతచెట్టుకింద చిన్న పూరిగుడిసెముందు, యౌవనం సడలి, ప్రౌఢత్వం పరిఢవిల్లే ఒక అందాలు చిందే ఆడమనిషి మాసిన చీరతో ఒక నాలుగేళ్ళ కుర్రాణ్ణి దగ్గర పెట్టుకొని కూర్చుంది. ఆవిడ ముఖం చూస్తే నా కెందుకో ఆవిడ పెద్దింటికి చెందింది, కర్మవశాత్తూ, కాల వైపరీత్యం నుంచి, కడగళ్ళకుపాలై, ఈ దీనావస్థలో వుంది—ఒక ఉపశమించే మాటంటే ఆవిడకు ఊరడి చేకూరుతుందేమో అనిపించింది.

దగ్గరవున్న కుర్రవాడు నాలుగేళ్ళవాడు. ఆ కుర్రవాడికి మానవత్వం పోలికలులేవు. మృగంలా వున్నాడు. కాస్త చిన్నపిల్లలు చూస్తే దడుచుకుంటారు. ఆవిడ కొడకు అవుతాడా? ఎంతమాత్రంకాదు. భర్త ఒకవేళ ఎంత అందవిహీనుడైనా ఆవిడ వర్చస్విని కాబట్టి, కొంతైనా వీడికి రాకుండా వుంటుందా! ఏమో, ఏమని చెబుతాం. భార్యాభర్తలు అందంగా వుండొచ్చు — పిల్లలు వికృతంగా వుండొచ్చు! దంపతులు ఏమీ అందమైన వాళ్ళుకాకపోవచ్చును—పిల్లలు అందమైనవారు అవవచ్చును. చీకటిలోంచి కాంతి పుట్టలేదా, కాంతిని చీకటి కబళించలేదా—అంతే!

పలకరిస్తే ఏమనుకుంటుందో—వెధవాణ్ణి అనుకుంటుందేమో! అనుకుంటూ నాలుగడుగులు వెళ్ళి మనస్సు వెనక్కి లాగితే ఆ పూరిగుడిసె దగ్గరకే వెళ్ళా. ఆమె భయంగా లేచి ఆ గుడిసెలోకి వెళ్ళింది. పైకి ముఖాన్నిపెట్టి "ఎవరు బాబూ, మీకు ఏం కావాలి?" అంది. నీ పేరేమిటన్నా. ఆవిడ పేరు చెప్పేందుకు జంకింది. నేను నా మనస్సులో అనుకున్నది చెప్పా.

"నా పేరు రంగమ్మ. మీరు అకున్నదానిలో యథార్థం వుందండి. మీరు గొప్ప ఇంటివారు కాబట్టి పోల్చగలిగారు. మరోపుడు నా బ్రతుకు మీకు మనవి చేసుకుంటాను. చీకటి పడుతున్నాది. ఎవరైనాచూస్తే ఏమైనా అనుకుంటారు. ఇంటికి వెళ్ళండి" అన్నది.

సింగ్ బంగళా, కనులకు విందుగొలిపే అందాల సోఫాలన్నట్లే ఆకర్షించలేకపోయింది. పూరిగుడిసెలోవున్న రంగమ్మ ఎవరై వుంటుందీ. దగ్గరగా వున్న కుర్రవాడు ఏమవుతాడూ, అనే సంగతులు పదేపదే నా హృదంయంలో పరిణతిని పొందాయి.

రాత్రి భోజనం చేయడం, నా పుస్తకాల చదువు గొడవలో—సద్యోఫలితమైన విద్యుద్దీపం—పక్షి రెక్కల్లా చల్లని గాలిఉయ్యాలలూపే ఎలక్ట్రిక్ పంకా, సౌఖ్యాన్ని చేకూర్చాయి. చదువుకంటే నిదురకే శరీరం, మనస్సు కూడా దోహదం చేస్తాయి.

ఉదయం నేను లేచేసరికి చాలా ఆలస్యమైంది. నేను సాధారణంగా చీకటివుండగానే లేస్తాను. ఆరోజు మాత్రం ఆలస్యమైంది. లేచిన వెంటనే కాఫీ లేకపోతే దుర్దినంగా తోస్తుంది కాబట్టి వంట ఇంట్లోకి వెళ్ళేసరికి మా చెల్లెలు ఆప్యాయంగా ఫలహారం, కాఫీ అందించింది. ఫలహారం చేస్తూవుంటే—

"ఏమిరా, నిన్న సాయంత్రం సింగ్ ఇంటి నుంచి వస రంగమ్మను పలకరించావుగా అది నాతో వచ్చి చెప్పుకుంది. దాని గాథ విచిత్రమైంది—నాకు తెలుసు. అప్పుడప్పుడు మన ఇంట్లోకివచ్చి పని సహాయం చేస్తూ వుంటుంది" అని అంటూ—

"పెద్ద యింటికి చెందిందే పాపం—దాని ఖర్మం ఇలా కాలి అగచట్లు పడుతున్నది. మన ఊరికి దగ్గరనావున్న గుంకలాం కరణం కూతురు. తండ్రికివల్లమాలిన ఆస్తి, పలుకుబడీ—అన్నిటినీ విసర్జించి, వారింటికి చెందిన ఒక పాలికాపును ప్రేమించి తండ్రి దండిస్తే, అతనితో లేచిపోయి నెల్లిమర్ల మిల్లులో ఇద్దరూ పని చేస్తుకుంటూ, తెచ్చుకున్నది తక్కువేఐనా, సుఖంగా కాలక్షేపంచేసి, సౌఖ్యంగా జీవితాన్ని గడుపుతూ

వుండే రోజుల్లో రంగమ్మకు ఒక కుర్రవాడు పుట్టాడు. వాడే ఆ రంగమ్మ దగ్గర కూర్చున్న వాడు''

"వాడు వన్యమృగంకంటె అధ్వాన్నం పసి బాలుడు. వాడికి వినిపించదు. మాటలురావు. వాడు పుట్టిన రెండేళ్ళకి నెల్లిమర్లలో కలరా రావడం,—ఎవరికోసమైతే తాను త్యాగాన్నిచేసి జీవితం స్వర్గంగా చేసుకుందో, వాణ్ణే తన చేతులతో పిడికెడు బుగ్గి వేసి, నడిసముద్రంలో నావలా పిల్లణ్ణి పెంచలేక, కూలి చేయలేక—సొంతవూరు చేరుకొని, అపరాధం మన్నించమని తండ్రి కాళ్ళు పట్టుకుంది. బలవంతం మీద తండ్రి ఆ హీనుడికి పుట్టిన కొడుకును వదిలేసి తాను వచ్చి ఇంట్లో వుండొచ్చు అన్నాడు. తనకు మనస్కరించలేదు.

"అనాకారులైనా, కురూపులైనా బిడ్డలను వల్లమాలిన మమకారంతో సాకుతుంది. అందుకే స్త్రీ, పురుషుడికంటే ఎప్పుడూ గొప్పదే''

"ఊళ్ళు తిరిగి, ఈ గరివిడి చేరుకుని, గనిలో పనిచేస్తే, రకరకాల మనుషులు 'వుండడమే కాకుండా, పిల్లణ్ణి ఒంటరిగా విడవవలసి వస్తుంది కాబట్టి, సింగ్ ఇంటిదగ్గర అంట్లు తోముతుంది. ఒకపూట భోజనం, నెలకు మూడు రూపాయలు ఇస్తారు మానవతి, ఉత్తమ 'గుణాలు కలిగింది. ఐతేనేం? దరిద్రం వున్నప్పుడు జీవితం రాణికిరాదు.''

అని మా చెల్లెలు నాతో చెప్పేసరికల్లా నా మనస్సు వికలమైంది. రంగమ్మమీద ఒక విధమైన గౌరవం, రంగమ్మ కొడుకుమీద జాలి కలిగాయి.

నేను పుస్తకాలకోసం అప్పుడప్పుడూ సింగ్ ఇంటికి వెళ్తున్నప్పుడు, రంగమ్మని పలకరించడం, కాస్త ఏదైనా చిల్లర డబ్బులు ఇవ్వడానికి ప్రయత్నిస్తే ఆమె ఎంతమాత్రం వద్దని, వారించి పుచ్చుకునేదికాదు. ఎప్పుడూ రోదిస్తూ వుండేటువంటి ఆ కొడుకు చేతులో కాస్త చిల్లర డబ్బులు పెట్టి ఇల్లు చేరుకునేవాణ్ణి.

* * *

ఒకనాడు ఉదయాన్నే ఏదో వ్యాసం రాస్తూ, కొన్ని పుస్తకాలు అవసరంవచ్చి సింగ్ ఇంటికి హుటాహుటీ బయలుదేరి వెళ్తున్నాను తోవలో రంగమ్మను పలకరించిపోదామని చింతచెట్టు దగ్గరికి చేరుకునేసరికి, ఆ చింతచెట్టుకు వేసి రంగమ్మ కొడుకుని ఒక తాడుతో కట్టబడిన దృశ్యం కనిపించింది విపరీతంగా ఏడుస్తున్నాడు రంగమ్మ కొడుకు. రంగమ్మని పిలిచి—

"ప్రకృతే వాడికి చేయవలసినంత అన్యాయం చేసింది ఇంకా ఈ తాడుతో కూడా ఎందుకు బంధిస్తావు వాణ్ణి? నీవు అన్నది వాడికి వినిపించదు. మాట్లాడేందుకు ఉపయుక్తంకాని నోరు ఏడుపుకే పనికొస్తుంది. వాడి భాషంతా ఏడుపే — వదిలి పెట్టు'' అన్నాను

రంగమ్మ గుడిసెలోనుంచి పైకి వచ్చి, కంటనీరు పెట్టుకుంటూ "ఏం చేయమన్నారు బాబూ —వాడి బాధ పడలేకుండా ఉన్నాను. ఈమధ్య ఒకరోజు సింగు కొడుకు పుట్టినదినం వచ్చింది —ఆ సింగుకొడుక్కి మంచి ముఖమల్ ఎర్ర బుష్‌కోటు తొడిగారు. అది వీని కంట బడింది. అప్పట్నుంచి అలాంటి కోటు కావాలని ప్రతినిత్యం ఏడుస్తూ పొద్దున్న తెల్లవారేముందు, సాయంత్రం సంధ్యలోనూ, ఆకాశం పక్క చూపిస్తూ, అరుస్తూ ఏడుస్తాడు. నాకాశక్తి ఎక్కడ ఉంది కొనేందుకు అలాంటి కోటు! నెలకు ఇచ్చే మూడు రూపాయల జీతంలో ఒక రూపాయి మిగిల్చి, రెండు రూపాయలు ఖర్చు చేసుకుంటున్నాను. నా కెంత అభిమానం ఉంటే మాత్రం ఏం సాగుతుంది? జీతంలోది కష్టపడి మిగుల్చుకున్న మూడు రూపాయలతోటి ఒక ఎర్ర కోటు తెచ్చా, కొని—అది అక్కర్లేదంటాడు.

"ఆ సింగు కొడుకు వేసుకున్న లాంటి కోటే ఇమ్మంటాడు. అలాంటిది ఇరవై రూపాయల తక్కువ కివ్వనన్నారు. మాబ్రతుకేమిటి, నేనేమిటి? వాతల చేస్తుందా? కొనగలిగితే మాత్రం లోకం సహిస్తుందా? చిన్న పిల్లాడు వాడికి ఇవన్నీ ఏం తెలుస్తవి బాబూ?

"ఇవాళ సింగ్‌కొడుకు పుట్టిన దినం. నా చేతులతో నేనే ఆ కోటు సింగ్ కొడుక్కి తొడిగాను. మా బాబుగాడుచూసి, సింగ్ కొడుకుమీదకెళ్ళి జులాంచేస్తే, సింగ్ కోపానికి హద్దులులేవు. మా బాబుకి ప్రమాదమైనా రావచ్చు. నాకున్న ఈ నౌకరీఐనా పోవచ్చు. ఇప్పుడు మళ్ళా పనిలోకి సింగ్ ఇంటికి వెళ్ళాలి. అంచాత తాడేసి కట్టేస్తే మంచిదికదా అని కట్టేశాను. అందుకలా మారాం చేస్తున్నాడు'' అని చెప్పింది.

* * *

సింగ్ బంగళాగేటుకేసి ప్రవేశించే సరికల్లా సింగ్ భార్య చడీ చప్పుడూ లేకుండా నావైపు కొచ్చి సద్దుచేయకుండా, తనతో రమ్మనమంది. నేను విస్మయం చెందాను. ఆవిడ చెప్పినట్లుగానే ఆవిడవెంట, బంగళా వెనుక భాగానికి చప్పుడు చేయకుండా మెల్లగా నడుస్తూ వెళ్ళాను. ఆవిడ మెల్లగా, రహస్యం చెప్పినట్లుగా నాతో ఈవిధంగా చెప్పింది "ఈ పొద్దున వేళ పదిదాటేలోపున వాళ్ళ బంగళాకు ఎప్పుడూ రావద్దు. వస్తే ప్రమాదం వుందని అంది. అంటే నాకు అర్థమవక—

"ఏమిటా, ప్రమాదం?'' అని అడిగాను.

"రాత్రల్లా తాగడంలో గడిపిన సింగ్ తెల్లవారుజామున కుర్చీలోనే కొంతసేపు నిద్రించి, ఎనిమిది గంటలన్నరయ్యేసరికల్లా, పడక గదిలోనుంచి పైకి వచ్చి హాలులో కూర్చుంటాడు అప్పుడు అతనికంట ఎవరూ పడకూడదు. అతని చెవిని ఏ శబ్దం పడకూడదు. అతనికంట ఎవరైనాపడ్డా, ఏదైనా దారుణమైన శబ్దం ఆయన చెవినపడ్డా, సహించలేక కోపంవస్తే ఎంతపనైనా చేస్తాడు.''

ఒకమాటు ఆయనకు కావలసిన ఫలహారాలన్నీ ఆవిడ అమర్చి, అతని కంటబడకుండా ఆవిడ వంటింట్లోకి చేరుకుందట. ఎందుకో ఆవిడకి సింగ్ పిలిచినట్లుగాతోస్తే హాలులోకి వెళ్ళబోయిందట. ఆవిణ్ణిచూసి సింగ్ తుపాకీ తీశాడట. ఆవిడ జడిసి పారిపోయిందట. అందుచేత "పుస్తకాలు కావలిస్తే సాయంత్రం రావచ్చును. ఇప్పటికి సద్దు చేయకుండా పెరటితోవంటే ఇంటికిపొండి'' అంది. నేను బ్రతుకుజీవుడా అనుకుని, బయటపడి నిషాకు జీవితం అమ్ముకున్న మనుష్యుల్లో రాక్షసత్వానికి చెందిన వింత గుణాలేవో బ్రహ్మజెముళ్ళా పెరిగి, సన్నిహితులైనవాళ్ళని హింసించడం లోకంలో మనకు తరచూ ద్యోతకమవుతుంటుంది. దీనికి హృదయతత్త్వశాస్త్రం కూడా సరియైన జవాబు చెప్పలేదేమో!

నేను ఇల్లు చేరుకుని వ్యాసం రాసుకుంటున్నాను. కొంతసేపయాక, తుపాకీ పేలిన శబ్దం వినిపించింది గుండె గతుక్కుమంది. సింగ్ ఇంట్లో నుంచి ఆ ధ్వని వినిపించింది. నాకు కరచరణాలాడలేదు. వెళ్ళిచూదామా అనుకున్నాను. వెళ్ళడంవల్ల ఏం చిక్కులు వస్తాయో, నాకు కాకపోయినా, నా బావమరిదికి—అని భయం వేసింది. వ్యాసం రాయలేకపోయి ఆలోచిస్తూ కూర్చున్నాను. పన్నెండు గంటలయింది. భోజనానికి లేద్దామనుకున్నాను.

రంగమ్మ కొడుకుని సింగ్ తుపాకితో కాల్చి చంపేశాడని, గనిలోకెళ్ళే కూలీ లనుకుంటున్నారు. నేను వుండలేకపోయాను. ఏ ఆపద సంభవించినా, సంసిద్ధతతో రంగమ్మ పూరిగుడిసె దగ్గరకు తొందరగా వెళ్ళాను.

రంగమ్మ గుడిసెముందు కొద్దిమంది మనుష్యులు మూగివున్నారు. ఆ మనుష్యులను తోసుకుని లోపలికి వెళ్ళాను. రక్తపు మడుగులో మృతించిన రంగమ్మ కొడుకున్నాడు. గుండు గుండెల్లోంచి దూసుకుపోయింది. రంగమ్మ ఇంట్లో లేదు. నే నాశ్చర్యపడ్డాను. అక్కడవున్న కూలీని "ఏం జరిగింది?'' అని అడిగాను.

రంగమ్మ కొడుకు సింగ్ ఇంట్లో, పెరట్లో ఆడుకుంటున్నకొడుకు మీదికి గెంతుకుంటూ వెళ్ళి ఆ కుర్రవాణ్ణి గోళ్ళతో రక్కి, పళ్ళతో కోటు చీల్చిపారేశాడట. సింగ్ కొడుకు పెద్దగా ఏడ్చాడట. సింగ్ కిటికీలోనుంచి చూసి, తుపాకీ తెచ్చి రంగమ్మ కొడుకుని కాల్చేశాడట. ఇంట్లో పనిచేస్తున్న రంగమ్మను పిలిచి, ఇరవై రూపాయలు ఇచ్చాట్ట. ఈ విషయం ఎవరితోనైనా అంటే రంగమ్మను కాల్చి చంపుతానన్నాట్ట.

ఇంతలో రంగమ్మ ఏడుస్తూ వచ్చింది. రంగమ్మ చేతుల్లో ముఖమల్ బుష్‌కోటు వుంది. కొడుక్కి ముఖమల్ బుష్‌కోటు తొడిగింది. కన్నీళ్ళలో మిలమిల కూడా ఏదో కొంత కనిపించింది. కొడుకు నెత్తుకుని ఊరిబయట స్మశానంపక్క నడిచిపోయింది. తరువాత మరి రంగమ్మ ఏమైందో, ఎవరికీ కనుపించలేదు.

కొంతమంది కొడుక్కోసం చనిపోయిందన్నారు. మరికొంతమంది పుట్టింటికివెళ్ళి శుభ్రంగా వుందన్నారు. ఈ రెండింట్లో ఏదైనా అవడానికి అవకాశం కద్దు. ★

ఒక ఆసామీ—భోజనానికి మంచివేళ ఏదో చెబుతారా?

ఘన వైద్యుడు–భాగ్యవంతునకు ఇష్టం వచ్చినప్పుడు; పేదవానికి సాదం దొరికినప్పుడూను.

తటవర్తి ప్రసాదరావు (హైదరాబాద్)

రంగ నాయకులి నవ్వ

కొ. తిరుమలరావు



ఆ సాయంత్రం మా క్లబ్బులో. చర్చ రాకెట్ల పైనా, అంతరిక్షయానం పైనా జరుగుతూ ఉన్నది. ఇంకా ఎంత కాలంలో గ్రహాలను చేరగలమనే సమస్య తీవ్రంగా చర్చిస్తున్నాము. చివరకు గణపతి రావుగారి అభిప్రాయ మేమిటని అడగక తప్పిందికాదు. ఆయన వెంటనే కొంచెం గంభీరంగా ఈ ప్రశ్న వేశాడు : "భూమిని వదిలి వెళ్లడం తప్ప భూగోళాని కెవరూ రారని మీ రెందు కనుకోవాలి ?" దానికి మేము ఇంచుమించు నిరుత్తరులమే అయి వూరుకున్నామని చెప్పాలి. కాని, శర్మ అందరి కన్నా ముందు తేరుకుని, "ఇటువంటి అతి ముఖ్యమైన సమస్యని మీరే పరిష్కరించాలి గాని మేమేం చెయ్యగలం ?" అన్నాడు అతి వినయంగా. గణపతి రావుగారు కనుబొమలు పైకి ఎగురవేసి కళ్ళు మూసుకున్నారు గాని ఏమీ అనలేదు.

"ఎగిరే సాసర్లూ, కప్పులూ .... " అంటూ ఆచారి మొదలుపెట్టాడు కాని గణపతిరావుగారు అతన్ని పూర్తిచేయనివ్వలేదు. ఇక చాలు నన్నట్లు ఒక చెయ్యి పైకెత్తి, "అవన్నీ ఈ రోజులవి. ఈ భూగోళానికి వచ్చేవాళ్ళు ఇప్పటివాళ్లా ?" అన్నాడు "మరెప్పటి వారని" మే మందరం ఒక్కసారిగా అడిగాము.

"గొంతుక ఎండి ఉంది. కాఫీ త్రాగుదామని ... " గణపతిరావుగారు అర్ధోక్తిలోనే ఆపి గొంతు సవరించుకున్నారు. ఆ తర్వాత ఒక చుట్ట వెలిగించారు. శర్మ ఆయన ఉద్దేశ్యం కనిపెట్టి ఒక కాఫీ తెప్పించాడు

పట్టాభిగారిని గురించి మీరు వినే ఉంటారు. వినకపోయినా ఫరవాలేదు (అన్నారు గణపతిరావు గారు). కలెక్టరుగా రిటైరై చిన్నప్పటినుంచి తనకి ఆసక్తి ఉన్న ఖగోళశాస్త్ర పరిశోధనలో పడిపోయాడు. ఒక టెలిస్కోపుతో ఎప్పుడూ ఆకాశంలోకి చూస్తూ ఉండేవాడు. కొన్ని విషయాలలో ఏమైనా సందేహాలు వస్తే నాతో సంప్రదిస్తూ ఉండేవాడు. నే నిప్పుడు చెప్పబోయే కథ జరగటానికి కొంచెం కాలం ముందు ఆయన హైద్రాబాదుకు బాగా ఉత్తరంవైపున్న ఒక చిన్న వూరిలో తన నివాసం ఏర్పరచుకున్నాడు. ఈ ఊరు కొండల మధ్య చాలా ప్రశాంతంగా ఉండేది. అందులోనూ పట్టాభి ఇల్లు కొండచరియ నానుకొని ఒంటరిగా ఉండేది. మంచి వాతావరణం, తన పరిశోధనలకు సౌకర్యంగా ఉండేదని ఆయనే అనేవాడు. ఇంటిలో ఆయనా ఇద్దరు ముగ్గురు పనివారూ తప్ప వే రెవరూ ఉండేవారు కాదు—ఆయన భార్య కొన్ని సంవత్సరాల క్రితమే చనిపోయింది. పిల్లలిద్దరూ వేరువేరు చోట్ల ఉద్యోగాలు చేసుకుంటూ ఉండేవారు. సరే, అప్పటి కింకా స్పుట్నిక్‌లూ, పయొనీర్లూ కలలో కూడా కనుపించలేదనటం అతిశయోక్తి కాదు. పట్టాభిమాత్రం అంతరిక్షయానంపైన చాలా ఆలోచన చేసినవారిలో ఒకడు. నాకు తెలిసిన విషయాలను అడ చెయిను కుంటూ ఉండేవాడు. పురాణాలలోనూ, కట్టు కథలలోనూ చెప్పబడ్డ విమానయానం గురించి తన సిద్ధాంతాలను ప్రతిపాదించి వాటిపైన వా అభిప్రాయం కోసం ఎదురుచూస్తూ ఉండేవాడు.

ఒకరోజు ఆయన వద్దనుంచి నాకొక టెలిగ్రాం వచ్చింది వెంటనే బయలుదేరి రావలసిందని. మర్నాడే రైలులో రిజర్వేషన్ దొరకడం చేత రాత్రి బండికి ప్రయాణమయ్యాను, ఇదేదో పెద్ద సందేహమే అయివుంటుం దనుకుకుంటూ. నా కంపార్టుమెంటులో నేను తప్ప ఎవరూ లేరనుకుంటూ ఉండగా ఒకాయన హడావుడిగా వచ్చి ఎక్కాడు. ఆయన కూలీకి డబ్బులిచ్చి పంపించాడో లేదో ఇంజన్ కూతవేసి బయలుదేరింది. పెద్ద నిట్టూర్పుతో సీటులో కూలబడ్డాడు ఆయన.


"అదృష్టవశాత్తు రైలు తప్పిపోలేదు," అన్నాను నా సానుభూతి తెలుపుతూ.

"ఏమన్నారు ? ఏమిటి ?" అని కొంచెం అదిరిపడి, "నిజమే ! చాలా ఆలస్యంగా వచ్చాను" అని ఒప్పుకున్నాడు.

ఎంతదాకా వెడుతున్నారని నే నడిగిన ప్రశ్నకు ఆయన యిచ్చిన సమాధానం నాకు కొంచెం ఆశ్చర్యం కలిగించింది సరిగ్గా నేను దిగిన స్టేషన్‌లోనే దిగి పట్టాభి ఉన్న వూరికి వెడుతున్నాడుట. నా గమ్యస్థానం కూడా అదేనని తెలిపాను.

స్పుత్నిక్‌లు, పయొని
మనిషి గ్రహాలను ఎంత కాల
కావడం సహజమే. మనిషికి
రమూ లేదు. అయితే భూగోళ
అని ఎవరైనా ప్రశ్నిస్తే
ఉంచండి.

నీలంగా వెలిగిపోతున్న
దిగిన దానిలోనుంచి బయటికి
ఉన్నా మూసుకళ్లు. అందులో
పాపం! నవ్వంటే జలుబు అను
కొన్నాడో తెలియదుగాని..



"అలాగా ! మీ కక్కడ ఏం పని ?" కొంచెం తీవ్రంగా అడిగాడేమో ననిపించింది.

"ప్రత్యేకమయిన పనేమీ లేదు కాని, నా స్నేహితుడు పట్టాభిని చూడటానికి వెడుతున్నా" నని సమాధాన మిచ్చాను. ఆయన "ఊ !" అని హుంకరించి ఊరుకున్నాడు. ఆయన ధోరణి వింతగా తోచి అడిగాను, "మరి మీరో ?" అని. ఆయన మొదట్లో కొంచెం తటపటాయించాడు. ఆ తర్వాత తెలిసింది నాకు ఆయన ఒక భాషా శాస్త్రజ్ఞుడనీ, ఒక 'పరిశోధన కోసం' ఆ వూరికి వెడుతున్నాడనీ. 'పరిశోధన' అనే మాట వాడినప్పుడు మాత్రం కొంత సందే

ర్గా పాతకాపులైన ఈ కాలంలో
ో చేరగలడన్న ప్రశ్న ఉత్పన్నం
ిలాంటి ఆశ ఉండడంలో అబ్బ
ానికి వచ్చేవాగు ఎవరూ ఉండరా?
సమాధానం చెప్పలేము. అదలా

వస్తువు ఆకాశంలోంచి భూమికి
వచ్చింది ఆ ఆకారం. మనిషిలాగే
మూపోది సరిగ్గా నడిచె త్రిమీద.
కున్నాడో లేక జలుబంటే నవ్వాను

హించాడా అనుకున్నాను. కాని అప్పటికి నే నా విషయం అంతగా పట్టించుకోలేదు. పండిత లోకం నాకు అపరిచితం కాదు. కనుక అతి పురాతన భాషలలో మంచి పాండిత్యం గలవాడని పేరు గడించుకున్న ప్రొఫెసర్ రంగనాయకులు ఈయన తప్ప మరెవరూ కాదని తెలుసుకోగలిగాను. ఈ సంభాషణ జరిగిన తరువాత ఇద్దరం కొంతసేపు మాట్లాడలేదు. "నాకు కొంచెం పని ఉంది" అని ఆయన తన సంచీలోనించి తీసిన ఫోటోలూ, కాగితాలూ తిరగవేస్తూ వాటి పరీక్షలో నిమగ్నుడై పోయాడు. అవి ఏవో భాషా శాస్త్రానికి సంబంధించిన వని గ్రహించాను రెండు మూడు సార్లు పలకరించినా ఆయన సరిగ్గా సమాధాన మివ్వ లేదు. నా కెందుకులే అని వూరుకున్నాను.

మర్నాడు మేము దిగవలసిన ఊరు చేరుకున్నాము. బస్సు ప్రయాణం అక్కరలేకుండా పట్టాభి తన కారు పంపించాడు. ఆయన డ్రైవర్ సీతారామయ్య నాకు కొన్ని దశాబ్దాలుగా తెలుసు. వన్నెంతో వినయంగా పలుకరించి కారు వద్దకు తీసుకువెళ్లాడు. రంగనాయకులు మా వైపు ఒకసారి పరీక్షగా చూసి బస్సు కోసం వెళ్లిపోయాడు సాధారణంగా అయితే ఆయనను కూడా నాతో రమ్మని పిలిచేవాడినేమో కాని రాత్రి ఆయన నాతో ముభావంగా ప్రవర్తించడం నాకు కొంచెం విసుగుపుట్టించింది. అదీ కాక ఆ యన వెళ్లిన తొందర చూస్తే నా కసలు మాట్లాడే అవకాశం దొరికేది కాదనిపించక తప్పదు.

డెబ్బై, ఎనభై మైళ్ల దూరం సీతారామయ్య వంటి డ్రైవరు కొక లెక్కకాదు. దానికి తోడు ఆ ప్రదేశం బాగా నిర్జనంగా ఉందేమో అతి వేగంగా తోలుకు వెళ్లిపోయాడు. పట్టాభిగారు నాకు అంత అవసరంగా పంపిన టెలిగ్రాము లోని అంతరార్థ మేమిటో తెలుసుకుందామని సీతారామయ్యని అడిగి చూశాను. అతనికీ ప్రత్యేకంగా ఏమీ తెలిసినట్లు లేదు. కాని, ఈ హడావుడి అంతా పట్టాభి ఖగోళశాస్త్రపరిశోధనలకు సంబంధించినదనేనని తెలుసుకున్నాను. అంతకు ముందు రోజు ప్రకాశరావని పట్టాభి స్నేహితుడు ఒకాయన కూడా పట్టాభి ఇంట్లో వచ్చి దిగినట్లు చెప్పాడు ఈ ప్రకాశరావును గురించి నేను విన్నాను గానీ మనిషితో పరిచయం లేదు. జియోలాజికల్ డిపార్టుమెంటులో ఒకప్పుడు పనిచేశాడని పట్టాభికి కొంచెం దగ్గర స్నేహితుడనీ తెలుసు. అయినా నే నుండగా పట్టాభి మరొకరి సహాయం ఎందుకు అర్థిస్తున్నాడో నాకు సరిగా బోధపడలేదు.

గుమ్మం దగ్గర పట్టాభి, ఇంచుమించు ఆయన వయసే ఉన్న మరొక అపరిచిత వ్యక్తి నుంచొని ఉన్నారు. ప్రకాశరావు ఆయనే అయిఉంటాడని వూహించడానికి నాకు అట్టేసేపు పట్టలేదు. కుశలప్రశ్న లయిన తర్వాత నాకాయనను పరిచయం చేశాడు. నా పేరు అంతకుముందే అతను విన్నాడుట. నన్ను గురించి చెపూ్త, "గణపతిరావుని కూడా అందుకే పిలిచాను. ఎటువంటి సమస్య వచ్చినా అతన్ని సంప్రదించటం అలవాటని నీ కింతముందే చెప్పానుగా !" అన్నాడు. 'అలాగా!' అని ఆయనవైపు ఆశ్చర్యంగా చూశాడు.

"సరేకాని, ముందు స్నానం, భోజనం కానీ గణపతిరావ్ ! తర్వాత అన్ని విషయాలూ మాట్లాడుకుందాం !" పట్టాభిగారు నన్ను తొందర పెట్టారు. భోజన మయిన తర్వాత కొంతసేపు నిద్రపోవడం నాకు అలవాటు. నేను లేచేసరికి మధ్యాహ్నం మూడు గంటలు దాటింది. కాఫీ త్రాగేందుకు పట్టాభి, ప్రకాశరావులతో క్రింది

పో ల్లో కూర్చున్నాను. అప్పుడు చెప్పాడు పట్టాభి అన్నీ సవివరంగా. వాటి సారాంశం ఇది : మే ముంటున్న కొంపకి అవతల ఒక పెద్ద చదరపు ప్రదేశం ఉన్నది. అక్కడ కొన్ని బ్రహ్మజెముడు పొదలు తప్ప వృక్షవిశేషాలు వేరే ఏమీ లేవు. అసలా ప్రదేశమంతా ఒక ఎడారి వంటిది. చుట్టూ ఉన్న కొండలలో మాత్రం చెట్లు మామూలుగానే పెరిగేవి. ఇది పట్టాభికి కొంచెం వింతగా తోచింది. పరీక్షించి చూడగా అక్కడ కొన్ని శిథిలవిశేషాలు దొరుకుతాయని తెలిసింది. ఆ చుట్టుప్రక్కల ప్రదేశంలో ప్రజలు కొన్ని కథలు చెప్పుకునేవారు. గంధర్వులొకప్పుడు అక్కడకువచ్చి దిగారనీ, వెళ్లేముందు అక్కడ శక్తి నొకదానిని స్థాపించి వెళ్లారనీ, మళ్లీ ఎప్పుడో తిరిగి వస్తారనీ వింతగా చెప్పుకొనేవారు. పట్టాభి వీటిని విన్న తర్వాత మరికొంత ఉత్సాహంగా తన పరిశోధనలను సాగించడం మొదలుపెట్టాడు. సరిగ్గా అంతకు మూడు రోజులకు ముందు అంటే మంగళవారం రాత్రి జరిగిన సంఘటన ఆయనను మా యిద్దరినీ—అంటే నన్నూ, ప్రకాశరావునూ—పిలిపింపజేసింది

ఆ రాత్రి పట్టాభిగారు తన టెలిస్కోపులోకి చూస్తూ ఉన్నాడు. సుమారు పన్నెండు గంటలకు ఆ ప్రదేశం పైన ఒక పెద్ద విమానం వెళ్లిన శబ్దం వినిపించింది. అక్కడివారి కిదేమీ క్రొత్త కాదు ఎందుకంటే విమానాలు అటువైపు తరచూ వెడుతూనే ఉండేవి. ఏమీ తోచక పట్టాభి తన టెలిస్కోపులో ఆ విమానంకోసం వెదకటం మొదలుపెట్టాడు. ఇంతలో ఆ శబ్దం మరీ పెరిగిపోవటమే కాక ఆకాశంలోకి ఏదో ఒక కాంతివంతమైన వస్తువు ఎగిరిపోవడం గమనించాడు చాలా వేగంగా వెళ్లిపోవడంవల్ల టెలిస్కోపులో ఒక మెరుపులాగ కనిపించి మాయమయింది. మళ్లీ వెతికినా కంట అగుపడలేదు. అది పోయిన దారిని పట్టి ఆ బయలుప్రదేశంవైపునుంచి వచ్చిఉండాలని నిర్ధారణ చేసుకున్నాడు పట్టాభి.

తెల్లవారగానే అక్కడికి ప్రయాణమై వెళ్లే ముందు రాత్రి జరిగిన సంఘటనలను గురించి చుట్టుపక్కల వారిని కొందరిని ప్రశ్నించి చూశాడు. వా రందరూ శబ్దం విన్నమాట నిజమే నన్నారు కాని, ఆ కాంతిని గమనించినట్లు ఎవరూ చెప్ప లేదు. ఏదో విమానం కొంచెం క్రిందుగా వెళ్లి ఉందని భావించిన ట్లున్నారు. వీరి నిక ప్రశ్నించి లాభం లేదనుకుని ఆ బయలుప్రదేశానికి వెళ్లారు. కొంతసేపు వెతకగా ఒక లోతైన గొయ్యి కనిపించింది. అది అంతకుముందురోజు అక్కడ లేదు. లోతు వంద అడుగుల వరకూ ఉన్నది. తోడి వేసిన మట్టి చుట్టూ కుప్పలు కుప్పలుగా పడిఉన్నది. విచిత్ర మేమిటంటే ఆ గొయ్యి శుభ్రంగా, యంత్రంతో దొలిచివేసినట్లున్నది అక్కడివా రెవరూ ఒక రాత్రిలో అంత లోతు గొయ్యిని తవ్వడం అసంభవమని పట్టాభి గ్రహించాడు. రాత్రి తను చూసిన విమానం వంటి వస్తువుకూ దానికీ ఏదో విధమైన సంబంధం ఉందనే వూహ తట్టకపోలేదు. తట్టిందో లేదో నాకూ ప్రకాశరావుకూ టెలి

[illegible]

గ్రామ్‌లు పంపించాడు. అంతేకాని తన అనుమానాలను ఆ వూరిలోని వా రెవరికీ తెలుపలేదు.

ప్రకాశరావు రాగానే అక్కడికి వెళ్లాడు. అతనికి తోచిన వింతనే చెప్తాడని పట్టాభి తన కథనాన్ని ఆపి ప్రకాశరావువైపు సాభిప్రాయంగా చూశాడు. ప్రకాశరావు చెప్పినది ఇది : "భూమిలో పాతుక

అదీ కారణం

ఆబస్సులో ప్రయాణీకులు క్రిక్కిరిసి ఉన్నారు. వెనక ఉన్న వారు ముందువాళ్ళకు కనుపించడంలేదు. ఒకామె ఆపసోపాలు పడుతూ లోపలికి చొరబడి నిలబడలేక కూర్చోడానికి జాగా ఇవ్వమని అర్థించింది. మామూలుగానే ఎవరూ చోటుఇవ్వలేదు. ఆమె విసిగిపోయింది. కోపమూ వచ్చింది. నానామాటలూ అంది. చివరికి "మా ఊళ్ళో అయితే ఆడవాళ్ళను చూడగానే లేచి సీటు ఇస్తారు. ఇక్కడి వాళ్ళకు మర్యాదేలేదు. హుఁ ఏం మగవాళ్ళు" అని చీదరించుకొన్నది.

"ఇంత సేపూ మీగొంతు విని మగవాడను కొన్నాము" అన్నది ముందు వరసల్లో నుంచి ఒక కంఠం.

—లీల, లలిత (జమ్మికుంట)

పోయి ఉన్న వస్తువేదో పైకి తోసుకువచ్చి ఉండాలి. బయట నుంచి గొయ్యి తీసిన యంత్ర మేదైనా ఉండిఉంటే దాని జాడ తెలియకుండా పోదుకదా! త్రాడు దింపి గోతి అడుగునున్న మట్టిని పరీక్ష చేసి చూశాను. కనీసం [illegible] లేదు. కాని రేడియో ధార్మి[illegible] తెలిసింది. అందులోనుంచి ఏదో [illegible] ధించిన యంత్రం ఒక బయ[illegible] చూసుక[illegible] పోయిందని నా అనుమా[illegible]

చూసిఉంటాడు. ఇంతకుమైన నేనేమీ చెప్ప లేకుండా ఉన్నాను. గణపతిరావుగారి అభిప్రాయం ఏమిటో వినాలని ఉంది"

నేనేమీ తొందరపడి చెప్ప దలచుకోలేదు. "ఒక సారి అక్కడికి వెళ్లి చూసి వస్తే బాగుంటుం దేమో ? మీ కిప్పుడు ఏమీ పని లేకపోతే వెంటనే ఎందుకు బయలుదేరకూడదు ?"

చాలా మంచి సలహా యిచ్చావని వా రిద్దరూ నన్ను అభినందించారు. అక్కడకు కారు వెళ్లదు కాని దారి శుభ్రమైనదే ఉన్నది. అయిదు కావస్తోందనగా చేరుకున్నాము. ప్రకాశరావుగారు నాకు కొన్ని సాంకేతికమైన విషయాలు చెప్తూ ఉంటే జాగ్రత్తగా వింటూ ఆయనకు నా తోచినవి చెప్పాను. గొయ్యి అనడం కన్నా చాలా లోతైన నుయ్యి అనడం సమంజసమేమోననిపించింది. లైటు వేసి చూస్తే గాని అడుగు కంటికి అందటంలేదు.

హఠాత్తుగా వెనుక ఎవరో "మీ కిక్కడేం పని" అని అరవటం విని అందరం ఉలిక్కిపడ్డాము. కొంచెం ఆశ్చర్యంగా వెనక్కి తిరిగి చూశాను. ప్రొఫెసర్ రంగనాయకులు మా ముగ్గురి వైపూ కోపంగా చూస్తూ నుంచుని ఉన్నాడు. ఆ సాయంత్రపు టెండలో ఆయన కళ్లజోడు అద్దాలు కూడా మెరుస్తున్నాయి.

(గణపతిరావుగారు మాట్లాడటం మానివేసి, గొంతుక సవరించుకున్నారు. "ఈరోజు కాఫీ చాలా బాగుంది" అన్నారు శర్మ మళ్లీ కాఫీ తెప్పించాడు. గణపతిరావుగారు దానిని మెల్లిగా చప్పరిస్తూ కొంత సేపటివరకు కథ ప్రారంభించ లేదు. మేము కొంచెం వత్తిడి చేసేవరకూ ఏదో ఆలోచనలో పడిపోయినట్లు కనుపించారు)

రంగనాయకులు మళ్లీ అదే ప్రశ్నను ఇంకొంచెం కోపంగా అడిగాడు. పట్టాభి, ప్రకాశరావు లిద్దరూ దుడుకుగా సమాధాన మిచ్చేట్లున్నారని గ్రహించి, వారిని నివారించి "అసలు మీకు మాత్రం ఇక్కడ ఏం పని, రంగనాయకులుగారూ ?" అని ఎదురు ప్రశ్న వేశాను. దానితో రంగనాయకులు నీళ్లు నమిలాడు. ఇదే అదను అనుకున్నారు కాబోలు పట్టాభి, ప్రకాశరావు లిద్దరూ అతన్ని డబాయించడం మొదలుపెట్టారు. ఒక చిన్న గొడవ బయలుదేరింది. ముగ్గురూ ఒకరి నొకరు మాట లనుకోవటం ప్రారంభించారు. నేను "ఆగండి !" అని కొప్పడేవరకూ వారి అరుపులు తగ్గనేలేదు.

"ఇలా అసభ్యంగా తిట్లుతిట్టుకొని లాభం లేదు. రంగనాయకులుగారూ ! మొదటి ప్రశ్న మీది గనుక మీకు జవాబు రావడం న్యాయం.కాని మీరు మర్యాదగా అడగలేదు. ఇప్పుడైనా మీకు సమాధానం కావాలంటే మీ ప్రవర్తనకు పశ్చాత్తాపం ప్రకటించడం అవసరం .. " అన్నాను నా మామూలు అధికారపూరితమైన స్వరాన్ని వాడుతూ.

రంగనాయకులు నా మాటల్లోని సత్యం గ్రహించినట్లున్నాడు. ఒక్క క్షణం ఆగి తను తొందరపడి అరచినందుకు చింతిస్తున్నానని గొణిగాడు. నేను జరిగిందంతా క్లుప్తంగా వివరించాను. ఆయన తన కథను చెప్పడం మొదలుపెట్టాడు. దాని సారాంశం యిది: సుమారు సంవత్సరం ముందు ఆయన కొక పురాతనమైన మట్టిఫలకం దొరి

కింది. దానిపైన భాష, "హరప్పా మొహంజో దారో" భాషలకు సంబంధించినదైనా రంగనాయకులు తన పాండిత్యాన్నంతా ఉపయోగించి, చదివి పారేశాడు. ఆ చదివిన విషయం అత్యాశ్చర్యకరంగా ఉండడంచేత ఎవరికీ తెలియనివ్వలేదు. మేమున్న ప్రదేశం అందులో వర్ణించబడి యుండుటచేత తన పరిశోధనల కోసం అక్కడకు వచ్చానని చెప్పాడు.

'పరిశోధనలు' అన్నప్పుడు రైలు బండిలో ఆయన సంకోచం జ్ఞాపకం వచ్చి రంగనాయకులు ఏదో దాస్తున్నాడనే అనుమానం నాకు కలిగింది. వెంటనే నిలదీసి అడిగాను. ఆయన ఏదో చెప్పబోతూండగా పట్టాభి ఉండబట్టలేక తను చూసిన వింతను గురించి చెప్పాడు. ఆ గోతి విషయంలో తన అనుమాన మేమిటో కూడా చెప్పాడు. రంగనాయకులు ఆశ్చర్యానికి అంతులేదు.

"ఇంత జరిగిం తర్వాత మీకు నిజం చెప్పక తప్పదు. నేను చదివినదంతా కేవలం కథే అనుకున్నాను. కాని మీరు చెప్పిన దాన్ని బట్టి చూస్తే అందులో నిజం లేదనటానికి వీలులే దనిపిస్తోంది. అసలు విషయం .... " ఆయన మాటకు అడ్డు వచ్చాను.

"ఈ ఎండలో నిలుచుని మాట్లాడే బదులు సావకాశంగా ఎక్కడికైనా పోయి అన్ని విషయాలు చర్చించుకోవచ్చు." నా సలహా అందరికీ నచ్చింది. అందరం కలిసి పట్టాభి ఇంటికి చేరుకున్నాము. రంగనాయకులు మళ్లీ తన కథ ప్రారంభించాడు.

"ఆ భాష అతిపురాతనమైనదని ఇంతకు మునుపే చెప్పాను. కనీసం అయిదువేల సంవత్సరాల వెనుకటిదని నా అభిప్రాయం. దీనికి వ్యతిరేకమైన అభిప్రాయాలు కొన్ని ఉన్నాయనుకోండి. కాని మన కిది అప్రస్తుతం. దాన్ని అర్థం చేసుకోగలిగినవారు ప్రపంచంలో నేను తప్ప ఇంకెవరూ లేరనుకుంటాను. నేను చదివిన కథ వ్రాయబడిన కాలంలో ఇక్కడ వో చిన్న రాజ్యం ఉండేది. ఈ ప్రదేశం దాని ముఖ్యపట్టణంలోని భాగం అనటానికి బలమైన ఆధారా లున్నాయి.

"ఒకరోజున ఆకాశంలోనుంచి ఎవరో కొందరు విమానంలో దిగటం, అప్పటి రాజును కలుసుకొనటం, ఆ వ్రాతలో వివరింపబడి ఉంది. అలా ఆకాశంలోంచి దిగినవారు తాము పాలవెల్లికి ఒక వైపున్న నక్షత్రమండలినుంచి పాలవెల్లికి అవతల అంచున ఉన్న మరొక నక్షత్రమండలి వద్దకు చేసే ప్రయాణంలో అక్కడక్కడ ఉన్న గ్రహాలలో మజిలీలు చేస్తూ వెడుతున్నట్లు తెలిపారు. వ్యవధి అధికంగా లేకపోవటంవల్ల కొన్ని రోజులు మాత్రం ఆగి మళ్లీ ప్రయాణం మొదలు పెట్టారు. వారు మళ్లీ తమ స్వంతచోటుకి తిరుగు ప్రయాణం చేసేటప్పుడు భూమిని చూసుకుని వెళ్లగలమని చెప్పినట్టు తెలుస్తోంది. ఏ సంవత్సరంలో ఏ రోజున వస్తారో కూడా లెక్క వేసి చెప్పినట్లు వ్రాసి ఉంది. వారు ఈ ప్రదేశంలోనే దిగటానికి ప్రత్యేకమైన కారణాలు ఏవీ లేవు ఏదో వీలు చూసుకుని దిగారు. తమ సౌకర్యం కోసం ఈ ప్రదేశంలోనే ఒక యంత్రాన్ని నేల స్థాపించి వెళ్లేటందుకు అక్కడి వారి అనుమతిని తీసుకున్నారు. దాని ఉద్దేశ్యం ఏమిటో ఆ ప్రాంతంలో అప్పుడున్న ప్రజలకు సరిగా అర్థం కానట్లుంది. కాని, అంతరిక్షం నావికులు తిరిగి రావటానికి కొన్ని యుగాలు పడుతుందని మాత్రం వారికి తెలుసు. ఆ నావికులు అవసరాలను బట్టి చేసుకున్న ఏర్పాట్లలో ఇది ఒకటని తృప్తిపడి ఉంటారని నా నమ్మకం. మొత్తానికి అక్కడ ప్రజ లీ ప్రయాణికులను చాలా ఆదరించి పంపారని గట్టిగా చెప్పవచ్చు.

"ఇదంతా ఒక కట్టుకథలాగ ఉన్నదని ఎవరైనా అంటారు. సాధారణంగా నాకు ఇటువంటి వాటిపైన నమ్మకం లేదు కాని శిథిల విశేషాలు ఏమైనా దొరుకుతాయని ఇక్కడికి వచ్చాను. పట్టాభిగారు చెప్పినది వింటే ఇందులో కొంత నిజం ఉందనిపించి తీరుతుంది. అసలు నాకు తెలియకుండానే నేను ఆ కథను నమ్మే ఉంటాను అందుకే గణపతిరావుగారు నన్ను ప్రశ్నించినప్పుడు కొంచెం తికమక పడటం జరిగింది. అప్పటి కాలమాన పద్ధతులు వేరే అయినా ఆ తిరుగు ప్రయాణపు తేదీని మన కాలెండర్‌లోకి మార్చాను. సరిగ్గా ఈ రాత్రి గాని, రేపు పొద్దున గాని ఆ నౌక భూమిని చేరుకోవాలి. అందుకే నేలలో పాతిన యంత్రం అంతరిక్షంలోకి వెళ్లిపోయి ఉంటుంది. ఎవరైనా దిగుతారేమో కూడా!

"ఒకవేళ దిగా రనుకుందాం. వారికి నాకు వచ్చిన భాష తప్ప రాదుకదా. నేను తప్ప వారితో ఎవరు మాట్లాడగలరు ? ఒక్క మాటలో చెప్పాలంటే భూలోకానికీ, వారికీ కల సంబంధ మంతా నాలోనే ఇమిడిఉంది."

రంగనాయకులుగారు సగర్వంగా మమ్మల్నందరినీ కలయచూశాడు. ప్రకాశరావుగారి కీ ధోరణి కోపం తెప్పించటం గమనించి నేను చప్పున "మీ పాండిత్యాన్ని మేము కాదనటంలేదు. ఈరోజు రాత్రి మన మంతా అక్కడికి వెళ్దాం. ఒకవేళ ఆకాశంలోంచి ఎవరేనా దిగుతే మీకు నచ్చిన భాష ద్వారా సంప్రదించే హక్కు మీకు ఉంది. మాకు వారిని పరిచయం చేసే బాధ్యత గూడా మీకు ఉంది. ఒప్పుకుంటారా" అని అడిగాను. రంగనాయకులుగారు నా మాటలకు ఉబ్బిపోయి నే చెప్పినట్లే చేస్తా నన్నాడు. ప్రకాశరావుగారికి ఒక అనుమానం కలిగింది. "అంతదూరంనుంచి వచ్చిపోయే వాళ్లనిగురించి ఆ ఒక్క పలకపైన తప్ప ఇంకెక్కడా లేదేమండీ ? పోనీ అవన్నీ నశించాయి అనుకున్నా, ఇవాళో రేపో రాబోయేవారు అంతరిక్షయానం సాధించినవారు, భూగోళానికి కనీసం రేడియోద్వారానైనా కబురు చేయరంటారా ? మీరు అనువదించిన పార్య భాగాన్నే మళ్లీ పరిశీలించ గోరుతాను. వేరే విశేషాలేమైనా తెలుస్తాయేమో !" రంగనాయకులు గారికి కోపం వచ్చేసింది. "ఆమాత్రం నాకు తెలీదంటారా ? చాతనయినంత మటుకు చేశాను వీలైతే మీరే చూసుకోండి" అని తన సంచిలోంచి కొన్ని కాగితాలు తీసి అందులో ఒక పెద్ద ఫోటో ప్రకాశ్ గారికి విసురుగా అందిచ్చాడు. దానికి కాపీని నాకు కూడా ఒకటి ఇచ్చాడు. అది ఆ మట్టిపలకమీద ఉన్న వ్రాత ఫోటో. నేనొక్కక్షణం పరిశీలించి ఆయనకు

తిరిగి ఇచ్చేశాను. ప్రకాశ్‌గారు కూడా బిక్క మొహం వేసి నన్ననుసరించారు

రంగనాయకులుగారు ఆ ఊర్లోనే ఒక సత్రం వంటి దానిలో బస ఏర్పరచుకున్నట్లు చెప్పాడు. పట్టాభి బలవంతంమ్మీద ఆయు నింట్లోకి మార టానికి ఒప్పుకున్నాడు. సీతారామయ్య వెళ్లి సామాను తెచ్చుకొచ్చేశాడు.

మేమంతా ఇంటినుండి బయలుదేరేటప్పటికి ఎనిమిది కావచ్చింది. దారిలో రంగనాయకులు ఆ పాతభాషకు సంబంధించిన విషయాలు కొన్ని చెప్పాడు కొంచెం ఆత్మస్తుతికి అలవాటుపడ్డ వాడు కనుక తన ప్రజ్ఞను తనే పొగడుకొన్నాడు ఆ గోతిని చేరుకున్న తర్వాత కూడా ఆయన తన ఉపన్యాసం ఆపలేదు. తను చెప్పిన నగరం భూమి కింద పాతుకుపోయి ఉండవచ్చునని కొన్ని కారణాలు వివరించాడు. నేను చుట్ట కాలుస్తూ ఆయన మాటలకు ఊ కొడుతూ ఉండిపోయాను తక్కినవారు విసుగెత్తి దిక్కులు చూస్తూ ఊరుకున్నారు. చుట్ట పారేసిన కొంతసేపటికి ఎప్పుడు పట్టిందో సన్నటి నిద్ర పట్టింది.

"గణపతిరావు !" అంటూ పట్టాభి నా జబ్బ పట్టుకుని ఆడించేసరికి మెళుకువ వచ్చింది.

"అదిగో అటు చూడండి !" రంగనాయకులు ఉత్సాహంగా చేత్తో చూపిస్తున్నాడు. పలుచని వెన్నెలలో ఆ బయలంతా కనుచూపు మేరవరకూ స్పష్టంగా కనిపిస్తోంది. పైకి చూశాను. ఆకాశం లోంచి నీలంగా వెలుగుతున్న వస్తువొకటి వేగంగా దిగుతోంది చూస్తూ ఉండగానే మాకు వందగజాల దూరంలో నేలమీద వాలింది మిణుగురు పురుగులాగ ప్రకాశిస్తోంది. ఆకారం బొంగరం తలని పోలి ఉన్నదనవచ్చు బొంగరం తిరిగితే వచ్చే ధ్వనే వస్తోంది. మే మందరం ఉన్నచోటనుంచి కదల్లేక చూస్తూ ఉండిపోయాం. రెండు మూడు నిమిషా లయింతర్వాత అనుకుంటాను ఆ వస్తువు పై భాగంలో ఒక చీలిక ఏర్పడి వెడల్పయింది అందులోంచి ఒక వింత ఆకారం బయటి కొచ్చింది. సుమారు ఆరు అడుగుల ఎత్తు మనుషుల కున్నట్టు రెండు కాళ్లు, రెండు చేతుల వంటి అంగాలు ఉన్నాయి. కాని, తల కోలగా పొడుగ్గా, నున్నగా కనిపించింది. కొన్ని క్షణాలు ఆ విమానం వద్దనే నిలబడి ఆ తరువాత మా వైపుకి రావడం మొదలుపెట్టింది ఆ ఆకారం. నేను అందరికన్నా ముందు ధైర్యం చేసి ఎదురుగా వెళ్లాను నా వెంటనే రంగనాయకులు కూడా వచ్చాడు. కొంచెం సమీపంలోకి వచ్చిం తర్వాత తలకి మూడు కళ్ళు ఉండటం గుర్తించాను ఒంటిమీద మామూలు దుస్తులు కాక అదొకవిధంగా మెరిసే సూటు ధరించడం గమనించాను. (తరచు ఆకారం అనే బదులు వ్యక్తి అనే మాట వాడుతాను) ఇది మీ రందరూ గుర్తించాలి. మూడో కన్ను నుదురుమీద ఉందనుకుంటారేమో. సరిగ్గా నడి నెత్తిమీద ఉంది. ఒకరికొకరికి అయిదారు గజాల దూరం ఉందనగా అందరం ఆగిపోయాం. రంగనాయకులు ఇంకా దగ్గరికి వెళ్లి తన చేతిలోని ఫోటో జంకుగా ఆ వ్యక్తివైపు చాపాడు ఏమనుకున్నాడో ఆ వ్యక్తి

రంగనాయకులి నవ్వు

ఆ ఫోటోను గ్రహించాడు. చేతికి మూడే వ్రేళ్ళు ఉండటం గమనించాను. కొంతసేపు దాన్ని పరీక్షించి మాకు అర్థంకాని శబ్దాలు కొన్ని చేశాడు. నేను వెంటనే ఆ ఫోటోలో కనిపించే భాష మాట్లాడుతున్నాడని గ్రహించి రంగనాయకులుతో చెప్పాను. రంగనాయకులు నావైపు తిరిగి "గణపతి రావుగారూ ఆ భాష చదవగలను గాని మాట్లాడడం రాదు. ఇప్పుడేం చేయాలి" అనడిగాడు. "కాగితంపైన వ్రాస్తే సరిపోతుంది" అన్నాను తడుముకోకుండా. రంగనాయకులు తక్షణం కలం తీసి ఆ ఫోటో వెనుక ఏదో వ్రాసి ఇచ్చాడు. దాన్ని పరీక్షించిన ఆ వ్యక్తి సంభ్రమంతో రంగనాయకుల వద్దనుంచి కలం తీసుకొని తను కూడా ఏదో వ్రాసి యిచ్చాడు. రంగనాయకులు ఆ వ్రాతని చదివి మళ్లీ ఏదో వ్రాసి ఆ వ్యక్తి కందించాడు. ఇలా రెండు మూడు సార్లు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. పట్టాభిప్రకాశరావులు ఇద్దరూ కూడా మా వద్దకు వచ్చి నిల్చున్నారు. ఏమి జరిగిందో సరిగ్గా చెప్పలేను. కాని ఆ వ్యక్తి రంగనాయకులు వ్రాసిన దానిని చదివి ఒక్కసారిగా ఆ ఫోటోను అవతలికి విసిరి గబగబ తన విమానం వద్దకు పరుగెత్తిపోవటం, క్షణంలో దానితో అంతరిక్షంలోకి అంతర్ధాన మయిపోవటం చూసి విస్తుపోయాం.

"ఏమిటి? ఏమి జరిగిందని" రంగనాయకులు చుట్టూ మూగాం. 'నాకూ అదే తెలీటంలేదు' అన్నాడు రంగనాయకులుగారు బాధగా. నేను తక్కినవారిని ఊరుకొమ్మని నా అభిప్రాయం వెలిబుచ్చాను - రంగనాయకులు వ్రాసిన దేదో చదివి ఆ వ్యక్తి జడుసుకుని ఉంటాడని. వారు నాతో ఏకీభవించక తప్పలేదు. ఆ రాత్రి అంతా అక్కడే గడిపాము. కాని ఆ విమానం మళ్లీ కనిపించలేదు. బరువుగా ఇంటికి తిరిగి వెళ్లిపోయాం. రంగనాయకులు ఆ వెనుక వ్రాసిన దంతా నాకు వివరించి చెప్పాడు ముందు స్వాగతం అని వ్రాసి మేం మీ రాకను ఎదురు చూస్తున్నామని తెలియజేశాడు ఆ భాష తనెందుకు మాట్లాడలేకపోతున్నాడో స్పష్టంగా చెప్పాడు. ఆ వ్యక్తి కొన్ని ఏళ్ళముందు తామటు వెళ్ళినట్టు అప్పటి భాషను తాను క్షుణ్ణంగా నేర్చుకున్నట్టు వ్రాశాడు అప్పటి నాగరకత పూర్తిగా నశించి శిథిలమయి పోయిందని చెప్పిన తర్వాత రంగనాయకులు పట్టాభిగారు మొదట చూసిన విషయం అడిగాడు దానికి సమాధానం ఇలా వచ్చింది వారు ఆ యంత్రం ద్వారా భూమిపైన వాతావరణం మొదలైనవి తెలుసుకోటమే కాక వారు భూమిని సమీపించే సమయానికి అది పైకి ఎగసిపోగా దాని ద్వారానే తాము భూమి మీదకు దిగగలిగినదీ లేనిదీ తెలుసుకున్నారు. తమ నౌక భూమికి కొన్ని వేల మైళ్ల పైన పరిభ్రమిస్తూ ఉంటే భూమిపైన పరిస్థితులను మానవుల ద్వారానే అవగాహన చేసుకొని తక్కిన వారిని పిలుచుకొని వచ్చేందుకు ఆ

ఆనంద సమయాలను ఇంకా ఆనందప్రదం చేయండి

శుభాకాంక్షలను లేక అభినందనలను 'గ్రీటింగ్స్ టెలిగ్రాము' ద్వారా పంపండి.

ఇలాంటి టెలిగ్రాములు ప్రత్యేకమైన సచిత్ర కాగితాలమీద, ఆకర్షణీయమైన కవర్లలో అందజేయబడుతాయి.

స్వకీయ, సాంఘిక వ్యవహారాలకు సరిపోయే నిర్ణీతమైన శుభాకాంక్ష సందేశాలు అనేకం వున్నాయి: సందర్భోచితమైన సందేశాన్ని పంపవచ్చు.

సాధారణ గ్రీటింగ్స్ టెలిగ్రాముకు కనీస రుసుము 50 న. పై. అటుపైన ప్రతి మాటకు 7 న. పై. చొప్పున చెల్లించాలి.

డీలక్స్ సర్వీసు

నిర్ణీత వాక్యాలతో కాక, మీ సందేశానికి యింకా సాన్నిహిత్యరూపం చేకూర్చాలంటే, అందుకు డీలక్స్ టెలిగ్రాము సౌకర్యం వుంది.

మీ యిష్టంవచ్చిన సందేశం వ్రాసి, 'డీలక్స్' అని సూచిస్తే చాలు. మీ టెలిగ్రాము ప్రత్యేకమైన గ్రీటింగ్స్ కాగితంమీద అందజేయబడుతుంది.

మీ సందేశాన్ని గ్రీటింగ్స్ లేక డీ లక్స్ టెలిగ్రాముల ద్వారా పంపండి

తంతి. తపాలా శాఖ

DA 60/643

రంగనాయకుల నవ్వు

చిన్న విమానంలో వచ్చారని చెప్పాడట, ఆ వ్యక్తి. ఆ సందర్భంలో ఆ వ్యక్తి వేసిన ప్రశ్న రంగనాయకులకి కొంచెం ఆశ్చర్యం కలిగించింది. 'మనుష్యులలో నవ్వు ఉన్నదా ?' అని ఆ ప్రశ్న. దానికి రంగనాయకులు వచ్చిన నవ్వుని ఆపుకుని 'ఎందుకు లేదు ? ఎప్పుడో అప్పుడు అందరికి నవ్వు పుట్టుకు వస్తుంది !" అని జవాబిచ్చాడుట. అంతే, ఆ వ్యక్తి మాయమయ్యాడు.

ఆ తరువాత ఎన్నిసార్లు చూచినా ఆ విమానం మళ్లీ కనిపించలేదు. రంగనాయకులు మాత్రం ఆ ఫోటో వెనుకవైపు వ్రాసిన 'సంభాషణ' పరీక్షిస్తే ఏదేనా ఆధారం దొరుకుతుందేమోనని ఎప్పుడూ దానిని ముందు వేసుకుని కూర్చునే వాడు. పట్టాభి, ప్రకాశరావు లిద్దరూ రంగనాయకులుదే ఏదో తప్పు ఉన్నదని సణిగేవారు. చివరకు వారి అనుమానమే నిజమని తేలింది. ఆ పాత భాషలో జలుబుకు, నవ్వుకు ఉన్న మాటలు ఇంచుమించు ఒకే రకంగా ఉంటాయిట. ఆ వ్యక్తి అడిగినది, జలుబు విషయం. రంగనాయకులు అది నవ్వు అనుకున్నాడు. ఆ జలుబంటే ఆ అంతరిక్ష నావికులకి విపరీతమైన భయం ఉండి ఉండాలి. జలుబు వంటి భయంకరమైన వ్యాధి ప్రబలంగా ఉన్నచోట దిగే బదులు వెళ్లిపోవటమే మేలు అని వా రనుకుని ఉంటారు.

కొన్ని రోజుల తర్వాత ఎవరి దారిని వాళ్ళు వెళ్లిపోయాం. భాషా పరిశోధనలో అశ్రద్ధ కూడదని రంగనాయకులుని మందలించి పంపాను.

గణపతిరావుగారు తన కథ ముగించారు.

"ఈ సంగతి మీకు తప్ప వే రెవరికీ నిజంగా తెలియలేదా ?" మాలో ఎవరో ప్రశ్న వేశారు.

"లేదు" అన్నారు గణపతిరావుగారు.

"నా కొక సందేహం కలిగిందండీ" శర్మ ఇంకా అతివినయంగానే మాట్లాడాడు. "నౌక తిరిగి వెళ్లి రావటానికి అన్నివేల యేళ్ళు పట్టినట్లయితే అందులోనివారి సంగ తేమిటి ? ఆ వ్యక్తి అన్ని రోజులు బ్రతికాడా ?"

గణపతిరావుగారు అవహేళనగా ఇలా అన్నారు:

"నీకు వైజ్ఞానిక విషయాలు తెలిసినట్లు లేదు. ఐన్‌స్టయిన్ సిద్ధాంతాల ప్రకారం కాంతి వేగం కన్నా వేగంగా వెళ్లగలిగితే కాలమానమే మారిపోతుంది. మరొక కప్పు కాఫీ ...... ★



కథకులే అయినా, వ్యాసరచయితలే అయినా లక్ష్యం ఏమిటన్నదే ప్రశ్న. విశ్వశ్రేయః కావ్యం అని పెద్దలు అన్నారు. తోడి మానవులను బాధించే సమస్యలతో బాధపడుతూ, తోడిమానవుల శ్రేయస్సు కాంక్షించి, పరిష్కారమార్గం చూపినా చూపకున్నా, వారి కష్టసుఖాలను హృదయంగమమైన విధంగా చిత్రించడమే రచయితల కర్తవ్యం. కళలు అన్నీ మనుషులకొరకే అన్నది నిర్వివాదమైన అంశం. ఇటీవలికాలంలో వచ్చే రచనలు పరిశీలిస్తూన్న కొలదీ మగవారిలో కన్న మగువలలోనే ఈ దృక్పథం అధికంగా ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ఈ వ్యాసరచయిత్రి తమ మాటల్లో స్పష్టపరిచినదీ అదే.


ఈమధ్య అనేకమంది స్త్రీలు పత్రికల మూలంగాను, గ్రంధరూపంగాను తమ రచనోత్సాహాన్ని వ్యక్తపరుస్తూండడం సంతోషింపదగిన విషయం. గృహకృత్యాలలోనే కాలమంతా గడిపివేయకుండా ఏదో విధంగా తీరిక కల్పించుకొని తమకు కలిగిన భావాలను వ్యాసరూపకంగానో, కథలరూపకంగానో, లేక ఏ ఇతర సాహిత్యరూపకంగానో వెలువరిస్తున్నారు. ఈ రచనలలో మనకు మహోదాత్తమైన భావసౌందర్యం కాని, భాషాశైలికాని గోచరించక పోవచ్చును అయినప్పటికి అవి వారి స్వంతభావాలు స్వంత రచనలు. తమకు చేతనైనవిధంగా ఆలోచించి తమ అభిప్రాయాలను, అభిరుచులను ఇతరులకు అందజేస్తున్నారు వారు ఎవరూకూడా ప్రారంభంలోనే మహారచయిత్రులు కాలేరు. వారు ఎంచుకొనిన పథం సక్రమమైనదే కనుక, వారిని తగినవిధంగా ప్రోత్సహిస్తే అనతికాలంలోనే మంచిరచనలు చేయగలరు. ఈ పత్రికాసంపాదకులు ఈ విషయాన్ని గమనించి అందరకూ అవకాశ మిచ్చి ప్రోత్సహిస్తున్నారు వనితాలోకానికంతా ఏ ఒక్క బుద్ధిమంతురాలినో చక్రవర్తిని గాచేసి ఆమె భావాలతోనే నిత్యం పాఠకలోకాన్ని పీడించకుండా ఉత్సాహముున్నవా రందరకూ ఇక్కడ ప్రోత్సాహం లభిస్తోంది. నిజమే! క్రొత్తవారు రావాలి. క్రొత్త రచనలు కావాలి. పాతవారు కొత్తవారిని ఆహ్వానించాలి. పత్రిక నిత్యనూతనంగా శోభించాలి.

వనితల వ్యాసాలను అనేక వాటిని చదివిన పిదట నాకు కలిగిన అభిప్రాయాలను కొన్నింటిని సూచ

నల రూపంలో అందజేస్తాను. సోదరీమణు లంతా వాటిని సహృదయతతో స్వీకరించి తాము వ్యాసరచనకు పూనుకొనేప్పుడు జ్ఞప్తియం దుంచుకొంటే అనేక లోపాలు తొలగిపోగలవని ఆశిస్తాను. ఈ సూచనలవలన ఏ సోదరీమణి కొంతైనా ఉపయోగం పొందినా సంతోషిస్తాను.

కావ్యానికి విశ్వశ్రేయస్సే పరమాశయమని మన పూర్వికులు నిర్ణయించారు. వ్యాసరచనా విషయంలో కూడా ఇది నిజమే. మనవ్యాసంవలన కొంత ఉపయోగం పాఠకులకు కలగాలి. ఉపయోగం అంటే కేవలం భౌతికమైన ఉపయోగమే కాకపోవచ్చును. ఆధ్యాత్మికంగానో, మానసికంగానో, సాంఘికంగానో, పాఠకుడు కొంత మేలుని పొందాలి. తన జీవితానికి ఉపయోగించే ఒక సలహాను, కాని తన మనస్సు వికసించడానికి తనదృష్టి విశాలమవడానికి ఒక ఉన్నతాశయాన్నికాని వ్యాసమువలన పాఠకుడు గ్రహించకలిగి ఉండాలి. అయితే అనేక వ్యాసాలలో ఈ ప్రయత్న మేమీ మనకు కనుపించదు. ఉత్తమమైన విజ్ఞానాన్ని పాఠకులక అందచేసినా వ్యాసకర్త ఆశయం ఫలిస్తుంది. ప్రపంచంలో అనేక రంగాలలో అశేషమైన విజ్ఞానం సంపాదితమై ఉంది అన్ని రంగాలలోను అందరకూ సమగ్రమైన పాండిత్యం ఉండదు. సాధారణంగా ఒక్కొక్క రంగంలో ఒక్కొక్కరు కృషిచేస్తారు. అందువలన వ్యాసరచనద్వారా తాము ప్రత్యేకత సంపాదించిన విజ్ఞానవిభాగంలోని ముఖ్యాంశాలను ఇతరులకు తెలియచేయవచ్చును. అదేవిధంగా మరొక రంగంలో కృషిచేసినవారు తమ విజ్ఞాన విషయాలను మనకు సూక్ష్మంగా తెలియపర్స్తారు ఈ విధంగా వ్యాసరచనమూలకంగా పరస్పరం విజ్ఞానబోధ చేసికొనవచ్చును. నేటికీ ఇంకా మన దేశంలో చదువుకున్న ఆడవారు చాలా తక్కువే. గృహకృత్యాలలో కాలంగడిపే మధ్యతరగతి మహిళల తీరికసమయాలలో వారికి ఈ విధంగా పత్రికావ్యాసాలద్వారా విజ్ఞాన బోధ జరగడం చాలా అవసరం.

వ్యాసరచనకు పూనుకొనేటప్పుడు వ్యాసకర్త ఒక సందేశాన్ని పాఠకులకు వినిపించాలి. ఆ సందేశం పాఠకుల మనస్సులలో స్థిరపడడమే ఆ వ్యాసానికి లక్ష్యంగా ఉంటుంది. వరకట్నం పోవాలి, కల్లు త్రాగకూడదు, సిగరెట్లు కాల్చకూడదు మొదలైన సందేశాలన్నీ మనం వింటూనే ఉన్నాం. అయితే సందేశాలను ఒక పెద్ద నినాదంగానో, బ్రహ్మాండమైన నీతి బోధనరూపంలోనో, ఉపన్యాస ధోరణి



లోనో ప్రజల మనస్సుల్లో పాతిపెట్టజూడడం అట్టే అంత మంచిపద్ధతి కాదు. చూడండి సిగరెట్లు కాల్చవద్దు అన్న సినిమా ప్రకటనవలన ఎంతమంది మనసులు మారతాయి? ఏమైనా ఈ సందేశాలన్నీ సామాన్యమైనవి—అవి మన భౌతికప్రవర్తనకు సంబంధించినవి. వాటికన్న మన ఆంతరంగిక జీవితానికి సంబంధించిన సందేశాలు ముఖ్యం. మానవుడు ఉన్నతమైన ఆశయాలను ఏర్పరచుకొని, నిష్కళంకమైన జీవితాన్ని గడిపేందుకు ఉపకరించే సందేశాలుకూడా కావాలి. తమ రచనలద్వారా ఇటువంటి దివ్య సందేశాలను మానవకోటికి అందించడంవల్లనే గాంధిజీ, వివేకానంద, టాల్‌స్టాయ్, రాధాకృష్ణన్, బెర్నార్డ్‌షా మొదలైనవారు మానవహృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకొన్నారు. ఈ సందేశాలను పొడి మాటలతో, కుండ బ్రద్దలుకొట్టినట్లుగా గాని, నీతిబోధన చేసినట్లుగా గాని, వినోదంగా గాని చెప్పడం అంత మంచి పద్ధతి కానేరదు. వ్యాసాలు చదివినవారి హృదయాలలోని మానవత్వం మేల్కొని, నవ చైతన్యం కలిగి వారిలో క్రమంగా సహజ పరివర్తన కలిగేట్లుండాలి ఈ సందేశ విధానం.

సుందరమైన భాష వ్యాసానికి అమూల్యమైన అలంకారం. ఇతరభాషల విషయం నాకంత తెలియదు కాని మనభాషలోని తీయదనం నాకు బాగా తెలుసును. మన భావాలను ఎంతో మృదువుగా, మధురంగా మన భాషలో మలచవచ్చు. ఈ భాషాసౌందర్యం అలవడడానికి హృదయపూర్వకమైన సాహిత్యకృషి అవసరం. నిరంతర సాహిత్యవ్యాసంగం వలన మహాగ్రంథ పఠనం వలన కొంతవరకు ఈ కృషి ఫలించవచ్చును. ఆధునిక కావ్యాలనేకాక పదాలను అతిసుందరంగా వాడిన ముక్కుతిమ్మన, తిక్కన, శ్రీనాథుడు, పోతన మొదలైన కవిశ్రేష్ఠుల రచనలను కూడా చదవాలి.

వ్యాస రచనలో మరొక ముఖ్యమైన అంశం విభాగశీలము. ఒకవంక వ్యాసం ధారావాహికంగా ఉంటూనే, వేనికదిప్రత్యేకత కలిగి అనేక భావాలు స్పష్టంగా తెలియాలి. భావసమన్వయమేకాని భావ సంఘర్షణ ఉండకూడదు. ఈవిధంగా వివిధ భావాలను, రచయిత తన ధారాశుద్ధితో, ఒక మహాసందేశం కలిగిన వ్యాసంగా రూపొందించాలి అప్పుడు వ్యాసం రత్నాలు పొదగబడిన స్వర్ణ హారంలా శోభిస్తుంది.

రచనలో సౌమ్యత, వ్యాసకర్తయొక్క వ్యక్తిత్వాన్ని వెల్లడిస్తుంది. మన రచనల్లో కొన్ని సందర్భాలందు కొంతమందిని విమర్శింపవలసి వస్తుంది. ఈవిధంగా నిజంగా విమర్శ కావలసివచ్చినచోట అది ప్రయోజనకరంగా ఉండేట్లు వ్యక్తిగత ద్వేష భావాలకు సంపూర్ణంగా అతీతంగా ఉండే విధంగాను వ్రాయాలి. ప్రియస్నేహితుని దోషాన్ని తియ్యటిమాటలతో తెలియజెప్పి అతన్ని సంస్కరించే రీతిని విమర్శ చేయాలి. గాంభీర్యం, నిష్పాక్షికత్వం, సంఘ శ్రేయస్సు, సౌమ్యత—విమర్శనకు మార్గదర్శకాలు.

వ్యాస రచనయందు ఏవో నాకు తోచిన కొన్నింటిని మాత్రం సూచించాను. ఇంకా మంచి సూచనలను ఎవరైనా చేస్తే వనితలలో వ్యాస రచయిత్రులకు గొప్ప మేలు చేసినవారవుతారు.

☆

పాకశాల

మధ్యాహ్నం టిఫిన్

15—2—61 వ తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రిక సంచికలో ఆర్. స్రామాజ్యమ్మగారు (పెనుమాక) వారం రోజులు నిల్వ ఉండే మధ్యాహ్నం టిఫిన్‌కొరకు వనితావాణి ద్వారా ఎవరినన్నా తెల్పమని వ్రాశారు. నాకు తెలిసినవి కొన్ని చెబుతాను. చేసి చూడండి.

తట్టై

నేను రాయబోయేది కేరళ దేశంలో చాలా మంది చేసుకుంటారు. వాటిని "తట్టాయ్" అని అంటారు. కావలసిన సామానులు :—ఎనిమిది గ్లాసుల బియ్యం, ఒక గ్లాసుడు మినప్పప్పు, రెండు చారెడులు (అంటే చేతినిండా ఎన్నొస్తే అన్ని చారెడు అన్నమాట—అలాగా రెండు అన్నమాట) సెనగపప్పు. ముందుగా గ్లాసుడు మినప్పప్పు ఎర్రగా కమ్మని వాసన వచ్చేవరకూ వేయించి, ఎనిమిది గ్లాసుల బియ్యంలో పోసి పిండి ఆడించాలి. సెనగపప్పు నీళ్లలో నానవేసి, నానాక నీరంతా ఓడనిచ్చి, పిండిలో వేసి, కొద్దిగా కారం, తగినంత ఉప్పు, కొంచెం నెయ్యి వేసి గట్టిగా పూరీపిండి మాదిరి కలపాలి. కుంపటిమీద మూకుడు పెట్టి నూనె లేక డాల్డా పోసి మరగనివ్వాలి. ఈ కలిపిన పిండిని, రొట్టెల పీటమీద తడిపిన గుడ్డ వేసి ఉసిరికాయంత పిండి తీసి గుడ్డపైన చేత్తో గుండ్రంగా పూరీ మాదిరి వత్తి ఎర్రగా వేయించి తీస్తే కరకరలాడుతూ కమ్మగా ఉంటాయి. ఇటు ప్రక్క కొబ్బరి నూనెతో చేసుకుంటారు. నచ్చిన వారు కొబ్బరి నూనెతో కూడా చేసుకోవచ్చు. ఓపిక ఉంటే ఇవి చేసుకుని డబ్బాలో పోసి గట్టిగా మూత పెట్టితే చాలా రోజులు నిల్వ ఉంటాయి.

పెప్పర్ వడ

మనకు కావలసినంత మినప్పప్పు నీళ్లలో నాన వేసి, నానాక నీరు ఓడ్చి గట్టిగా రాయిలాగా చేయి తడి చేసుకుంటూ, బరక బరకగా రుబ్బాలి. కొంచెం మిరియాలు, జీలకర్ర కచ్చా పచ్చాగా చితగ్గొట్టి పిండిలో కలపాలి ఇక ఇత్తడి గిన్నె బోర్లించి దానిమీద తడిగుడ్డ వేసి పైన చేసి నట్టే గుడ్డమీద పల్చగా పిండి వత్తి ఎర్రగా వేయించాలి. పిండిలో ఉప్పు కలపాలి కాని అంతటిలో కలపకూడదు. ఏ వాయకావాయ కొద్దిగా పిండి ముద్దజేసి తగినంత మెత్తటి ఉప్పు కలిపి చెయ్యాలి. ఇది మర్చిపోయి ఉప్పు కలిపారా మరి చెయ్యలేము. పిండి పల్చగా ఉండకూడదు. ఇంకో మాట. గుడ్డ కూడా తడుపుతూ ఉండాలి. లేక పోతే గుడ్డకు అంటుకుని తొందరగా రావు. ఇలాంటి టిఫిన్స్ ఇద్దరు, ముగ్గురు కలిసి చేస్తే తొందరగా అవుతాయి. వాయకు రెండు, మూడు పుంజీల చొప్పున మూకుడును బట్టి వెయ్యవచ్చును.

మిక్స్చర్

ఇది బాగా ఓపిక ఉన్నవారు చెయ్యాలి కాస్త ఖర్చు కూడా అయినా చేశామంటే 10, 15 రోజులైనా ఉంటుంది.


కావలసిన సామానులు —

2 గ్లాసుల మైదాపిండి.
3 గ్లాసుల సెనగపిండి.
1 గ్లాసెడు సెనగపప్పు.
1 గ్లాసుడు వేరుసెనగపప్పు.
2 గ్లాసులు అటుకులు
1½ పావుశేరు జీడిపప్పు తగినంత డాల్డా.

మధ్యాహ్నం చేస్తా మనగా ఉదయమే గ్లాసుడు సెనగపప్పు నానవేసి ఓడ వేసి, నీరు ఓడిపోయాక పీటమీద ఒక దళసరి బట్ట పరచి సెనగపప్పు బట్టపై బాగా పరచి పైన మరో బట్ట కప్పాలి. అలాగయితే బాగా నీరంతా ఇంకిపోతుంది

మైదా పిండిలో కొద్దిగా ఉప్పు, ఓ చెమ్చా వాము కొంచెం పేరిన నెయ్యి గట్టిగా నీరువేసి కలపాలి ఆ పిండిని పెద్ద పూరీ వత్తి అంతా నెయ్యి రాసి మళ్లీ మడతలు పెట్టి మళ్లీ పూరీలా పల్చగా వత్తి అరంగుళం పొడుగు, అరంగుళం వెడల్పున చిన్న చిన్న ముక్కలుగా చాకుతో కోసి వేరే పళ్లెంలో పెట్టాలి. ఇలా అన్నీ కోసుకు ఉంచాలి

వేరుసెనగపప్పు పొట్టు తీయాలి. జీడిపప్పు బాగు చేసుకు పెట్టుకోవాలి. కుంపటిమీద మూకుడు పెట్టి ముందుగా జీడిపప్పు వేయించి తీయాలి. తరువాత వేరుసెనగ పప్పు కూడా వేయించాలి. ఇంటో చిల్లుల పళ్లెం గనుక ఉంటే వేయించినవన్నీ అందులో గనుక వేస్తే చక్కగా నూనె అంతా క్రిందకు వచ్చేస్తుంది. ఒక గిన్నెమీద చిల్లులు పళ్లెం ఉంచితే ఆ నూనె మళ్లీ వాడవచ్చును. తరువాత మైదాపిండితో చేసిన బిళ్లలు వేయించాలి. ఇవి వేగాక పిడికిడేసి నానిన సెనగపప్పు వేసి ఎర్రగా వేయించాలి. తొందరగా అయిపోతుంది కదా అని—ఎక్కువ పప్పు వేస్తే బాగా గుల్లవిచ్చి వేగదు. అందుచేత కొద్ది కొద్దిగా వేయించాలి. ఇవి వేగాక గ్లాసుడు సెనగ పిండి గరిజారుగా నీరుతో కలిపి బూందీ దేవాలి. మిగతా రెండు గ్లాసుల పిండిలోనూ కొంచెం ఉప్పు వేసి గట్టిగా నీళ్ళు వేసి కలిపి కారప్పూస గొట్టంలో జంతికెలు పిండి, వేగాక, చేత్తో గుండ చేయాలి. ఇలాగ అన్నీ వేయించుకున్నాక అటుకులు గుప్పెడేసి వేసి వేయించి తీయాలి. ఇంక మిక్చరు తయారయిందన్నమాట. పెద్ద పళ్లెం తెచ్చి అందులో వేయించిన వేరుసెనగ, జీడిపప్పు, మైదాపిండితో చేసిన నమ్‌కీన్ వీటిని నమెకీన్ అంటారు), డాల్ పప్పు, కార



ఈ డిజైను పిల్లల లంగాల మీద, ఫ్రాకుల మీద చుట్టూ బార్డరులా కుడితే బావుంటుంది. ఇష్టం ఉన్నవారు చీరెమీద కూడ కుట్టుకోవచ్చు తెలుపు గాని, లేత రంగు బట్టమీద డిజైను కుడితే అందముగా ఉంటుంది. ఈ డిజైనులోని పువ్వులు, ఆకులుఅంతాముద్ద కుట్టు కుట్టుకోవచ్చు. లేదాపువ్వులు ముద్దగా కుట్టి,ఆకులు కాడకుట్టుతో సన్నగా కుట్టుకోవాలి. అప్పుడు కాడలకుగొలుసు కుట్టుతో కుట్టాలి. అంతా ముద్దకుట్టు కుడితే కాడలు సన్నగా కాడ కుట్టుతోకుట్టుకోవాలి. మరొక విషయం, ఈ డిజైను బట్టమీద వేసుకున్నపుడు దూర దూరముగా వేసుకోకూడదు. డిజైను రెండోసారి వేసుకున్నప్పుడు మొదటి డిజైను చివరరెండవదాని చివర కాడ కలిపివేయాలి. డిజైను ఒకదాని కొకటి కలిసిపోయి తీగ మాదిరిఉంటుంది.

—సి. రాధ (హైదరాబాద్)



వనితా వాణి

పరిత్యక్తల పరితాపం

22—2—61 తేది పత్రికలో కె. రాజ్యలక్ష్మి గారు వ్రాసిన "పరిత్యక్తల పరితాపం" వ్యాసం చాలా బాగుంది. అరిటాకుపోలిన అబల జీవితం సుఖమయం కావాలంటే స్త్రీకి సహనం ఎంతైనా అవసరం. ఇటువంటి వ్యాసములు వనితాలోకం శీర్షికలో ప్రచురించిన మీకు, రచయిత్రి గారికి నా హృదయపూర్వక అభివందనములు.

కుమారి బి. వెంకటరత్నమ్మ (అనంతపురం)

* * *

22—2—61 వ తేది ఆంధ్ర సచిత్ర వార పత్రికలోని 'వనితాలోకంలో ప్రచురించిన "ఉండి లేకపోవడం కన్న లేకపోవడమే మేలు" అను వ్యాసము చాలా బాగున్నది. దీనిని వ్రాసిన కె. రాజ్యలక్ష్మిగార్కి నా అభివందనములు.

కె. సుజాతకుమారి (పైమాఘం)

* * *

22—2—61 వ తేదీ పత్రికలో శ్రీమతి కె. రాజ్యలక్ష్మిగారు వ్రాసిన వ్యాసము చదివాను. కళ్లకు కట్టినట్లు చాల బాగా వ్రాశారు. ఈవిధముగా మన దేశములో చాలమంది వనితలు ఉన్నారు. ముఖ్యముగా మా యింట్లో మా తోడికోడలు ఉదాహరణకు బాగుగా సరిపోయినది. యిది చదివిన తరువాతనైనను మంచి మార్గములోనికి వస్తారని నమ్ముతున్నాను.

పురాణం ధనలక్ష్మికుమారి (ధర్మవరం)

* * *

పప్పును, బూంది, అటుకులు అన్నీ పోసి తగినంత కారంగుండ, మెత్తని ఉప్పు కలిపి బాగా నలుమూలలా కలిసేటట్లు కలిపి డబ్బాలో పోసి మూత పెట్టుకుంటే చాలా రోజులు తినవచ్చు. ఎవరికేనా యిస్తే ఇంట్లోనే చేసినదా ? అని అడుగుతారు. ఒక రోజు కష్టపడ్డా 10 రోజులపాటు హాయిగా ఉంటాము. చాలా రుచిగా ఉంటుంది. ఒక మాట. వేరుసెనగ పప్పు బజార్లో అమ్మే వేయించిన పప్పేనా సరే పొట్టు తీసి మళ్లా నూనెలో దేవాలి. పచ్చి పప్పయితే మనమే ఇసుకలో వేయిస్తే అంత పప్పూ ఒకేలాగు వేగుతుంది. అలా వేయించి పొట్టుతీసి మళ్లీ నూనెలో కొద్దిగా దేవుతే బావుంటాయి. చేసి చూసి ఎలాగున్నాయో తెలియజేస్తారా? ★

22—2—61 వ తేదీ పత్రికలో కె. రాజ్యలక్ష్మిగారు "పరిత్యక్తల పరితాపము" గురించి చక్కగా వర్ణించివ్రాసినారు. మొగవారు ఎంతకైనా సమర్థులు. ఎటొచ్చీ పాడయిపోయేది ఆడువారు మాత్రమే. భర్త విడనాడిన స్త్రీ అన్ని విధాల అధోగతిపాలయిపోతుంది. పురుషునికి మాత్రము ఎన్ని పనులు చేసినా గౌరవానికి లోపం ఎంతమాత్రము తగ్గదు."

లూటుకుర్తి సత్యవతి (విజయవాడ)

* * *

22—2—61 వ తేదీ వార పత్రికలో ప్రకటించిన "ఉండీ లేకపోవడం కన్న లేకపోవడమే మేలు" అన్న వ్యాసం బాగా ఉంది. కె. రాజ్యలక్ష్మిగారు చాలా అనుభవపూర్వకముగా వ్రాసినారు.

పిళ్లా లక్ష్మి తులసి (కాకినాడ)

* * *

స్త్రీల కర్తవ్యం

22—2—61 వ తేది పత్రికలో కె. రాజలక్ష్మిగారు వ్రాసిన పరిత్యక్తల పరితాపము చాల బాగుంది. నేటి మనసమాజంలో విగత భర్తృకలస్థితి చాలా వ్యాపించినది. దీనికి కారణం భార్యాభర్తల తీవ్రతయే. కాని స్త్రీలనే చీడపురుగులుగా చూస్తుంది లోకం. అలాంటి విగతభర్తృకలు చీడపురుగులుగా చూడబడకుండునట్లు స్త్రీలు ప్రవర్తించుట వారి కర్తవ్యము.

ఎన్. లక్ష్మిబాయి (చిత్తూరు)

* * *

22—2—61 వతేది పత్రికలో వ్రాసిన "పరిత్యక్తల పరితాపము" అను వ్యాసం చదివాను. బాగా ఉన్నది. రాజ్యలక్ష్మిగారు చాల అనుభవశాలురుగ కనబడుతున్నారు. ఆమె చెప్పినట్లు స్త్రీకి ఎటువంటి కష్టములు కలిగిన తన మెట్టినింటిని విడిచి రాకుండుటే మేలు. కావున యిక యిటువంటి వ్యాసములు వనితాలోకమున వ్రాసి మున్ముందు మన స్త్రీల అభివృద్ధికి తోడ్పడుదురని నేను విశ్వసించుచున్నాను.

ఎం. శ్రీనివాసమ్మ (కడప)

* * *

చిటికెలు వేసినా శబ్దం తప్పదే!

మొన్నటివరకు చదువుకుంటూ ఉండేదాన్ని. ఈరోజునుంచి యింట్లో కూర్చోమన్నారు కదా పెద్దలు అందుకని ఏమీతోచక 15—2—61 వ తేదీ పత్రికలో మందరపు లలితగారు వ్రాసిన వ్యాసం 'సైలెన్స్' చదివాను 'కొన్ని ఆశ్రమాలలో భోజనాల గదిలో విధిగా మవునాన్ని పాటించాలి' అని వ్రాశారు. ఏదయినా పదార్థం కావలసివస్తే పదార్థం పేరు చెప్పి వడ్డించండి అని పిలవకపోయినా వడ్డించేవారి నయినా పిలవాలి కదా. కనీసం చిటికెలు వేసయినా పిలవాలి కదా. అప్పుడు మాత్రం గోల తప్పుతుందా. అప్పుడు భోజనశాల అంతా చిటికెలశబ్దంతో నిండిపోతుంది. కాబట్టి అక్కడ మౌనం ఎలా పాటిస్తారో నాకు అర్థం కాలేదు.

ఇండుగు కళావతీదేవి (విజయవాడ)

* * *

ఊలుతో హాండ్ బాగ్

22—2—61 వ తేది వారపత్రికలో ప్రచురింపబడిన వూలుతో హాండ్‌బాగ్ అంతా వివరంగా తెలిసింది కాని, కుమారి ఆచంట కృష్ణవేణి అక్కయ్యగారు ఆ జడల కుట్లు ఏవిధంగా వస్తాయో కొద్దిగా రూపం వేసి చూపిస్తారా ? బాగ్ అంతా తయారైన తరువాత కాని నా అభివందనలు అందజేయను. ఏమంటారు ?

పి. వి. లక్ష్మి (నరసాపురం

* * *

సోదరి కుమారి ఆచంట కృష్ణవేణిగారు వూలుతో హాండ్‌బాగ్ తయారు చేయుట చాల చక్కగా తెలియపర్చారు.

నాకు ఇటువంటి కుట్టుపను లంటే చాల ఇష్టం. తీరికగా ఉండే సమయంలో వట్టి పుస్తకాలు చదవడమే గాక ఇటువంటి చేతి పనులు, అందులో ముఖ్యంగా అందంగా వుండేవి తయారు చేయడంవల్ల ఓర్పు, సహనం అబ్బడానికి ఆస్కారం ఉంది.


"బేబి" (మాధవరాయ్డుపాలెం)

* * *

చిన్న సలహా

కుమారి ఆచంట కృష్ణవేణిగారు వూలుతో హాండ్‌బాగ్ ఎలా అల్లాలో తెలిపారు. ఒక చిన్న సలహా. అలా పోగులు సమంగా జడల మధ్యకు కత్తిరించిన తరువాత చూచేందుకు చదరవు గడిగా కనబడుతుంది. దీనికి షేప్ ఇయ్యడం మరచిపోకూడదు. అంటే ఈ ఒక్కొక్క చదరానికి పై భాగంలో హెచ్చుతగ్గు లున్న వూలును పదునైన కత్తెరతో చక్కగా సమానంగా వుండేట్లు కత్తిరించి వూలును సర్దాలి. అలా ఒక్కొక్క చదరానికి వూలు కత్తిరించాలన్నమాట. అలా కత్తిరిస్తే బాగ్ వూలుతో అల్లినట్లు గాక చదర చదరానికి వూలు పరచుకుని ఉన్నందున వెల్వెట్ బట్ట అతికినట్లుగా తమాషాగా అవుపిస్తుంది. అలా కత్తిరించకపోతే వూలు నిక్కబొడుచుకుని పోగులు పోగులుగా కనబడుతాయి. అదీగాకు మనం

(45 వ పేజీ చూడండి)



దిండుగలేబులకు డిజైనులు

—కె. శేషయ్య (మిర్యాలగూడ)

వనితావాణి

వాడిన రంగు ఒకటి అయితే చదరాలకి షేప్ యిచ్చిన తర్వాత ఒక డైరెక్షనునుండి చూస్తే వెల్వెటు లాగున వూలు మెరుస్తూ ఈ హాండ్ బాగ్ చాలా గ్రాండ్‌గా వుంటుంది. రెండు విడి విడి రంగులు వాడే కంటెను ఒకటే రంగులో లేత, ముదురు రంగులు వాడితేనే బాగుంటుంది (నలుపు, పసుపు), (రోజా, ఎరుపు). ఈ కలర్ కాంబినేషన్స్ ఈహాండ్‌బాగ్ అల్లేందుకు బెస్ట్ అని నాఅభిప్రాయం.

బి. పద్మావతి (నెల్లూరు)

* * *

ఒక విజ్ఞప్తి

మన అభిమాన పత్రికలో "పాకశాల" శీర్షిక మహిళల కెంతో మార్గదర్శక మవుతూన్నందుకు అభినందించాల్సిందే.

సోదరీమణుల కెవరికేనా "అల్లం మురబ్బా" చేయడం తెలిస్తే "పాకశాల" శీర్షిక ద్వారా తెల్పుతారని నమ్ముతున్నాను. దీంట్లో రెండు రకాలున్నవి—పలకలాగా, గులాబ్‌జాం లాగానూ. విశదంగా వ్రాయాలని వినతి.

శ్రీమతి ఆర్ కె ప్రేమవతి (యాళ్లూరు)

* * *

'తాజ్ మహల్'

వనితాలోకం(22—2—61 వ తేదీ వారపత్రికలో) ప్రచురించిన క్రాస్ స్టిచ్ డిజైను 'తాజ్ మహల్' మంజులరాణీగారిది చాలా బాగుంది.

కుమారి రుక్మిణీదేవి (రావులపర్రు)

* * *

కుంకుమ మైనం

22—2—61 వ తేదీ ఆంధ్రసచిత్ర వారపత్రికలో సోదరీమణియైన ఎన్. సావిత్రి (గుంటూరు) కుంకుమ పెట్టుకునే మైనం తయారుచేయు పద్ధతి తెలిపారు. తయారు చేశాము. బాగా కుదిరినది.

ఎం. ఆర్. సుబ్బలక్ష్మమ్మ (మాముడూరు)

* * *

మనం ఒకరి ఇంటికి వెళ్లినా....

8—2—61 వ తేదీ ఆంధ్ర సచిత్ర వారపత్రిక వనితాలోకంలో ప్రచురించబడిన "మనం ఒకరి ఇంటికి వెళ్లినా—ఒకరు మనఇంటికి వచ్చినా" అన్న వ్యాసం చదివాను. దానిలో ఒ. వి. లక్ష్మి గారు వివిధమనస్తత్వాలు గల ఆడవారినిగురించి బాగా వ్రాశారు ఈ వ్యాసము స్త్రీ లోకమున కెల్ల చాల ఉపయోగపడును

జి. సత్య (అనంతపురం)

* * *

మొల్లమొగ్గలతో జడపట్టి

15—2—61 వ తేదీ వారపత్రికలో శ్రీమతి జి. ఇందిరాధర్ గారు చెప్పిన మొల్లమొగ్గలతో జడపట్టి కుట్టినాము. చాలా బాగుగా వచ్చినది. శ్రీమతి జి. ఇందిరాధర్ గారికి మా అభివందనలు మీ పత్రిక ద్వారా తెలుపగోర్తాను.

డి. వి. లక్ష్మి (అమనాం) ★

చిత్రమైన చెవిటివాడు

అది పురాతనమైన మహానగరము.

ఆ మహానగరమందు ఒకే ఒక ధర్మసత్రము గలదు. అందు రాకపోకలు విరివిగా జరుగుచుండెడివి.

ఒకనాటి సాయంసమయమున ఒక బాటసారి అశ్వారూఢుడై గుఱ్ఱపుశాల కేతెంచెను. అచ్చట ఉన్న గుఱ్ఱపువానితో ఇట్లు చెప్పెను. "ఓయీ! నా గుఱ్ఱమును జాగ్రత్తగా చూచుచుండుము. వీలైన ఒకసారి మాలీసు కూడా చేయుము" అని వెనుదిరుగునంతలో గుఱ్ఱపుశాలవాడు "అయ్యా గుఱ్ఱపుశాలలో జోటేమాత్రము లేదయ్యా! ఇప్పుడు గుఱ్ఱముల మీద వచ్చువారిసంఖ్య హెచ్చిపోయినది" అని చెప్పెను. అంత బాటసారి మొగము చిట్లించుకొని, "ఏమీ? ఏమనుచున్నావు? మా గుఱ్ఱమునకు బండ్లు లేవనుచున్నావా? అది దాణా గింజలు కూడా తినగలదు. జాగ్రత్త!" అని చెప్పెను. వెంటనే గుఱ్ఱపుశాలవాడు బాటసారి చెవిటివాడని గ్రహించి దగ్గఱకువచ్చి బిగ్గరగా, "గుఱ్ఱపుశాలలో స్థలము, చోటు ఏది? ఏదయ్యా? కావలసిన వచ్చి చూచుకొనుము" అనెను. అంత బాటసారి తల ఎగురవేయుచు, "ఓహో అదియా! అప్పుడే ఈనాము మొదలు పెట్టితివా? నేను తిరిగి వచ్చునప్పుడు ఎక్కువగానే ముట్టజెప్పెదనులే, గుఱ్ఱమును జాగ్రత్తగా చూడుము" అని వెంటనే సత్రాధికారివద్దకు వచ్చెను. సత్రాధికారి పడుక కుర్చీలో కూర్చుని పేపరు చదువుకొనుచుండెను. బాటసారి ఆయన దగ్గరకు వెళ్ళి, అయ్యా! ఇచ్చట బసకు ఏదైనా గది ఇప్పించగలరా?" అని అడిగి గదులవంక చూడ నారంభించెను. సత్రాధికారి చివాలున లేచి, "ఇచ్చట బసకు ఒక్క గది కూడా ఖాళీలేదు. అందువలన చాలామంది తిరిగి వెళ్ళినారు" అని జవాబు ఇచ్చెను. అంత బాటసారి "ఓహో ఈ గదికన్న ఆ గదియే


ఎమ్. ఎస్. కుమారి

సదుపాయమనుచున్నారా? ఫరవా లేదులెండి. ఏగదియైన సర్దుకొన గలను" అని చెప్పెను. సత్రాధికారి బిగ్గరగా, "బసకు గదులేవియు లే"వని గట్టిగా అరచి చెప్పెను. అంత నతడు "భోజనమునకు సదుపాయము గలదనుచున్నారా? ధన్యుడను. మీ మేలు మఱువలేను" అని అక్కడ ఉన్న కుర్చీలో కూర్చుని ఈలపాట పాడుకొనుచుండెను. సత్రాధికారికి కోపము హెచ్చి బిగ్గరగా, "ఓరీ! నీ చెప్పుకుమండ, నేను నీకు భోజనము పెట్టిన నా పేరు సాంబయ్యగాదు!" అనెను. అంత బాటసారి చిరునవ్వు నవ్వుచు "మీరు నాకు ఉల్లిపాయల సాంబారు ఒడ్డించెదననుచున్నారా? నాకు సాంబరుఅన్న చాలాఇష్టము. సాంబారుకన్న చాలు, కూర లేకున్నను ఫరవాలేదు. మీరు నన్ను చాలా ఆదరణగా చూచుదురని తెలియుచునే ఉన్నది" అని అన్నంతనే సత్రాధికారి కోపమెక్కువయ్యెనోగాని నవ్వువచ్చెను. ఇక చెవిటివాని కేమి చెప్పుటకు, ఏమి చేయుటకు తోచక న్యాయాధికారి చివరకా బాటసారికి భోజనము పెట్టకూడదని నిశ్చయించుకొని తన పని చూచుకొనబోయెను. బాటసారి చివాలున కుర్చీనుండి లేచి వంటఇల్లెక్కడనున్నదో, వడ్డన శాలకు దారులేవో, స్నానాలగదికి బోవుటెట్లో మున్నగు విషయముల కనిపెట్టుట కటునిటు దిరుగుచు గొంతసేపు కాలక్షేపమొనర్చెను. చెవిటివాడు కనబడకుండుటచే సత్రాధికారి గదులలోనున్న వారందరిని భోజనమునకురండని పిలిచి, "అయ్యా! సత్రములోనికొక చెవిటివాడు వచ్చినాడు. నేను మీకు మాత్రమే వంటచేసితిని. చెవిటివాడు వచ్చినా వానిని వెళ్ళగొట్టుట బ్రహ్మతరముగాదు. తరువాత నన్నని లాభమేమియు లేదు. స్నానాలగదికి వెళ్ళనక్కరలేకుండా ఇక్కడనే గంగాళములో నీళ్ళు పోయించితిని. వేగముగ నవశిష్టములు తీర్చుకొని వడ్డనశాలకు రండు. భోజనమువడ్డించి సిద్ధముగానున్న" దని చెప్పెను. ఈ మాటలు చెవిటివాడు చెవియొగ్గి విని వెంటనే స్నానముముగించి ఇదివరకే వడ్డన శాలకు దారులు కనిపెట్టియున్నవాడగుటచే దొడ్డిత్రోవను మొండిగోడదూకి వంటఇంటిలోనుండి వడ్డనశాలలోనికి వచ్చెను. అప్పటికి భోజనము చేయవలసినవారు విస్తరాకులముందు కూర్చుండిరి. వడ్డన

జరుగుచున్నది. అంతలో చెవిటి వాడు లోనికివచ్చుటగాంచి సత్రాధికారి తెల్లపోయెను. విస్తరిముందు బీటపై కూర్చున్న ఒకడు లేచి "నీకిక్కడ భోజనములేదు. ఆవలికి బొమ్ము" అని యఱచెను. బాటసారి చిరునవ్వు నవ్వుచు "అయ్యయ్యో! నాకొఱకు మీరేల లేవవలయును. వంటపూటింటిలో నతిథిమర్యాద లెందుకయ్యా! ఎచ్చటనో ఆకువైచుకొని కూర్చుందును గదా!" అని అతడులేచిన చోట గూర్చుండెను. లేచిన బాటసారి తనకు జోటులేకుండుటచే మొరడు వలె నిలువబడిపోయెను. ఇంతలో మొదటిపీటపై కూర్చున్న యాతడు లేచి "ఓరీ, చెవిటిపీనుగా! వెళ్ళిపోరా! నీకిక్కడ భోజనమునకు వీలు లేదురా!" అని చెప్పెను. బాటసారి "నన్ను మొదటిపీటపై గూర్చుండుమందురా; అయ్యో! నేను జుట్టమనా యేమి? నాకింత మర్యాద లెందుకు? అయినను గూర్చుండిన చోటునుండి లేవగూడదని పెద్దలు చెప్పుదురు" అని భోజనమున కారంభించెను. సత్రాధికారి కోపమాపుకొనలేక వెలుపలికి వెళ్ళిపోయెను. తక్కినవారు తొందరపడుచుండుటచే మఱొక మార్గములేక ముందుగా లేచిన యాతడే వడ్డింపవలసివచ్చెను.

చెవిటివాడు త్వరత్వరగా భోజనము ముగించి చేయి కడుగుకొని సత్రాధికారి యొద్దకు బోయి "అయ్యా! నాభోజనమున కియ్యవలసిన డబ్బిదిగో తీసికొనుడు" అని మైదణాలక్కడ బెట్టెను. సత్రాధికారి పెద్దపెట్టున గొంతెత్తి "రూపాయి తిండికిని మైదణాలిచ్చెదవా?" అని యాడబ్బు లతనిపై బడవైచెను. బాటసారి "సరి, సరి చెప్పరేమి? ఈదినము మనకు విందా?" అని యాడబ్బు జేబులో వైచుకొని యావలికి వచ్చెను.

తక్కిన బాటసారులు భోజనములు కానిచ్చుకొని యీవలికివచ్చి చెవిటివానిసంగతులు చెప్పుకొనుచు కాలక్షేపముచేసి పదిగంటలు కాగానే ఎవరిగదిలోనికి వారు పోవుటకు లేచిరి. చెవిటివాడొక గదిలో బఱుపుపై బరుండి గుఱ్ఱుపెట్టుచు నిదురించుటచూచి యాగదివారు బయటకువచ్చి "చెవిటివాడు నాగదిలో పరుండి, నిదురించుచున్నాడు," అని కేకలువైచుచుండెను. అంత ప్రక్కగదులలోని వారందరు కూడావచ్చి కేకలువైచిరి. అంత చెవిటివాడు ఉలిక్కిపడిలేచి "దొంగలు దొంగలు, డొక్క చీల్చివైచెదను. ఎందరు వచ్చినా నాకు భయము లేదు. నాదగ్గర పిస్తోలున్నది" అని జేబులో నున్న చిన్నతుపాకి తీసి పైకి పేల్చెను. దానితో బాటసారులందరడలిపోయి ఎవరిదారిన వారు పరుగెత్తి పోయిరి. చెవిటివాడు గదిలో హాయిగా తెల్లవారువఱకు నిద్రపోయెను.



ఒక పెద్దమనిషి షావుకారు వద్దకు వెళ్ళి తనకు నూరు రూపాయలు అప్పు ఇమ్మని కోరుతూ దానిలోనుంచి తిరిగి 50 రూపాయలు తీసుకోమన్నాడు.

షావుకారు అలాచేయడం ఎందుకని ప్రశ్నించాడు.

పెద్దమనిషి అప్పుడు మీరు నాకు 50 రూపాయలు బాకీ ఉంటారు? మీకు నేను 50 రూపాయలు బాకీ ఉంటారు. ఇద్దరి బాకీ చెల్లుఅవుతుంది.

బి. ఎస్. గౌడ్ (పెడన)

తెల్లవాఱగనే లేచి చెవిటివాడు దంతధావనము చేసుకొనుచున్న సత్రాధికారి కడకుబోయి "అయ్యా! నేను వెళ్ళుచున్నాను. మీరందఱు నేను చెవిటివాడననుకొనుచున్నారు. నాకు చెవుడులేదు. ఈ పూటకూటింట బస జేయుట కష్టమని యొక మిత్రుడు నాతో బందెము వైచెను. పందెము గెల్చుటకై నే నీమెత్తు నెత్తితిని. నాపని నెఱవేఱినది. ఇదిగో. నిన్నరాత్రి భోజనమునకు, గదిలో బరుండినందులకయిన డబ్బు ఇదిగో, వచ్చిన బాటసారుల కెట్లో నదుపాయము జేయవలెనుగాని కసరుకొనుటం. మర్యాదకాదని నా అభిప్రాయము దయయుంచి మిమ్ములను కష్టపరచినందులకు మన్నించుమ"ని అనెను. గుఱ్ఱము వానికి సొమ్మిచ్చి గుఱ్ఱముపై ఎక్కి వెడలి పోయెను. ★

చాటు కథామంజరి

మల్కిభరామ్, శ్రీ కృష్ణదేవ రాయలు కీర్తికాయులై యున్నంతకాలమూ, మైసూరి ప్రభువు చిక్క దేవరాయలు మన గలడు. ఈ మహారాజు పదునేడవ శతాబ్ది మధ్యంలో మైసూరును పాలించినాడు. సంస్కృత, ఆంధ్ర కర్ణాటకవులు అసంఖ్యాకముగ ఈ రాజన్యుని సుగుణములను కీర్తించి నారు.

అఖండ వైభవముతో కవితా విలాసలాలసతో ఈ మహారాజు కాలము గడచిపోయినది. సరసుడు, దాత, మహావీరుడు.

వివిధ విభవోన్నత సత్కీర్తి విజిత రజత
శాంకాదార శారకాదార వార
హారనీహార దివిషదాహారరుచిర
హార! మైసూరిచిక దేవధీర నీకు.
రంగరమణ దభంగ సామ్రాజ్యలక్ష్మి
నొసగుగాత నిజాంఘ్రి సారసముదాశి
పటలదరివీర మకుటాగ్ర ఘటితదివిజ
రాజమణికినిచిక దేవరాజమణికి

అని అనేక కవులు కీర్తించినారు.

చరిత్రలో చిక్కదేవరాయలు సాధించిన మహాత్కార్యములు అంతగా కానరావు. అరివీరుల గెల్చి నట్లు, మహామండలేశ్వరు డైనట్లు, చరిత్ర ఇదమిత్థముగా చెప్పలేదు కాని చాటుపద్యములలో చిక్క దేవరాయని ఘనకార్యము లెన్నో ప్రస్తుతింపబడినవి. ఎ (హె) క్కేరి శివప్పనాయనిపై దండెత్తి ఓడించి నట్లు మాత్రము చరిత్ర చెప్పు చున్నది.

డాసీ ఢిల్లీ కవాటమ్ములు వాటములయ్యె
గోలకొండకు గొత్తళాలు ఖలిసె
తగవిజాపురి నగడ్తలు పొగడ్తలు గాంచె
గటకార్గళములు మిక్కుటములయ్యె.
ప్రబలి కల్బరిగవప్రములు దీపములయ్యె-
నాగడాలుకక్కడా లతిశయిల్లె-
కొల్లూరు పలుదెఱుగుల ఫిరంగులబొల్చె
బెదదకోటకు రస్తుబెడిదమయ్యె
శౌరతొల్లగడానసీ వఱిమితఱిమి
నిక్కునెక్కేరి శివ్వపనేని సరగ
విఱుగబొడిచిన యావార విన్ననాడె
యాహవోపేంద్ర! దేవరాయక్షితీంద్ర!

అను చాటువు అందుకు సాక్ష్యం ఇస్తుంది. ఇక చిక్కదేవుని శౌర్య మిట్టిది.

చూచినజాలదా సుల్తాన్మహమ్మదు
పొదుసాయెదదాకు నీదుబాకు.
ఎదిరించ జాలదాయిక్కేరి శివ్వప
నేని పాలిటిమిత్తి నీదుకత్తి
కవసిన జాలదారవణించు రాయదు
సేదారులకు మారి నీదుచూరి.
మలసిన జాలదామధుర తంజాపురి
నేతలపై దూఱు నీదుబారు
పరనృపతులెంత నీయంత దొరకు రాయ,
భేరికాభూరి కాహళా భీల మకర
మర్తుబాంకుశదోనేజ మహితబిరుద
రాజదేవేంద్ర! శ్రీ దేవరాయచంద్ర!

బెజవాడ సదానందం

కట్టున్ మట్టుమ మీఱు నగ్గలికఉగ్గల్ పట్టి
యూరోర్ధుతా
గట్టుల్కుం జలపట్టి గట్టుకొని యక్కారెడ్డి
జే పట్టగా
బట్టెన్ బట్టిన మాత్రమా కరుణచే బాలించి
లాలించి చే
పట్టెన్ మాయురెచిక్కదేవ ధరణీపాలుండు
సామాన్యుడే?

చరిత్ర ఉగ్గడించని ఈ మహారాజు రణరంగ చరిత్ర మిట్లు వంద లాది చాటువుల మూటలతో కప్పబడియున్నది.

కురు విరాట వరాట కరహాట నృపజూట
తటకిరీటములపై దాకి తాకి,
చోళనేపాళ పాంచాల భూపాలవి
స్ఫార ఫాలములపై ప్రాలి ప్రాలి-
యంగ గౌళ కళింగ బంగాళదేశరా
డుత్తమాంగములపై గురికి యురికి
కుకుర కాశకరూశ కోసలక్ష్మాధీశ
మాంసలాంసములపై మలసి మలసి
ఎవ్వని భుజాసి జయలక్ష్మి నెనగియుండు.
నతడు పొగడొందు నెందును సనమసమర
విస్మర చమూసమూహ సాహసధురాప
రాజితనరారి చిక దేవరాయ శౌరి.
పంజరమునుంచి పండ్లు చక్కెర లిచ్చి
మాటనేర్పు చిలుక మనుపునట్లు
నిండ్లొసంగి ధనములిచ్చి విద్యలు నేర్పి
ప్రోవు బుధుల చిక్కదేవ విభుడు.

చిక్కదేవరాయలు అమృత హృదయుడని ప్రతీతి. 'పసిగాలిచే చింది పడునట్టి సెలయేటి సీటితుంపురులవంటివట ఆతనిమాటలు'.

అమృతం బానకయున్న ద్రుదుచులపై
నాశక్తియే కల్గదా
యమృతం బానిన మీద మానవశమా!
యాహా! శవద్విస్ఫుర
త్కమనీయోక్తులు నట్లగాదె! యిక మీదన్
గ్రోల కెట్లుందునే
నిమిషంబేనియు జిక్కదేవనృపతీ! నిస్తంద్ర
సాంద ద్యుతీ!

అని ప్రశంసింపబడిన సరసు డాయన!

★

జడకుచ్చులు

నేను బజారునుంచి వచ్చేసరికి మా పిల్లలిద్దరూ క్రొత్త గుడ్డలు కట్టుకొనివున్నారు. చిన్నమ్మాయి రత్నకుమారి పెళ్ళికూతురులా తలవంచుకొని వాళ్ళమ్మముందు కూర్చొని జడవేయించుకొంటూవుంది. పెద్దమ్మాయి ఇందిర గోడనానుకొని ఏడుస్తూ నిల్చొనివుంది.

"ఎందుకమ్మా ఇందిరా ఏడుస్తున్నావ్?" అని ఇందిర నడిగాను. సమాధానం రాలేదు. "అసలింతకీ ఏమిటి ముస్తాబు?" అని వాళ్ళమ్మనడిగాను,

"ఏముంది. ఈపూట సినిమాకి వెళ్తామని క్రొత్తబట్టలుకట్టి జడలు వేస్తున్నాను" అన్నది వాళ్ళమ్మ.

"అయితే ఇందిర ఏడుస్తుందెందుకు?"

"జడకుచ్చులు కావాలని చిన్నది ఏడుస్తూంది. అందుకని. 'రేపటికి జడకుచ్చులు చేస్తాను, నీకు రిబ్బను వేస్తాను' అన్నాను పెద్దదానితో. కాదు కూడదు జడకుచ్చులు తనకే వెయ్యాలని ఏడుస్తూంది ఇందిర" అని సమాధానం యిచ్చింది వాళ్ళమ్మ విసుక్కుంటూ.

"ఇందిరా! చెల్లాయిని వేసుకోనివ్వరాదూ ఈ ఒక్క రోజుకి?" అన్నాను గడ్డంపట్టి తల పైకి ఎత్తి కళ్ళల్లోకి చూస్తూ. "ఊహూ! నాకే వెయ్యాలి. అసలవి నావి కావా యేంది?" అన్నది ఇందిర ఏడుస్తూనే.

"నీ కేలేక! కాని, చిన్నాయి ఏడుస్తుందిగా! అందుకని ఇవ్వాళ నువ్వు రిబ్బను వేయించుకో! బంగారుకొండవు కదూ!" అన్నాను ఇందిరను సముదాయిస్తూ.

"నా కా రిబ్బనేం బాగుండలేదు. నా జడకుచ్చులే నాకు కావాలి!" అన్నది ఇందిర బుంగమూతిపెట్టి. "పోనీ, రేపు మనం క్రొత్తవి తెచ్చుకుందాం... సరేనా?"

"సరే" అన్నట్టుగా తల ఆడించింది ఇందిర.

ఇంతటితో ఈ తగవు తీరిపోయిందిగదా అని సంతృప్తిచెందాను. కాని, మా చిన్నది రత్నకుమారి ఊరుకుంటేగా!

"క్రొత్తజడకుచ్చులే నాకు కావాలి! పాతవి నాకొద్దు!" అని మారాము చేయసాగింది

"అయితే అక్కాయి జడకుచ్చులు అక్కాయి కివ్వు! రేపు నీకు క్రొత్తవి తీసుకొస్తాను" అన్నానో లేదో "ఇవిగోనమ్మా తీసుకో! నాకెందుకు?" అంటూ జడకుచ్చులు ఇందిరపైకి విసిరివేసింది రత్నకుమారి.

"పోనీ ఎలాగైతేనేం ఇందిర జడకుచ్చులు ఇందిరకి లభించాయ్! తగాదా తీరిపోయింది" అని మనస్సులో అనుకున్నాను.

కాని, అన్నీ అనుకున్నట్టుగా జరిగితే ఆశ్చర్యపడవలసిందేముంటుంది? అందులో పిల్లల తగాదాలు ఒక పట్టాన పరిష్కారమయ్యేటట్లయితే ఓ ఇల్లో ప్రథమ తాంబూలం పుచ్చుకునే 'స్త్రీ' కూడా పిల్లల్ని దువ్వేదీ బ్రతికేదీ తెలియకుండా బాధపడవలసిన అవసరం ఏముంటుంది?

"ముందు ..... క్రొత్తవి నాకే తెస్తానన్నావ్. ఇప్పుడేమో చిన్నాయి కంటున్నావు మళ్ళీ. అసలు నాకు యీ పాత జడకుచ్చులు వద్దులే" అంటూ విసురుగా లోపలికి వెళ్ళిపోయింది ఇందిర.

"అబ్బబ్బ! వీళ్ళు పిల్లలు గారు. పిశాచాలు. ఇప్పటివరకూ ఆ జడకుచ్చులు నాక్కావాలంటే నాక్కావాలని పోట్లాడుకున్నారు. తీరా యిప్పుడు నాకొద్దంటే నాకొద్దని మారాం చేస్తున్నారు. వీళ్ళతో ఏలా వేగటం?" అని విసుక్కుంటూ, తన ముందు కూర్చొనివున్న రత్నకుమారి తలమీద ఒక మొట్టికాయ వేసింది వాళ్ళమ్మ.

రత్నకుమారి కూనిరాగం తీయసాగింది.

"నోరు మూస్తావా, లేదా?" అంటూ చెయ్యెత్తింది వాళ్ళమ్మ మళ్ళీ కొట్టటానికి.

"ఎందుకు దాన్నలా కొట్టుకుంటావ్? ఎలాగోలా సముదాయించాలిగాని" అన్నాను.

"ఏమోనండి! వీళ్ళని సముదాయించడం నావల్ల గాదు. చేతనైతే మీరే సముదాయించుకోండి!" అన్నది వాళ్ళమ్మ.

అది ఒకవిధంగా నామీద 'ఛాలెంజి' చేసినట్టే అనిపించింది. అందుకని దిగ్గునలేచి లోపలికెళ్ళి ఇందిరను బుజగించి, మంచి బొమ్మల పుస్తకం యిస్తాను రమ్మన్నాను. ఇంకేం! నాగస్వరానికి లోబడిన పాములాగా నా గదిలోకి వచ్చి కూర్చుంది ఇంది.

అలపర్తి
వెంకట సుబ్బారావు

అలమరలోవున్న పిల్లల బొమ్మల శ్రీకృష్ణలీలలు పుస్తకం తీసి ఇందిర కిచ్చాను. వెంటనే ఇందిర ఆ బొమ్మలు చూసుకోవడంలో మునిగిపోయింది. మధ్య మధ్య 'ఈ బొమ్మేమిటి?' 'ఇందులో యీ బొమ్మ ఏం చేస్తుంది?' మొదలైన ప్రశ్నలడగసాగింది.

* * *

ఏదో నాకు తోచిన సమాధానాలు చెప్పసాగాను. అప్పుడప్పుడు ఏం చెప్పాలో అర్థమయ్యేదిగాదు. మెదలకుండా ఊరుకోవడమే శరణ్యం! కాని, ఇందిర ఊరుకుంటేగా? ఏదో సమాధానం తనే చెబుతూంది. 'ఆఁ అంతే!' అంటున్నాను నేను. దాంతో అది సంబరపడిపోతూవుంది.

వరుసగా బొమ్మలు చూస్తూ, బలరామకృష్ణులు ఏనుగును చంపుతున్న బొమ్మను చూపి, "యీ పిల్లలిద్దరూ ఎవరు నాన్నా?" అని అడిగింది ఇందిర.

"బలరామకృష్ణులు. ఇద్దరూ అన్నదమ్ములు" అన్నాను.

"మరి యిదేమిటి?" అని అడిగింది ఏనుగును చూపిస్తూ.

"ఏనుగు!" అని నే చెప్పానో లేదో...

"ఏనుగు ఏనుగు నల్లన
ఏనుగు కొమ్ములు తెల్లన
ఏనుగుమీదా రాముడు
ఎంతో చక్కని దేముడు!"

అంటూ వాళ్ళతాత నేర్పిన పాటపాడి, "మరి ఈ ఏనుగుమీద రాముడేడి నాన్నా?" అని అడిగింది ఇందిర.

"ఈ ఏనుగు మంచిది కాదులే. అందుకని దీనిమీద రాముడు లేడు."

"అయితే మరి యీ పిల్లలిద్దరూ ఎందుకెక్కుతున్నారు?"

"వాళ్ళు ఎక్కటంలేదు. దాన్ని చంపబోతున్నారు!"

"ఎందుకు?" అన్నది విచారంగా మొగం పెట్టి ఇందిర. ఎందుకు చంపుతున్నదీ ఇందిర కర్థమయ్యేలా చెప్పాలంటే మొత్తం కథ అంతా చెప్పాలి. అందుకని తేలిగ్గా దానికి నచ్చచెప్పడం ఎలాగా అనుకుంటూ వుండగా...

"అది మంచిది గాదని చంపబోతున్నారా?" అని మళ్ళీ ఇందిరే అడిగింది.

"అవును. అందుకనే!" అన్నాను నేను శ్రమ తప్పినందుకు సంతోషిస్తూ.

ఇంకొంచెంసేపు ఆ బొమ్మవంక చూసి "ఇంకా చంపరేం నాన్నా?" అని అడిగింది, ఇందిర.

ఏం సమాధానం చెప్పాలి? "ఇప్పుడప్పుడే చంపరులే" అన్నాను, ఏదో విధంగా దాటవెయ్యాలని.

"రేపు చంపుతారా?" అన్నది మళ్ళీ ఇందిర.

"అవును" అని తలవూపాను.

ఆ తర్వాత కొంతసేపు యింకా పరీక్షగా బొమ్మకేసి చూసి, "ఇదేమిటి నాన్నా?" అని అడిగింది ఇందిర, కృష్ణుని తలమీదవున్న "నెమిలికన్ను" చూపిస్తూ.


జడకుచ్చులు

"నెమిలికన్ను!"

"ఎందుకు తలమీద పెట్టుకున్నాడు?"

"అందానికి."

"అయితే మరి, యీ రెండో అబ్బాయి పెట్టుకోలేదేం?" పెద్ద చిక్కు ప్రశ్న వేసింది, దీనికి సమాధానం ఏం చెప్పాలో తోచటం లేదు. ఆలోచిస్తున్నాను.



"ఆ గొండ్లో అబ్బాయికి నెమిలి కన్ను లేదా పెట్టుకోటానికి ?' అని మళ్ళీ ఇందిర నాకు కొంచెం ఆధారం అందజేసింది.

దాంతో నా మనస్సులో ఒక మెరపు మెరిసింది. దీన్ని ఆధారం జేసుకొని ఒక కథ కల్పించి చెప్పి, ఇందిరలో మార్పు తీసుకురావాలనుకున్నాను.

"అసలా నెమిలికన్ను మొట్టమొదట పెద్దబ్బాయి తలమీదనే వుండేది. కాని, ఒకనాడు తనకా నెమిలికన్ను కావాలని యీ చిన్నబ్బాయి శ్రీకృష్ణుడు ఏడ్చాడు. ఇంకేం! పెద్దబ్బాయి బలరాముడు, తన తలమీది నెమిలికన్ను తీసి, తమ్మునికిచ్చాడు ఎప్పటికీ, అప్పటినుంచీ ఆ నెమిలికన్ను చిన్నబ్బాయి శ్రీకృష్ణుడే పెట్టుకుంటున్నాడు.

"అంతేగాని నీలాగా నాకే కావాలని మారాం చెయ్యలేదు పెద్దబ్బాయిబలరాముడు చిన్నవాడు శ్రీకృష్ణుడు ఏడ్వకుండా వుంటే చాలనుకున్నాడు.

"అందుకే పెద్దవాడు బలరాముడు బుద్ధిమంతుడని వాళ్ళమ్మ, నాన్న మెచ్చుకున్నారు.

"చిన్నవాడు శ్రీకృష్ణుడు అల్లరివాడని యిప్పటికీ అంతా అంటూ వుంటారు.

"తల్లిదండ్రులు చెప్పినమాట విన్నవాళ్లూ, తమ్ముళ్లనీ, చెల్లెళ్ళనీ ఏడ్పించకుండా ఆడించిన వాళ్ళూ మంచివాళ్లనిపించుకుంటారు. మరి, నీకుమాత్రం మంచిదానివనిపించుకోవాలని లేదూ?" అన్నాను.

"ఉంది" అన్నట్టుగా తలవూపింది ఇందిర.

"ఇంకేం! ఈ రోజునుంచీ నీ 'జడకుచ్చులు' చెల్లల్కి వేసుకోనివ్వు! నువ్వు రిబ్బను వేసుకుంచుకో!" అన్నాను.

"సరే!" అని తల వూపింది ఇందిర.

అంతే! అప్పటినుంచి మళ్లీ ఎన్నడూ 'జడకుచ్చులు' కావాలని మారాం చెయ్యలేదు ఇందిర. ★

ఒకానొక కేసులో తక్కువ ఫీజు పుచ్చుకున్నందుకు ఒక న్యాయవాదిని మరొక న్యాయవాది అవహేళన చేశాడు.

తక్కువఫీజు తీసుకున్న మాట నిజమేనని అంగీకరిస్తూ ఆన్యాయవాది ఇలా అన్నాడు:

"అయితే ఏం? మా క్లయింటువద్దఉన్న సొమ్మంతా ఫీజుగా గుంజుకున్నానులే."

తటవర్తి ప్రసాదరావు (హైదరాబాదు)

బడి అంటే.........

నాగభైరవ కోటేశ్వరరావు

అలవారి అమ్మాయిఅ రాజ్యలక్ష్మి
తొలినాడు బడినుండితిరిగి వచ్చింది
పలక బలపం అవల పారవైచింది
పలికింది తల్లితో మురిపమ్ము మీర.

"బడియంటే యేమిటోనని
భయపడ్డానే అమ్మా!
ఇంతేనా బడియంటే
వింతగ ఉందే చూస్తే!

"అది యేమిటె మా పంతులు
కంతపాటి గుండువుంది!
నున్నని ఆ గుండు మీద
నన్నని ఆ పిలకేమిటి?

చదువు చెప్పు మాస్టరుగద
చక్కని క్రాపు ఉంటేనేం?
"ముక్కుపొడుగు మాష్టారుకు
తిక్కేమైనా ఉందా?

తిక్కతిక్క ప్రశ్నలడిగి
తిప్పలు పెట్టాడు నన్ను
అంత గొప్ప మాష్టారే
అసలెరుగడు నాన్నపేరు!

"'స్టాండ'న్నా డొక్కసారి
చక్కగ నిలబడ్డామా!
అంతలోనె 'సిట్' అంటే
అందరమూ కూర్చున్నాం -

అదియేమిటె పిచ్చివాడు
అన్నమాట నిలుపుకోడు -
"గుండ్రని సున్నాలు చుట్ట
కుండ, వంకరటింకరగా

ఏమేమో వ్రాసిపెట్టి,
ఏమో! దిద్దంగ మనెను-
అదియేనా చదువంటే
అయితే నే చదువనమ్మ!

పిన్నిగారి మీనాక్షికి
పెద్దపేర్లు వ్రాసిపెట్టి
'అఆ' లను నాకువ్రాసి
అవియె దిద్ద మని నాడే

ఎందులకే మాస్టారుకు
ఇంత పక్ష పాతమమ్మ -
'కాకీ - నక్కా' పాటలు
కమ్మగ పాడాడు గాని

చక్కగ సినిమాలో పా
టొక్కటైన పాడలేదు.
ఆగుమూడు కూడనెంత
అవుతుందో చెప్పడంచు

పిల్లల నడిగాడమ్మా
పిచ్చివాడు మా మాస్టరు
ఆమాత్రము తెలియని వా
డేమి మాస్టరే చెప్పుము!

"రైలుఆట' అనే ఆట
రైటుగ నేర్పాడుగాని
బొమ్మల పెండ్లి ఆట
బొత్తుగ మాస్టరుకు రాదు.

చక్కని పూదోట బడికి
ప్రక్క, పూలు పూచివుంది—
మొక్కల కెవ్వరు నీళ్లను
మోసుకొచ్చి పోస్తారే!

బోడివాడు గద మాస్టరు
పూలెవరికొ చెప్పవటే!
అమ్మోవ్! శారద కున్నది
బొమ్మల పరికిణి ఒక్కటి

నాకూడా అల్లాంటిది
నాన్నెప్పుడు తెస్తాడే!

సాందీపని పర్వము—5


బ్రాహ్మణులకు వసంతము, క్షత్రియులకు గ్రీష్మము, వైశ్యులకు శరత్తు, ఉపనయనయోగ్యములైన ఋతువులుగా ధర్మశాస్త్రములు ఉన్నవి. అందుకు తగినట్లుగా వసుదేవుడు, గర్గుడు మొదలైన పురోహిత ప్రవరులతో ఆలోచించి శ్రీ కృష్ణదేవుడు ఆదిగాగల యదుకుమారులకు ఉపనయనముహూర్తములు గ్రీష్మమునందే నిర్ణయింపజేసినాడు. కాని ఆయనకు వదలని విచారము ఒక్కటున్నది. ధర్మశాస్త్రములు "గర్భాష్టమేషు బ్రాహ్మణం ఉపనయీత; గర్భైకాదశేషు రాజన్యం; గర్భద్వాదశేషు వైశ్యం" అని విధిస్తున్నవి. ఇప్పుడు తాను తన పుత్రులకు ఆ పదునొకండవయేడు దాటెడులోగా ఉపనయనము చేయకపోయినాడు. ఈ విచారములో ఆయన కొంత క్రుంగిపోయినాడు. సాటి క్షత్రియులు తన్ను గూర్చి, తనవలన జరిగిన ఈ ధర్మవ్యతిక్రమణమునుగూర్చి ఏమనుకొనుచున్నారో అని హ్రీ విధేయుడైనాడు. పురోహితులు ఆయనను అనునయించినారు. "వసుదేవ! ధర్మశాస్త్రములు నిర్ణయించిన యుక్తవయస్సు కుర్రలకు వచ్చినప్పుడు, ఉపనయనములు చేయలేకపోయినావు. అది దోషమే. కాని ఇక్కడ వింతకన్నను ప్రధానమైన విషయము ఒకటున్నది. అది దైవము. ఆదైవము ధర్మముకన్నను, పురుషకారముకన్నను బలీయమైనది. దానిని నీవు కాదనగలవా? మరి నీ పుత్రులు అందరి పుత్రులవంటి పుత్రులా! కారణ జన్ములు" అనినారువారు, ఆమాటలు అనగా, వసుదేవునకు సంతృప్తి అయినది. మరియు గర్గుడు ఆయనతో ఇట్లా అనినాడు: వసుదేవ! నీవు ఇక్కడ ధర్మవ్యతిక్రమణమునుగురించి విచారించి లాభము లేదు. ఎంత త్వరగా నీవు అనాశ్రములు అయిన బిడ్డలకు ఆశ్రమమును కల్పనచేయుదువో, అది చూచుకో. ధర్మము ఏమో ఇక్కడ అతిక్రమించబడినది. ఇంకను ఆ అతిక్రమణము బాధముకాడకుండా చూచుకొనవలయునుగదా!"

ఇట్టి పరిష్కారములతో శ్రీ కృష్ణ బలరామదేవుల ఉపనయన మహోత్సవము ప్రారంభమైనది. ఏతావన్తం కాలం అనాశ్రమిణోస్య కుమారస్యాశ్రమిత్వా దతిశయ సంపాదనార్థం, ఆయుస్తేజో వీర్యయశః శ్రీపుష్టి కామ్యార్థ ఫలసిద్ధ్యర్థం, సాంగోపాంగ సకలవేదాధ్యయనాధ్యాపకద్వారా తత్రతత్ర ప్రతిపాదిత నిత్యనైమిత్తిక కామ్యకర్మానుష్ఠానాధికార యోగ్యతాఫలసిద్ధ్యర్థం, చతుర్వింశత్యక్షర మంత్రోచ్చారణ ద్విజాశ్రమాధికార యోగ్యతాఫలసిద్ధ్యర్థం, వసుదేవుడు తన పుత్రులను బ్రహ్మచర్యాశ్రమప్రాపితులను చేయడానికి పూనిక వహించినాడు. ఆయనతోపాటు ఉద్ధవుని తలిదండ్రులు, సాత్యకి తలిదండ్రులు గూడ పూనిక వహించినారు. ఉపనయనములకు వలయు సర్వసంభారములు సమకూర్చబడినవి. నానాదేశముల రాజన్యులు ఆహూతులై ఉపనయనములకు విజయంచేసినారు. మాగధుడయిన జరాసంధుడు, అతని మండలమునందలి రాజులు మాత్రము రాలేదు. వసుదేవుడు పీటలమీద కూరుచుండుటకు ముందు, సర్వ యదువృష్ణ్యంధకాది చంద్రవంశవృద్ధరాజన్యులకు బట్టలు పెట్టినారు. ఉపనయన వేదికను జ్యోతిషరత్నములతో ప్రాక్ప్రత్యగుత్తరాయతంగా, పదషట్కయుక్తంగా, ఉదీచియామ్యములలో ఐదేసి పదములుగా నిర్మించినారు. పీఠములను గూడా సలక్షణంగా సంపాదనచేశారు. పీఠం అష్టత్రింశాంగుళం; ఔన్నత్యం షడంగుళం; అష్టాంగుళవిస్తారం, ప్రశస్తమై ఔదుంబరంతో నిర్మితములైన పీఠములు అవి. ముందు సర్వవిఘ్నపరిహారార్థము, సర్వవిఘ్నోపశాంత్యర్థము గణపతిపూజ జరిగింది. తర్వాత కుమారులకు అనుపనీత ప్రాయశ్చిత్తం జరిగింది. వరుసగా జాతకర్మ, నామకరణము, అన్నప్రాశనాది కర్మకాండ నడిచింది. దేవకీవసుదేవులు, రోహిణీ వసుదేవులు, తమబిడ్డలకు ఇందులో ఒక్క ఉత్సవమునుగూడా ఇంతవరకు జరుపలేదు. ఆ కారణము వలన, ఆకర్మలన్నియు, ఇప్పుడు జరుగుచున్నట్లే వారు భావించారు వారికి ఆబిడ్డలు జాతకర్మ అప్పుడు చంటిబిడ్డలై, నామకరణసమయంలో ప్రాకెడు బిడ్డలై, అన్నప్రాశన సమయములో త్రొక్కుడుఅడుగులుగా నడచెడు బిడ్డలై కన్పించినారు. దేవకి అనుకున్నది: "నా తండ్రి బోరగిలపడగా నేను చూడలేదు. ఉత్తానశాయియై నిదురించగా చూడలేదు. కేరున పాలకోసమ్ము ఏడ్వగా వినలేదు. మోకాటితండములు వేసి ప్రాకగా తిలకించలేదు. తప్పటడుగు లిడినప్పుడు బిడ్డను చూచుకోనదృష్టము పట్టలేదు. త్రొక్కుడు మాటలాడగా వినలేదు. నేను ఏమితల్లిని. ఈ బిడ్డను ఇప్పుడు చూచుకున్నాను. ఈ బిడ్డచిన్నతనము, ఆటలు, లీలలు చూడగా నోచుకోనిదానను! నేను తల్లినా! భగవంతుడా! నన్ను ఎంతటి దురదృష్టవంతురాలిని చేసినావు. నేను బ్రతికియు, బిడ్డముచ్చటలు నోచుకోని దానినైపోతిని కదా!" ఆమె కండుల నీరుతిరిగినది. వసుదేవుడు ఆమెను చూచి తానును మనసా దుఃఖించినాడు. రోహిణి విచిత్రవేదనమును పొందినది. "దేవకి! ఈఉపనయనములకు పీటలమీద కూర్చుండు నదృష్టమునైన భగవంతుడు మనకు అనుగ్రహించినాడు. ఇప్పుడటే నీవు కంట నీరుపెట్టు కొలునది. చూచినవారు నవ్విపోదురు" అని రోహిణి దేవకిని మందలించినది.

ముహూర్తము సమీపించుచున్నది. గనుక పురోహితులు తొందర పడినారు. ఉపనయనాంగం ప్రారంభం కావుటకు ముందు ఇంకా అంకురారోపణము, వపాసంస్కారము మొదలైన కార్యములు నడువవలసి ఉన్నవి. పురోహితులు సమస్త దేవతలను—నాందీ దేవతలను, శోభనదేవతలను ఆవాహనము చేసి అంకురారోపణము చేసినారు. ధ్యానావాహనాది షోడశోపచార పూజలు జరిపించినారు. తదుపరి చౌలము, వపాసంస్కారము జరిగినవి. శ్రీకృష్ణదేవుని మేనమామలే వడకపెండ్లికొడుకు లందరికిని కుట్టు

సోగులు తెచ్చినారు. రత్నములుపొదిగిన పువ్వులతో సోగులు అందముగా నున్నవి. వపా సంస్కారము పూర్తి అయినగాని, చౌలము జరుగదు పంచ శిఖలతో బిడ్డలను చూడగా తలిదండ్రులు ముచ్చటపడినారు. శ్రీకృష్ణ దేవునివి నల్లని శిరోజములు. ఉంగరములుతిరిగిఉన్నవి. వపాసంస్కారము జరుగుచుండగా, నీల కష్టపడినది. "స్వామి ! ఈ పంచశిఖలతో ఎట్టుండును. కుటిలాలకముగాని స్వామిమోము సుందరముగా నుండునా ?" అనుకున్నది. దాని భావమును గ్రహించినంతలో శ్రీకృష్ణదేవుడు గల్లున నవ్వినాడు. "ఏమే ! నీల ! పంచశిఖలతో నేను అందముగా నుండననియా నీ ఆలోచన ?" అనినాడు. "స్వామి ! మీరు ఎట్టులున్ననేమి ? అందముగానే యుందురు. మీరు అందమున కన్న అందగాండ్రు" అన్నది నీల. అందరును నవ్వులకు బడినారు.

వడుగుపందిరిలో నాల్గు పీటలు వేసి, ఆ పీటలముందు మరకము, మరకముచొప్పున యవధాన్యముల పోసి, ఆ పోసినరాసులపై అంగవస్త్రములు వేసి, ఆ వేసిన అంగవస్త్రముల మీద నీళ్లతోడి పళ్లెములను పెట్టి, వడకపెండ్లికుమారులను ఆపీటలపై కూర్చుండబెట్టినారు. ముందు దేవకీదేవి ఒక్క కార్షాపణమును శ్రీకృష్ణ దేవుని తలచుట్టును దిగదుడిచి పళ్లెమునందలి నీళ్లలో ఉంచినది. రోహిణియు బలరామునకు అట్లు చేసినది. ఉద్దవ సాత్యకుల తల్లులును అట్లు చేసిరి. తరువాత వసుదేవుడు శ్రీకృష్ణబలరాములకు కార్షాపణములు దిగదుడిచి పళ్లెములలో వేసినాడు. ఉద్దవ సాత్యకుల తండ్రులును తమబిడ్డలకు అట్లు చేసిరి. తదనంతరము సకల బంధువులును తమకోపినట్లు ధనమును దిగదుడిచి పోసిరి. నాడు మంగలులకు పండుగ అయినది. మంచివాడిగల నునుపైన కత్తులతో వడకపెండ్లికొడుకులకు వపా సంస్కారము జరుపబడినది. పంచశిఖలతో భగవంతుడు వామనమూర్తి పొడగరియైనట్లు గోచరించెను. ఆయనఅందమే విచిత్రమైనది. అప్రమేయమైనది. ఆ పంచశిఖలతో ఆయన పూర్వముకన్నను అందముగా గోచరించినాడు. ఆయన ఫాలము ఇప్పుడు మరియు విశాలమై తోచినది కన్నులు, నాసిక, గండములు సర్వమును ఒక క్రొత్తఅందమును తెచ్చుకొన్నవి ఆయన అందగాండ్రలో అందగాడు. ఇప్పుడు మరియు అందముగా నుండెను. అందమే తానై ప్రకాశించెను స్వామిగండములు కుండలముల కాంతులతో తళుకొత్తుచుండెడివి ఇప్పుడు ఆ కుండలములు లేవు. అసలు ఆకుండలములను, యశోదయు, నందుడును, విచిత్రముగా నిర్మింప జేసిరి. అవి చెవులకు తగిలించినంతమాత్రముననే అంటికొనిపోయి నిలిచి యుండునట్లు చేయించిరి రోహిణి అట్లుచేయించవలయునని చెప్పగా నట్లుచేయించిరి. ఇప్పుడు అస్వర్ణకారులు, మేనమామలు తెచ్చిన పోగులను శ్రీకృష్ణబలరాముల చెవులకు, ఉద్దవసాత్యకుల చెవులకు కుట్టినారు సాత్యకి పసివాడు. అతనిచెవులు నొప్పిపెట్టి, బాధను ముఖములో ప్రదర్శించగా, నీల అతనిని మేలమాడినది. "ఏమయ్యా ! సాత్యకి ! చెవులు కుట్టించుకొను నప్పుడు ఆడువారికి గూడ బాధ యుండదు నీకు ఇది యేమయ్యా ! ఇంత బాధ యైనది" అన్నది. సాత్యకి నవ్వినాడు. రోహిణి అన్నది. "ఏమో అనుకున్నాను. నీల గూడ



చిత్రకారుడు—ఎమ్. ప్రసాదరెడ్డి (ప్రొద్దుటూరు)

పట్టణపు మాటలు నేర్చుకొన్నది" అన్నది. అందరును నవ్వినారు. నీల అన్నది : "రోహిణీ తల్లీ ! నేను మొదట ఎక్కడి దానను. పట్టణములోని దానను. తర్వాత మీ బృందావనమునకు వచ్చినాను" "అవును ! అవును ! నీవు రాగా బృంద గూడ పట్టణ మైనది" అన్నది రోహిణి. తిరిగి అందరును నవ్వినారు.

వసుదేవునకును వారి మాటలు వినగా నవ్వు వచ్చినది. ఎప్పుడు నవ్వి ఎరుగని ఆయన గూడ ఇప్పుడు నవ్వినాడు. నీలను అతి ఆప్యాయముగా చూచినాడు "నీల ! నీవంటి కూతురు నాకు కల్గినచో నెత్తిన పెట్టుకొందును" అన్నాను. "ఇప్పుడు మాత్రమేమి ! స్వయంవరమున కొడుకుగెల్చుకొన్న కోడలు. దీనిని ఇప్పుడే నెత్తిన పెట్టుకోవచ్చును." అన్నది రోహిణి. నీల నవ్వినది. "తల్లీ ! మీరు ఒక్క కూతుకూనను కన్నచో వసుదేవులు మిమ్ము గూడ నెత్తిన పెట్టుకొందురు" అన్నది. తిరిగి అందరును గల్లున నవ్వినారు.

శ్రీ కృష్ణదేవుడు అన్నాడు : తల్లీ ! నీలకు మధురనీరు వంటపట్టినది.

రోహిణి . తండ్రీ ! రేపు దీనిని బృందకు పంపివేయుచున్నాను.

నీల : నేను బృందను వదిలి వుండనే ఉండను.

ఈ మాటలు ఎవ్వరికీ అర్థము కాలేదు. అందరు ఒకరి ముఖములను ఒకరు చూచుకొనిరి. ★



భరణీవారి 'బాటసారి'లో కడసారి వేసారిన బ్రతుకుబాటసారి నాగేశ్వరరావు, భానుమతి

స రి గ మ లు

నిర్'మాతర్మేదిని'...

'మాతర్మేదిని తాతమారుత:' అన్నాడు భర్తృహరి అన్నీ భరించే భూదేవి మాతగా అందులో వర్ణితం అలాగే నిర్మాత కూడా చిత్ర జగతికి మేదిని వంటివాడు చిత్రకారులకు నిర్మాత మాత వంటివాడు కాల్‌షీట్ల ఖర్చులు, సెట్టింగుల పెట్టుబడులు, చిత్రనిర్మాణానికి వెల్లబెట్టే పణం, తెరవరులతో అరమరికలు లేని పలుకుబడి, కావలసిన వారితో కావలసింది చేయించుకోగల తలుకుబడీ ఉండాలి అన్నీ దుబారా కాకుండా పొదుపుగా ఒడుపుగా తల్లిలా సర్దుకుంటూ, నటీనటులను, సాంకేతిక నిపుణులను పిల్లల్లా సంబాళించుకుంటూ, తగిన చోట్ల తగుమాత్రంగా సతాయించుకుంటూ కూడా—'ఆరామ్ హరామ్ హై' అంటూ వాక చక్యంతో, టాకటక్యంతో నిర్మాత మెలగాలి వెలగాలి లేకపోతే మిగిలేది గాలి!

అని తెలిసిన చిత్రవేదాంతి యడవల్లి లక్ష్మీనారాయణ చిరకాలంగా చిత్ర రచయితగా లబ్ధప్రతిష్ఠుడైన యడవల్లి నేడు నిర్మాతగా రాణించడానికి గల కారణాల తోరణాలు ఇంచుమించూ ఇవే అయినా, మొండి పట్టుదల, కథాబలం, ఆత్మవిశ్వాసం, మంచితనం, మాటవరస, నిర్విరామ కృషి అనే కారణాలు కూడా పై తోరణంలో గర్వకారణాలే 'నా యిల్లు' తరువాత ఈ యువ రచయితకు పదవకాశం 'రామదాసు' తో లభించింది 'రామదాసు' జైలు విడుదల యడవల్లి కీర్తివల్లి పెరుగుదలకు కారణం కాగలదు

ఆదర్శకుని ఆవేదన ...

నటుడు, దర్శక నిర్మాత, మధురగాయకుడు శ్రీ వేమూరి నాగయ్య ఉన్నతాదర్శాలు పెట్టుకుని తనను తనే తిట్టుకునే ఆవేశపరుడు బెంగాల్‌లో సత్యజిత్ రాయ్ వంగతనం గుబాళించే చిత్రాలు తీస్తే ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆదరించింది 'అచ్చ తెలుగు కథ, తెలుగువెలుగు కథ 'రామదాసు' పూర్తి చేయలేని నన్ను మన రాష్ట్రప్రభుత్వం ఆదుకొనలేక పోవడం దురదృష్టం'

'రామదాసు బందిఖానా విడుదల కోసం, నా యిబ్బందిఖానా విడుదల కోసమూ, నిత్యమూ ఆ భద్రాద్రిరామచంద్రుణ్ణే తలుచుకుంటున్నాను. గ్రహబలం ఎలా ఉన్నా శ్రీ రామానుగ్రహ బలమే కదాబలం' అన్నారు శ్రీ నాగయ్య

'ఏది ఏమైనా ఏప్రిల్‌కైనా 'రామదాసు' విడుదల కావాలి'—అనే నిశ్చితాభిప్రాయంగా నాగయ్య వినిపించారు

గుబాళించే గుమ్మడి .

గుమ్మడి నిండుతనానికి, పండుతే పచ్చదనానికి, శోభకు పెట్టిన పేరు గుమ్మడి మాటగా కూర్చునేవారు నెమ్మదైనవారని పేరు

అడుగిడిన అచిరకాలంలో అపురూపమైన రూపక ప్రతిభ చూపిన గుమ్మడి—గుమ్మడీ లాగానే నిండుతనం, పండుతనం కలవాడు నవ్య శ్యామల అయిన తెనాలిసీమవాడు అచ్చ రైతు బిడ్డ నయం, వినయం, అభినయం, అందులోనూ ప్రతిభ, ప్రత్యేకత కలవాడు గుమ్మడి నటించడు నటన అభినయం కానేకాదు ధరించిన పాత్రగా జీవించినవాడే నటుడు ఆ జీవన కృషి అభినయం అనిపించుకుంటుంది గుమ్మడి మాటలో, చూపులో, మాట మలుపులో, చూపు మెలువులో, ఆకృతిలో సహజమైన రూపక ప్రకృతి ఉంది 'రామదాసు' లో కబీర్‌గా 'అతని నటన అమృత సమంగా ఉంది' అన్నారొక ప్రసిద్ధ నటీకారులు గుమ్మడి గుబాళించడు కాని ప్రతిభగం గుమ్మడి తొలినుంచి గుబాళిస్తున్నాడు ★

సితారాపథంలో....

రోదసీకుహర గహనాంతరసీమ అక్కడక్కడ హిమ మహిమ ఉరేడులోకాల పైకోడ్డుపై శేషతల్పం ఆ తల్పంపై రెండు సజీవ సచేతన శిల్పాలు అనల్పమైన ఆ సుందర సంతరణంలో ఆ తల్లని తరుణంతో ధగద్ధగితాయమాన వరకిరణం తాని వని జగన్నాటక సూత్రధారణం అక్కడొక పరంజ్యోతి అవతరణం దాని పేరే శ్రీ మహా విష్ణువు ఆయన సరసన శ్రీ మహాలక్ష్మి

అలాహారు శేషతల్పగతులై యాతనావిగత ఆనంద సంగీత సంగతులై వినువీధిలో తే ఇస్తున్న సమయంలో హాయి సంగీతంగా, సంగీతం ఉమాదేవి రమణీయగీతంగా రాగేశ్వరి అయిన రాగేశ్వరిగా వినిపిస్తోంది

ఆ లక్ష్మీదేవి పాతివ్రత్యం శ్రీ హరిపాదాలు పట్టడంలోను, సపర్యలు చేయడంలోను వ్యక్తమవుతున్నది రమాదేవి సపర్యలకు, సంగీతానికి ముగ్ధుడవుతున్న పద్మనాభుడు ముగ్ధ మోహనంగా మందహాసియా, అంగీకారంగా శిరఃకంపనమూ చేస్తూ 'రెస్టు' తీసుకుంటున్నాడు కాని శ్రీహరిలో శ్రీహరి ఎక్కడో ఉన్నాడు ఆయన మనస్సు ఆ ధులు దాటి ఎక్కడో పచార్లు చేస్తోంది సర్వ గ పాం డైన ఆయన ఏదో ధ్యానంతో ఉన్నాడు ధ్యానం వనజాక్షుని కనుల మెరసి వనజాక్షి మల నారసి పరధ్యానంగా ఆమెకు టీక చెప్పు ంది కళవళపడిన కళలు ఆమె ముఖ కమలంలో క్ మన్నాయి

'కట్' అన్నారు దర్శకుడు ముక్కామల కృష్ణ ారి ఘట్టం గీతా పిక్చర్సువారి "బుష్య ది రమా, రమాధవులుగా అశోకత, హరన టించారు విజయా స్టూడియోలో ఫి[బవ ?2 వ తేదీని ఆ ఘట్టం చిత్రీకరించారు సంగీత టి వి రాజు, నిర్మాత శేషాచలం శెట్టి ఈ ద్విభాషాచిత్రం ఏప్రిల్‌లో విడుదల చేయాలని సంకల్పం

* * *

మాయామయం రాత్రివేళ దూరాన సిరాకుక్క గయ్యాళిగొంతు గోల ఆ రాత్రికి రాత్రించర చార చోరుల జోల

ఆ రాత్రిలో ఆ ప్రాంతంలో ఒక జమీందారు భవంతి రేబవళ్ల తేడా లేక నిటారుగా జబర్దస్తీగా ఉంది ఆ భవంతిలో పై అంతస్థులో మరో మూల గది ఆ గదిలో మాత్రం వెలుగు

చీకటి కడుపులో చిందే వెలుగులో ఓ పాతికేళ్ళ యువకుడు పాతికేళ్ళ ప్రభావం అతని స్వభావం అది పడక గది అందమైన స్ప్రింగ్‌కాట్ ఆ మంచంపై పవ్వళించి రాసలీలకు చెందిన రమణీయ శిల్పం ఒకటి చూసి ఆనందిస్తున్నాడు అతను మధురోహలేవో లహరులై 'ముహుర్ముహుర్మురదభంగతరంగాలై' ఆ పరువాలమోములో పరవళ్లు తొక్కుతున్నాయి ఆకాశ ధాత్రి అతని భావలోకంలో శరద్రాత్రి

ఇంతలో ధడాల్న ఎక్కడో తలుపు చప్పుడు గుభిల్లుమన్నది బావురుమంటున్న భవంతి ఆ గదిలో వాతావరణం మాత్రం భయ విహ్వలమైంది కాని ఆ పాతికేళ్ళ వయస్సు తొణకలేదు బెణకలేదు



ఆస్‌కాపంఛీ చిత్రంలో రాజేంద్రకుమార్ - వైజయంతీమాల.



రాజ్ కపూర్ ఫిలిమ్స్‌వారి 'జిస్ దేశ్ మే గంగా బహాతిహై'లో పద్మిని.



ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి 'భార్యాభర్తలు'లో పలుకుతున్న ప్రణయవీణ పలుకుతున్న అనురాగం.

ఇలా కొన్ని క్షణాలు గతించాయి

'కుమార్' అదుర్దాగా ఏదో పిలుపు ఆ పిలుపు వెంటనే ఆందోళిత మనస్కుడైన ఒక పెద్దవాడు పరుగుపరుగున వచ్చాడు గాభరాపడిపోతున్న అతని జుట్టు చింపిరిగా చికాకుగా ఉంది

'కుమార్—కే—పరుగెత్తు—పద పారిపో నాయనా'

'అర్ధరేయి మధ్యాహ్నం పరువు'—ఇదేమిటో ఆ పాతికేళ్ళలో ఒక్క ఏటికి కూడా అంతు పట్టలేదు ఈ వృద్ధుడు అతనికి పరిచయమున్నదే వాళ్ళ తాపా జేపీలు ఏమిటో మరి 'షడప్' (షటప్) అన్నాడు నిర్లక్ష్యంగా ఆ యువకుడు

ఈ ఆసామి హరామీ మానలేదు

'కాదు నాయనా పోలీసులొస్తున్నారు వెళ్ళిపో—రా'' అన్నాడు వణికిపోతూ '

'ఒక్కసారి ఆ పాతికేళ్ళా గాభరా పడిపోయి నాడు'

'ఆ పోలీసులా ఎందుకు ?' అన్నాడతను

'ఏమో ! నీకోసం వస్తున్నారు నిన్ను పట్టుకుంటారు ముందు పారిపో—'' అని నెట్టివేశాడు వృద్ధుడు

గాభరావడ్డ పాతికేళ్ళ పెక్కుబలంతోను పిట్టలా ఎగిరిపోయి, మేడమీంచి కిందికిదూకి పికబిగిని పలాయనం చిత్తగించాడు యువకుడు

'హమ్మయ్య' అని దిమ్ము, దమ్ము నిట్టూర్చాడు పాపం ఆ వృద్ధుడు.

సినీ తారాపథంలో

శోభా ఫిలిమ్స్‌వారి 'తల్లి—బిడ్డ' సాంఘిక చిత్రంలోనిది ఆ ఘట్టం యువకుడుగా హరనాథ్, వృద్ధుడుగా లింగమూర్తి పాల్గొన్నారు సహావతాక సన్నివేశం చిత్రీకరణలో నాగయ్య, బాలయ్య, టి ఆర్ రజని, శాస్త్రి (నూతన నటుడు) కూడా పాల్గొంటున్నారు

నిర్మాత, రచయిత యడవల్లి లక్ష్మీనారాయణ దర్శకుడు పి శ్రీనివాసరావు సంగీతం బి శంకరరావు (బొంబాయి) ఏప్రిల్ నాటికి చిత్రం విడుదల కాగలదని తెలుస్తూంది

* * *

నేను వింటే కమ్మని సినిమాపాటలు నిరంతరం వినిపించే వీనులవిందయిన ఒకద్వీపం చూడుకుంటే భీషణ సంభావన భూషణ రావణ పరిపాలితమైన లంక !

ఇంటిగుట్టు గుట్టుగా నేటుండి లంకకు చేటు తీసుకురాలేదింకా అహంబ్రహ్మ అయిన రావణబ్రహ్మ అనుభూతి పరిపక్వమూ కాలేదు లోక విద్రావణ భీషణ పరిపాలన విచ్చలవిడిగా నల్లేరుపై బండిగా సాగుతున్న చెడుకాలం ! !

కాలం తిరిగి లంకాపురంపై త్రిలోకాల మీద తిరగబడి అంతానికి సమీపిస్తున్న శతాక పరిణామాలు ! ! !

హరినామ స్మరణతో లోక విస్మరణ గావించి పరమాత్మ విలీనంకోసం తపిస్తున్న ప్రత్యగాత్ములయిన మహాత్ములు, ఋషులు, సాధువులు వారిన గోత్రీకులు అంతా చింతా కాంత్రులై దుష్పాంత్ర భ్రాంత స్వాంతులైన రక్కసిమూకల రక్కసపాదల్లో చిక్కి చికాకుపడి భోరుమని ఏడుస్తున్న హృదయ విదారక సన్నివేశం. ఆసన్నివేశం సృష్టించి కలించి గండరువు నిలువుగా తొడి ప్రమాణంగా నిశాటుగా నిలబడి వికటాట్టహాసం చేస్తున్న దశకంఠుడి ప్రతిమ ! అక్కడో ప్రతిమానాటకం !

ఆ ప్రతిమా నాటకంలో విషాద నిషాద త్రిరాగ సమన్విత దీన విలాప కలాపం. అప్రతిమానమైన ఒక అప్సర ! ఆ అప్సర పేరు సతీ సులోచన రావణబ్రహ్మ కోడలు. ఇంద్రజిత్ అయిన మేఘనాథుని భార్య

'నిదురింతువా దేవా
నీ భక్తావళి ఇటు శోకింపగ
.
ఓం నమో నారాయణా'

అని ఆమె దీనాలాపం. ప్రేమతో రికూర డైన వారిని విస్మరించి మామ, మననిచ్చిన వాడు ఆత్మోపచారం చేసుకుంటూ ంటే, ఆగ లేక వేగలేక దీన దీనంగా ఆమె ఆలాపిస్తున్నది.

అతి నాటకీయంగా వున్న ఈ దృశ్యంలోకి పరకాయించి మా సీ సతీ సులోచనగా అంజలీదేవి నటిస్తున్నారు. పాటల గంధి సుశీల గాత్ర ధారణలో దీనాలాప ప్రస్తరణ చేసిన ఆ గీతానికి సంగీతం టి. వి. రాజు.

రజనీకాంత్ దర్శకత్వంలో శ్రీకాంత్ ప్రొడక్షన్స్‌వారు భారీ ఎత్తున నిర్మిస్తున్న 'సతీ సులోచన' లోనిది ఆ ఘట్టం. ప్రకాశ్ స్టూడియో ఆవరణలో ఇరవై మూడు అడుగుల ఎత్తున రావణుని (ఎస్. వి. రంగారావు) ప్రతిమను నిర్మించారు.

మేఘనాథుడుగా ఎన్. టి. రామారావు నటిస్తున్నారు. సముద్రాల రచన. ఛాయ నాగేశ్వరరావు. ఏప్రిల్ లో చిత్రం విడుదల కాగలదని నిర్మాతలలో ఒకరయిన శ్రీ మాధవరావు తెలిపారు. ★

చిత్ర చర్యా

గ్రేట్ ఈస్టరన్ సర్కస్ దేశంలో పేరుపొందిన సంస్థ. ఫిబ్రవరి 24 నుంచి చెన్నపురిలో ఈ కంపెనీవారి చిత్ర చర్యా (సర్కస్) ప్రదర్శనాలు ప్రారంభమైనాయి. మద్రాసు అంతరంగిక శాఖామంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ఈ ప్రదర్శనం ప్రారంభించారు.

గాలి ఉయ్యాలలో జంపాల తూగి, కత్తిమీది పాముగ బాలికలు నిద్రించి, రోటిలో తలదూర్చి వెరచే లోకంలో సింహముఖంలో తలపెట్టి, ఇతరేతర అద్భుత చర్యలుచేసి 300 పై చిలుకు మంది మార్వెలం ప్రేక్షకులను ముగ్ధులను చేస్తారు.

అరేబియన్ వస్తాదు బదహాదూర్ ఖాండో ఖలప్రదర్శనం ఇందులో ఒక ఆకర్షణ. త్వరలో విదేశ పర్యటనకు వెడుతున్న ఈ బృందం పత్రికల వారికి 24 వ తేదీని సర్కస్ ప్రదర్శించారు.

సుబ్బారావు పోయాడు. స్నేహితులు దానిని గురించే మాట్లాడుకుంటున్నారు. సుబ్బారావుకు రెండుసార్లు మశూచికం వచ్చిందని, అదే అతని ప్రాణంతీసిందని ఒకరు అన్నారు.

మరొకరు ఇలా ప్రశ్నించారు "ఇంతకూ సుబ్బారావు మొదటిసారి మశూచికం వచ్చినప్పుడు పోయాడా, లేక రెండవసారి వచ్చినప్పుడా?"

తటవర్తి ప్రసాదరావు
(హైదరాబాదు)



'భార్యాభర్తలు'లో కృష్ణకుమారి, నాగేశ్వరరావు



"భక్తజయదేవలో" నాగేశ్వరరావు, శర్మ

ఒక పెద్ద కుటుంబరావు కథ:

'మేరాఘర్ మేరే బచ్చే'

ఇస్త్రీలో జబర్దస్తీగా తన పరువు మర్యాదలకు తనే గస్తీగా, తనవారి అవిధేయతకు తరచు కుస్తీగా, చెప్పిన మాట వింటేనే దోస్తీగా, జాస్తీగా తన అధికారం, దర్పం, పద్ధతులు, ఉద్ధతులు వారిపై రుద్ది రద్దీగా అహంకార్డీ సంసార సాగరయాత్ర జరిపిన ఇందర్ జిత్ (సొహరాబ్ మోడీ) అనే ఇంజనీరు టూకీకథ ఈ టాకీగా కథ!

ఆ ఇంజనీరుగారి మకాం భాగ్యనగరం. పెద్దకొడుకు అశోక్ (బాల్‌రాజ్) తండ్రి అభీష్టంప్రకారం ఇంజనీరు అవుతాడు. రెండోకొడుకు కిశోర్ (సుదేష్‌కుమార్) సంగీతప్రియుడు. ఇంజనీరు కావాలన్న తండ్రిమాట అతనిబాట కాకపోతుంది. పాటల బాటల మీదుగా సూటిగా పోవాలనుకుంటాడు. తండ్రికి ఎదురుతిరుగుతాడు. తమ ఇంట్లో పెరిగిన అనాధబాలిక లత (కవిత)ను ప్రేమించి పెళ్ళి చేసుకోవాలనుకుంటాడు. ఇక కూతురు మీనా (కుమారి నాజ్) కాలేజిచదువులో అసలు పాఠాలుమాని ప్రేమపాఠాలు పూని నరేన్ (సుబీరాజ్)తో కలిసిమెలిసి కార్యక్రమం మరోలానిర్ణయించుకుంటుంది. పప్పూ (డెయిసీ ఇరానీ) కడగొట్టుకొడుకు. వాడింకా అథం శుభం అందువల్ల లాభం తెలుసుకున్నవాడు కాదు.

ఈ పిల్లలతల్లి, ఇంద్రజిత్ ఇల్లాలు పార్వతి (సులోచన) యువతరానికి తల్లి; పెద్దతరానికి బానిస. సంప్రదాయికమైన ఆలోచనలకు, అలవాట్లకు, కట్టుబాట్లకు, మీదుమిక్కిలి నమ్మకాలకు ప్రతినిధి అయిన భర్తకు, వాటిని ఉల్లంఘించే పిల్లలకు మధ్య సేతువులా మిగులుతుంది. ఎటుపోవాలి ఏదికావాలి అనే సమస్య ఆ తల్లి మనస్సులో రగులుతుంది ఈ సంఘర్షణలో ఇంద్రజిత్, అశోక్ పెళ్ళి కిశోర్, మీనాలకు పెద్దింటి సంబంధాలు కుదుర్చుకుని వస్తారు. కాని ఈలోగానే ఇష్టప్రకారం పెళ్ళిళ్లు చేసుకున్న లతాకిశోర్‌లను, మీనానరేన్‌లను దీవించి కలకాలం జీవించమని ఆశీర్వదిస్తుందిపార్వతి.



శాంతికళా ఫిలిమ్స్‌వారి "శాంత" చిత్రంలో చలం, సురభి బాలసరస్వతి.

జరిగిన సంగతివిని ఇందర్ జిత్ మండిపడతాడు. కన్నతల్లి చల్లని మనస్సును అవిధేయతగా, అవిశ్వాసంగా, ప్రతీకారంగా భావించి కారంగానానామాటలు అంటాడు. న్యాయంకోసం, పిల్లల భవితవ్యంకోసం చేసినపని సమర్థిస్తుంది తల్లి, తల్లితండ్రుల ఘర్షణలో పిల్లవాడు పప్పూ ఎటూ విడువలేక చివరకు తల్లి ఒడికే చేరుతాడు. తండ్రి అశోక్ ఒకపక్షం; తల్లి, తక్కిన పిల్లలు మరోపక్షం అయిపోతారు. తరతరాలుగా ఉంటున్న భవనంవదలి వేరే కాపురం వెళ్ళిపోతారు.

తిరువాత యువతరంతో తల్లికి ఘర్షణ ఏర్పడుతుంది. జీవితంలో రకరకాల వెలుగు నీడలు చవిచూస్తుంది పార్వతి. పడుచుల కాపురాలు చిటుకులమంటలని రుజువవుతుంది. ధనం ఇంధనంగా వెలగబెట్టినవారు డబ్బులేక డబ్బుకు కొరగానివా రవుతారు.

మొత్తానికి తండ్రిని విడిచిన జీవితాలు తల్లడిల్లి చివరకు తండ్రిదగ్గరకు చేరుకుంటారు.

ఇంద్రజిత్ గా సోహరబ్ మోడీ ఆశించినంతగా నటించలేకపోయారు. ఆయన పూర్వ చిత్రాలు స్మృతిపథంలో ఉంటే ఇది తగిన స్థాయికి రాలేదనేకించ కొంచెం వుంటుంది. దర్శకుడుగా ఆయన ప్రతిభ ఒకటి రెండు చోట్ల తప్ప గుబాళించలేదు. వేగంగా నడవకుండా కథనం రంగస్థల నటనలాతోస్తుంది. పార్వతిగా సులోచన అతిసహజంగా నటించింది.

సుదేష్‌కుమార్, సుబిరాజ్, కుమారినాజ్, కవితా, సాధనాచౌధురీ చార్లీ బాగా నటించారు.

జి. డి. మద్గూల్‌కర్ రచించిన ఈ కుటుంబ కథ చిక్కనిదైనా చక్కని కథనంలేక రక్తి కట్టలేదు.

సర్దార్ మల్లిక్ సంగీతం సరసంగాఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి సహకారంతో నాగార్జున సాగర్ దృశ్యాలు చిత్రీకరించారు.

తలలెత్తే కొత్త తరంపై పాతతరం వారు తమకాలపు జీవన విధానాలు, భావాలు రుద్దడం అనర్థకమని బోధించే ఈ చిత్రం అంతగా సుబోధకం గాలేదు.

మినర్వా మూవీటోన్‌వారు 'సగర్వంగా' ఈ చిత్రం నిర్మించారు. కథావస్తువుమాత్రం గర్వకారణంగా పేర్కొనక తప్పదు.

ఫిబ్రవరి 24. న. అశోక్‌లో ఈ చిత్రం పత్రికల వారికి చూపారు. ★

న్యూఢిల్లీ లేఖ

(15 వ పేజీ తరువాయి)

స్వామికమైన పద్ధతులు అవలంబించడం ద్వారా అధికారం చేజిక్కించుకోవాలంటే భారత దేశానికి అనుకూలము చైనాకు ప్రతికూలము అయిన విధానం అవలంబించడమే మార్గమని కమ్యూనిస్టులు గుర్తించారని చెప్పవచ్చు. ఇందుకు ఆ పార్టీ జాతీయమండలి తీర్మానం తార్కాణము. అయితే ఈ విధానం నూతనరూపం సంతరించుకొన్న లెనిన్ సిద్ధాంతాలకు అనుగుణమైనదికాని, రష్యాకు అనుకూలమైనది కాని కాదు. అది భారత దేశానికి అనుకూలమైన విధానం అంతకన్నాకాదు. భారతీయ కమ్యూనిస్టులకు సంబంధించినంతమట్టుకు చైనాకు అనుకూలమైన వైఖరి అవలంబిస్తే ఎన్నికలలో దెబ్బ తినడం తథ్యమని గుర్తించడం మాత్రమే.

ఇంతటి చిన్న విషయాన్ని ఆధారం చేసుకొని కమ్యూనిస్టు సిద్ధాంతాలమీద తమ సిద్ధాంతాలు ఒక విధంగా గెలుపొందినట్లు పెట్టుబడిదారుల వర్గానికి చెందిన పత్రికలలో కొన్ని ఎందుకు గర్వి స్తున్నవో అర్థం కావడంలేదు. కమ్యూనిస్టు సిద్ధాంతాలు వాస్తవికమైనవి, ఆచరణ సాధ్యమైనవీను మన దేశంలో అధికారం చేజిక్కించుకొనడమే కమ్యూనిస్టుల లక్ష్యం. ఇందుకు వారు తొలుత హింసా పద్ధతి అవలంబించారు. అది విఫలమైనది. ఇప్పుడు వారు 'వెస్ట్ మినిస్టర్' రకం ప్రజాస్వామిక పద్ధతి అవలంబించి తమ లక్ష్య సాధనకు కృషి చేస్తున్నారు. శ్రీ నెహ్రూకు ప్రజాస్వామ్యమే ధ్యేయం. కమ్యూనిస్టులకు అలా కాదు. వారి లక్ష్య సాధనకు ప్రజాస్వామ్యం ఒక సాధనం మాత్రమే. అధికారం అంతా కరతలామలకం చేసుకొనడమే కమ్యూనిస్టుల లక్ష్యం.

ప్రచ్ఛన్న యుద్ధం

కాంగోలోని ఇటీవలి సంఘటనలు కూడా రాజధాని నగర వర్గాలవారి దృష్టిని అధికంగా ఆకర్షించినవి. కాంగోలో ఆఫ్రికన్ నాయకుల అమానుష హత్యాకాండ గర్హించనివారు ఎవరూ ఇక్కడలేరు. ఒక్కటిమాత్రం ఆక్షేపణీయమైనది. మనవారికి మన దేశానికి సంబంధించిన విషయాల పట్లకాక, ప్రపంచంలో ఇతరత్రా జరిగే అన్ని సంఘటనలపట్ల శ్రద్ధ ఆసక్తి అధికం అన్నది నిర్వివాదమైన అంశం. ఉదాహరణకు ఒక్క సంగతి నివేదిస్తాను.

మనదేశంలో క్రిందటి ఆరునెలలకుపైగా బొగ్గు రవాణా సమస్య విషమించి ఉన్నది. శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు, సర్దార్ స్వరణ్ సింగ్‌కు మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతూ ఉంది.

ఇది ఇలా ఉండగా ప్రణాళికా సంఘం సభ్యులు ఇద్దరు శ్రీయుతులు త్రివేది, మూన్ బొగ్గు గనులు దర్శించిన మీదట, ఉత్పత్తి అయ్యే బొగ్గు అంతా రైల్వేలు రవాణా చేయగలిగితే తప్ప ఇతోధికంగా బొగ్గు ఉత్పత్తి చేయవద్దని జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థను ఆదేశించారు. ప్రణాళికా సంఘం సభ్యులు ఇచ్చిన ఖండితమైన ఆదేశం ఇది. బొగ్గుగనులవద్ద ఉత్పత్తిఅయి రవాణాకు సిద్ధంగాఉన్న బొగ్గును రైల్వేలు రవాణా చేయలేకుండా ఉన్నవి. అయినప్పటికీ రైల్వే బోర్డు అధ్యక్షుడు సర్దార్ కార్నయిల్‌సింగ్ ఇటీవల పత్రికా విలేఖరులతో గోష్ఠిలో రైల్వేలకు సంబంధించినంతమట్టుకు పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నదని రుజువు చేయడానికి చాలా శ్రమ పడ్డారు.

నేపాల్‌రాజు తన దేశంలో పాలనాధికారంఅంతా హస్తగతం చేసుకొనడాన్ని గర్హిస్తూ భారత ప్రధాని శ్రీ నెహ్రూ అనేకమైన ప్రసంగాలు చేస్తున్నారు. నేపాల్ రాజు చర్య ఆ దేశంలో ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఆయన అధిక్షేపించారు. నిజానికి ప్రాచ్యంలో ప్రజాస్వామ్యానికి ఏకైక మూల విరాట్టు శ్రీ నెహ్రూ ప్రజాస్వామ్యం అంటే కేవలం పాశ్చాత్య గ్రంథాలలోను భారత రాజ్యాంగ చట్టంలోను పేర్కొనబడిన సిద్ధాంతాలు మాత్రమే కావని ఆయనే అంగీకరిస్తారు.

వెస్ట్ మినిస్టర్ స్థాయినే గనుక పాటించాలంటే ఏ ప్రజాస్వామ్యంలో అయినా శ్రీ జగ్‌జీవన్‌రాంను రాజీనామా యిచ్చి మంత్రివర్గంనుంచి వైదొలగమని ప్రధాని కోరిఉండవలసింది. ప్రధాన మంత్రి ఆదేశాన్ననుసరించి ఆయనే నియమించిన అధికారి మంత్రివర్గం కార్యదర్శి శ్రీ విష్ణుసహాయ్ నాలుగు నెలల క్రిందట సమర్పించిన నివేదికనుబట్టి అయినా ప్రధానికి ఈ విషయంస్పష్టమై ఉండాలి. రైలు ప్రమాదం జరిగితే తప్పు తన మీద వేసుకొని లోగడ రైల్వేలశాఖ మంత్రి పదవికి రాజీనామా సమర్పించారు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ కూడా అలాంటివ్యక్తేనని ప్రధాని అనుకొనడం పొరపాటు అని ఈ వ్యవహారంలో తేలిపోయింది. మంత్రివర్గ సభ్యులలో మరెవరికీ, ఆఖరికి శ్రీ కృష్ణమీనన్‌కు కూడా లేనంత ఆశ శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు ఉన్నది. ఇది అప్రస్తుతం కావచ్చు. ఏమైనా నేపాల్ రాజు చర్యలు గురించి మాట్లాడడానికి మారుగా ప్రధాని శ్రీ నెహ్రూ మనదేశంలో ప్రజాస్వామ్యం కట్టుదిట్టమైన పద్ధతిని అమలు జరిగేటట్లు చూడడం ముఖ్యం.

పతనావస్థలోఉన్న బ్రిటన్‌వంటి దేశాల మాట అటు ఉంచి రష్యావంటి ప్రజాస్వామిక దేశంలోనే తప్పు చేసిన వారిని దండించడం ఉన్నత పదవులలోనుంచి తీసివేయడం కద్దు.

రాష్ట్రపతి భవితవ్యం

స్థానిక వార్తా పత్రిక ఒకటి ఇటీవల దేశానికి ఒక ఉపకారం చేసినది. రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మరొక పర్యాయం కూడా రాష్ట్రపతి పదవికి పోటీ చేయ సంకల్పిస్తున్నారని ఆ పత్రిక ఖండితంగా ప్రకటించినది. ఇతరుల ప్రోద్బలం లేకపోతే రాజెన్‌బాబుకు అలాంటి సంకల్పం ఏమీ ఉండకపోను. కాని ఆయన మరొకసారి ఆ పదవికి పోటీ చేయకపోతే ఆయన అనుయాయులలో పలువురు దెబ్బతింటారు. వారే ఆయనను ఒత్తిడి చేసి మరల పోటీ చేయ సంకల్పించేటట్లు చేశారు.

ఏమైనా ఇప్పుడు ఈ విషయం బయటికి పొక్కింది దీనిమీద తీవ్రమైన తర్జన భర్జనలూ జరుగుతున్నవి. పత్రికలలో జరిగిన ఈ విధమైన ప్రకటనను ఉపేక్షించడం రాష్ట్రపతికి సాధ్యంకాదు.

దీనిలోని నిజా నిజాలు స్పష్టపరుస్తూ, ప్రధాని శ్రీ నెహ్రూ త్వరలోనే ఒక ప్రకటన చేయగలరని కూడా వార్త వచ్చినది. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పదవీ విరమణ చేసే పక్షంలో కొందరికి నిరుద్యోగం తప్పదు. ఆయన క్రింద తాత్కాలికంగా పనిచేసే వారిలో కొందరు దురదృష్టవశాత్తు పారిశ్రామిక కార్మికులు కారు కనుక వారికి నష్ట పరిహారం ఏమీ లభించదు. అయితే వారిలో చాలా మందికి న్యాయంగా రావలసినదానికన్నా చాలా అధికంగానే ముట్టుతున్నదని, చాలానే వెనక వేసుకొని ఉంటారనీ, అందుచేత వారికి అంత ఇబ్బంది ఉండదనీ అనేవారు ఉన్నారు. ★

సంగవారికి మాత్రమే

9 వ పేజీలో ప్రచురించిన ఈ సూచనలలో తొమ్మిదింటికి గాని, లేక మొత్తం అన్నింటికిగాని మీ సమాధానాలు "అవును" అనివస్తే, మీలాంటి భర్తలకోసమే స్త్రీలు కలలు కంటారంటే నమ్మండి. ఏడు లేక ఎనిమిది "అవునులు" వస్తే మీరు నిజంగానే యోగ్యులు. ఐదు లేక ఆరు "అవునులు" వచ్చినా ఫరవాలేదు.

ఐదుకంటే తక్కువ "అవునులు" వస్తే మాత్రం ఎందుకైనా మంచిది. మీ వ్యవహారాన్ని పునర్విమర్శించుకోండి.

ఆ ముద్దాయిని లెక్కలేనన్ని కేసులలో చూచి విసుగెత్తిఉన్న జిల్లా మునసబు "నిన్ను నేను క్రిందటి 25 సంవత్సరాలుగా చూస్తూన్నాను" అన్నారు.

ఆ ముద్దాయి ఇలా మనవి చేసుకొన్నాడు: "మీకు ప్రమోషన్ రాకపోతే నేనేమి చేయనండి?"

మందలపర్తి భుజంగరావు (భీమవరం)

పట్టుదలను వ్యక్తం చేస్తూ, చూపులతో నిప్పు కలు పలుకుతూ అతడు మళ్లీ గదిలో గస్తీ ప్రారంభించేశాడు.

* * *

పరీక్ష ముగిసిన తరువాత సీతాపతి అనంతమూర్తి కోసం పాఠశాల నలుమూలలా కలయ వెదికాడు. ఏదో పని ఉన్నవాడిలా గేటు దగ్గర కొచ్చి నిల్చున్నాడు. అరగంట సేపు వేచి చూశాడు గానీ, అనంతమూర్తి పొలకునమాత్రం కాన రావడంలేదు. హతాశుడైపోయి, తిరిగి వెళ్లి ఆఫీసు రూములో ఎదుట బెంచిపైన కూర్చున్నాడు. మనస్సు సరిగాలేక ఉదయం టిఫిను గూడా సరిగ్గా చేయలేదేమో, సీతాపతి కడుపులో కొక్కులు ద్రవ్వుతున్నాయి. నిస్సహాయకరమైన ఆ దుర వస్థలో సీతాపతి కళ్లల్లోనుంచీ దుఃఖం తొంగి చూచింది. స్కూలు జవానుచేత అరడజను అరటి పళ్లు తెప్పించుకుని, యిన్ని మంచినీళ్లతో సహా వాటిని ఉపాహారంగా స్వీకరించి అతడు మధ్యాహ్న భోజనం ముగించాడు. రెండుకు ప్రారంభమైన చివరి పరీక్ష నాలుగు గంటలకే ఆఖరైపోయింది. ఆ చివరి క్షణాన అనంతమూర్తి కోసం అన్వేషణ కొనసాగిస్తున్న సీతాపతి చూపుల్ని గనుక టెస్టు ట్యూబులో పెట్టి పరీక్ష చేస్తే, వాటిలో నగా నికి పైగా ఉన్మాద ఛాయలు పొడగట్టేవి. అనంతమూర్తి తనపై యిలాంటి దారుణమైన ప్రతీకారాన్ని తీసుకోగల డనుకోలేదు సీతాపతి ! మానవుల్లో యింతగా స్వార్థపరత్వం దాగివుందని అతడు భావించి ఎరుగడు. అమ్మో, ఎంత తీయగా మాట్లాడాడు అనంతమూర్తి ! ఆప ద్బాంధవుడి పాత్రకు శక్తివంచన లేకుండా న్యాయం చేకూర్చాడు. కాని అంతలో మేకప్ చెదిరిపోగా అసలు బండారం బయట పడిపోయింది. అతడి చేతిలో తనొక ఉపకరణంగా మెలగగలడని ఆశింప గలిగినంతవరకూ అతడు తనకు రక్షణ నిచ్చాడు. ఆ ఆశ అడియాస అయిన మరు క్షణం నుంచీ తనను శిక్షకు గురి చేసేశాడు. ఛీయీ అనంతమూర్తి ! నువ్వు స్నేహితుడివి గాదు. గోముఖ వ్యాఘ్రానివి నువ్వు !

తోడి మానవుల పట్ల విశ్వాసాన్ని సీతాపతి మొదలంటా తెగగోసేశాడు. భగవంతుడి దయను అంతిమ శరణ్యంగా స్వీకరించాడు. తెగువతో రోడ్డు పైకి వచ్చేశాడు. సందు గొందుల్లో పడి పది నిమిషాల్లో అనంతమూర్తి యిల్లు చేరుకున్నాడు.

ఇంటిలోపల ఏ మూల నుంచి గానీ అలికిడి వినరావడం లేదు.

గదిలో వంకీకి తగిలించిన చేతి సంచీ తీసు కుని హాల్లోకి వచ్చాడు సీతాపతి.

"అదేమిటండీ మేష్టారూ ! కాఫీ అయినా తీసుకోకుండా వెళ్లిపోతారా." కాళ్లకు చుట్టు కున్న తీగలా అడ్డు తగిలింది హేమ. ఆమె తల పైకెత్తి సీతాపతి ముఖంలోకి చూడటంలేదు. విరాదరణకు పాత్రురాలైన ముగ్ధ నాయికలా విన్నబోయిన వదనంతో నేల వైపు చూస్తోంది.

"చూడు హేమా ! మానవుడన్న తరువాత ఓ నియమానికి అంటిపెట్టుకోక తప్పదు. నాలోని దౌర్బల్యం అదే ! కఠినంగా ప్రవర్తించి నీ మన

అంగరక్షకుడు

(14వ పేజీ తరువాయి)

సుకు నొప్పి కలిగించాను. నిజం చెప్పు హేమా ! నీకు నాపైన కోపంగా ఉందికదూ ?"

హేమ కళ్లల్లో కన్నీళ్లు గిర్రున తిరుగు తున్నాయి. "మీ పైన కోపగించుకోడానికి నే నెవర్ని మేష్టారూ ?" హేమ కంఠం గూడా గద్గదికమై పోతోంది.

సీతాపతి హృదయం ద్రవించిపోయింది ఇంతగా ఆ లేత మనసును వ్యాకుల పరచిన తర్వాత తనపైన కోపగించుకునే హక్కును హేమకు ప్రసా దించకపోవడం అన్యాయమని గూడా అనిపిం చింది.

"సెలవిప్పిస్తే వెళ్లొస్తాను హేమా !" అన్నాడు సీతాపతి.

"వెళ్లిరండి మేష్టారూ !" అంది హేమ. అంత టితో ఆగిపోకుండా వీధి గుమ్మం దాకా వెన్నంటి వచ్చింది. "ఓ అయిదు నిమిషాలు ఆగలేరా

ఉపాధ్యాయుడు—'మదర్ టంగ్' అంటే ఏమిటిరా, గోపీ?
గోపీ—తల్లి నాలుక సార్.
సి. ఆదిశేషయ్య (నెల్లూరు)

మేష్టారూ ! అక్కయ్య కొళాయి దగ్గరికి వెళ్లింది. వచ్చాక చెప్పి వెళ్లగూడదూ ?"

"పరవాలేదులే హేమా ! రాగానే, వెళ్లిపోయా నని చెప్పు .... "

సీతాపతి నడవడంలేదు. పరతెంచి పోతున్నాడు. వీధుల్లో విద్యార్థుల కలకలం, సందు మొగలోనుంచీ 'అగ్గిరాముడూ !' అన్న కేక, సిమెంటు రోడ్డుపైన బూట్ల టకటకలు యిన్నిం టికి తోడు సీతాపతి మనసులో గూడు కట్టు కొన్న భయం—అన్నీ ఒకటిగా కలిసి అతణ్ణి ముందుకు తరుముతున్నాయి.

ఈ గగ్గోలుతో కలిసి ఉన్నట్టుండి ఓ పిలుపు గూడా వినిపించింది—

"మేష్టారూ ! ఆగండి మేష్టారూ !"

సీతాపతి వెనుదిరిగి చూచాడు. పిలుస్తున్న వ్యక్తి మరొకడూ, మరొకడూ కాదు. సాక్షాత్తూ ఆ చురకత్తి మీసాల సాయిబుల కుర్రవాడు !

సీతాపతి ఒళ్లంతటా ముచ్చెమటలు పోసేశాయి. గుండె ఆగిపోయినంత పనైంది. అతనీసారి పరుగే లంకించుకున్నాడు.

వెంబడిస్తున్న సాయిబుల కుర్రాడేమయ్యాడో సీతాపతికి తెలియదు. అయిదు నిమిషాలు గడిచీ గడవక ముందే అతడు బస్సు స్టాండులో ఉన్నాడు.

సమయానికి ఓ బస్సు కదలడానికి సిద్ధంగా ఉంది కాయాన్ని ఖాళీగా ఉన్న ఫ్రంటు సీటులోకి చేర వేసి సీతాపతి చుట్టూరా కలయజూడ సాగాడు

ఒకటి రెండు నిమిషాలు నిరపాయంగా గడిచి పోయాయి. మూడో క్షణాన రోడ్డుపైనుంచి బస్సు స్టాండులోకి వస్తున్న జన సమూహంలో సీతాపతి కంటికి మళ్లీ అపాయం దృగ్గోచర మైంది. అవే చురకత్తి మీసాలు ! అదే నొక్కుల క్రాపింగు ! వాడే వీడు ! వచ్చేస్తున్నాడు ..

సీతాపతి చేతలుడిగి శిలా విగ్రహమై పోయాడు.

ఇచ్చవచ్చినంత సేపు సీతాపతితో దాగుడు మూత లాడుకున్న అపాయం చిట్టచివరకు అతని ఎదుటకు రానే వచ్చింది. వచ్చిన అపాయం పల్లెత్తి పలకరిస్తోంది—

"నమస్కారమండి మేష్టారూ !"

సీతాపతి మనో వీధిలో నాథూరాం గోడ్సే ప్రత్యక్ష మవుతున్నాడు

"తోడుగా ఉండి మిమ్మల్ని బస్సు ఎక్కించ మన్నారు .... "

"య్యె ... య్యెవరు ?"

"అనంతం మేష్టరుగారు ... "

సీతాపతి తన చెవుల్ని తానే నమ్మలేకపోయాడ

"ఈ చీటీ గూడా యిమ్మన్నారు .... "

సీతాపతి చీటీ అందుకున్నాడు.

"ప్రియమైన సీతాపతీ !

"వూళ్లో మా నాన్నగారికి జబ్బుగా ఉందని మనిషి వచ్చాడు. నీతో చెప్పి వెళ్దామని స్కూలుకు వస్తూండగా మధ్యలో ఈ కుర్రాడు కనిపించాడు. పహిల్వాను లాంటి యీ కుర్రాడిని నీకు కాపు దలగా నియమిస్తున్నాను. వూరికి వెళ్లగానే జాబు వ్రాస్తావుగదూ .... "

"ఉదయం ఏదో చిన్న పొరబాటు జరిగి పోయింది మేష్టారూ ... కుర్రాడు మళ్లీ ప్రారం భించాడు.

ఒక్క పెట్టున సీటుపైన నిటారుగా కూర్చో గలిగాడు సీతాపతి. "ఇదిగో అబ్బాయ్ ! పొరబాట్లు మానవులకు సహజం. నువ్వు నిర్భయంగా యింటికి వెళ్లిపోవచ్చు నే నెప్పుడో కాగితాన్ని చించి గాలికి వదిలేశాను .... "


బస్సు కదిలింది.

కదిలిన బస్సుతోబాటు సీతాపతి ఆలోచనలు గూడా కదిలాయి. తొందరపడి అనంతమూర్తి అంతర్యాన్ని అపార్థం చేసుకున్నందుకు సీతాపతి కించపడిపోయాడు. పడిపోతూ తన పర్సనల్ రిజి స్టరులో యిదివరకే నమోదు చేసుకున్న అంశాల పైన ఎర్రగీటు వేసి, అప్పటి కప్పుడే కొత్త విష రాలను గుర్తించి ఉంచుకున్నాడు — అనంతమూర్తి అమృత హృదయుడు. అతడి యిల్లాలు ఉత్తమ గృహిణి. హేమ—తన హృదయంలో ప్రేమదీపాలు వెలిగించిన లేమ ! చివరకు చురకత్తి మీసాల సాయిబుల కుర్రవాడు గూడా వినయ విధేయ తలు గలిగిన బుద్ధిమంతుడు. ఏమిటో అను కున్నాడు గానీ రామన్నపేట చాలా మంచి వూరు...

రామన్నపేటను వెనక్కు నెట్టుకుంటూ బస్సు ముందుకు పరుగిడుతోంది ! ★

గళ్లనుడికట్టు-

ఆధారాలు




అడ్డం

2. స్వప్నం, ఉష్ణ.
3. ముందుకాలం తలక్రిందు అయింది.
6. సగ దుర్మార్గుని ముందే సొమ్ముగా మారుతుంది.
7. రాళ్ళ—
8. శిశువులో కొంచెం కన్ను!
9. నోటికి సంబంధించినదా?
11 అవిసెకూరలో ఇవి కానివి ఉన్నాయి!
12 చుట్టూ ఉన్న దారి.
14. ఛందస్సులో కూడా మాస్టారా?
15. భూకంపప్రమాదం బాగా తగ్గితేకూడా గుచ్చుకుంటుంది.
17. 17 నిలువు చివర తగ్గిన ప్రదేశం.
18. చాలా చిన్న 'వస్తువు', బొగ్గుపొడి వంటిది.
20. యమున పారే విభాగం.
21. పతాకములో కొంచెం చేర్చి, ముట్టుకొనరు.
22. పట్టాభిషేకం చేసుకున్నది.
23 ఉయ్యాలలో ఫూగితే పట్టు రాలుతుంది, జాగ్రత్త!
24. అవునే తిరగ కొట్టండి.
26. నోరు.
27. సరసముగా దాక్కున్న రాక్షసుడు.
29. ప్రథమావిభక్తి ప్రత్యయాలను వరుసంగా పశువుల ఆహారంగా మార్చండి.
30. ఆలయములో తాళసంబంధం కలది.
32. 25 నిలువులో సౌకుమార్యం ఉందంటే మీరు నమ్మరు!
33. ఇది 34 నిలువులో దాక్కొనిఉన్న జంతువు.
35. సేతునిర్మాణం మధ్యతో తూర్పుగోదావరి జిల్లాలో ఒక ఊరు దొరికిందట!
36. కాయము!
37. కట్టె సామాను, ఫిడేలుతో వాడేది.
38. మాసికములో ఉండగూడని కోపం— కాని ఉన్నది.
39. పేరంటము, కాలి కొట్టడానికి సగం వరకూ విరుస్తే?

నిలువు

1. అవసని, సొరకాయ మిగిలిస్తే?
2. గాంధీగారి చేతిలో సామాన్యంగా కనుపించేదా?
4. 3 అడ్డం సాగదీసి కవిని చెయ్యాలి.
5. ఎరుకలు మూషికం కలవారు.
8. పుడక అప్పుడప్పుడూ వచ్చేదేనా?
10. రుచికల పల్లవము.
11. కాదుకాదు!
13. రాజులకు సంబంధించిన విశేషణమా?
16. తాపము కల,ధ్వజం కోసం వెతకండి చూద్దాం!
17. తాడ.
19. సైనికుడు.
20. సంభీమ—
23. 30 అడ్డాన్ని అచ్చుతో చేర్చి ఊగండి.
25. జనపనార సంచి.
26. అలవాటు కలవాడు.
28. పసుపైనరాత్రి ఉంటుందా? అందుతో రజతము కానిదాంట్లో?
31. కీర్తి.
32. గోరువంక.
34. కోతిని పొడుగుచేస్తే వచ్చే కోయిల.
35. చేతునుకదా! అని ముక్కు చేయండి.


41-వ గళ్లనుడికట్టుకు జవాబులు



ఉపాధ్యాయుడు—ఏమండోయ్! మీ అబ్బాయి ఏమీ చదవడం లేదు. పైగా అల్లరి కూడా చేస్తున్నాడు. వాడిని మీరు కొంచెం అదుపులో పెట్టాలండి.

విద్యార్థితండ్రి—ఈమాత్రానికి నేను కల్పించుకోవడం దేనికండీ? క్లాసులో మా వాడి పక్కను కూర్చునే కుర్రాడిని చచ్చేటట్లు కొట్టండి. అదిచూచి భయపడి మావాడు మీరు చెప్పినట్లు వింటాడు.

బి. ఎస్. గౌడ్ (సెడప)



"నీవు రాకెట్‌లో బయలుదేరేముందు ఐదులక్షలరూపాయల చెక్కు ఇస్తాము. తిరిగివచ్చాక మార్చుకో!! ఏమంటావ్?"

చిత్రకారుడు—పి. శ్రీనివాసమూర్తి (తెనాలి)

ఆపడానికి ఏం కావాలి?

గానకళా సమితి ప్రారంభోత్సవ సందర్భంలో ఒక గాయకోత్తముడు. "నేటి గాన నైపుణ్యం, అందలి సాధక బాధకాలు, కళాకారులకృషి." తన ఉపన్యాసం ద్వారా వినిపించి, తానుఎన్నో పాటకచేరీలు చేసినాననీ, ప్రతి మూడుగంటల ప్రోగ్రాముకు అధమం మూడు వందలకు తక్కువసన్మానం అంగీకరించననీ చెప్పి, ఈనాటి కచేరీలోకూడ మూడువందలే స్వీకరించుటకు గర్వించుచున్నానని సభవారి అభినందిస్తూ ఉపన్యాసం ముగించి కచేరీ ప్రారంభించాడు.

ఒక పావుగంట భైరవి రాగాలాపన చేసి అరగంట కృతితో సతమతమై పాట పూర్తికాగానే గ్లాసుడు నీళ్ళు

పొట్టి కథలు

తాగి సభలో తన వీక్షణాలు నలుమూలలా సారించాడు హర్షధ్వానాలు వినిపిస్తాయేమోయని.

కానీ ఒకమూలనుంచి గావుకేక ఇలా వినిపించింది:

"మహానుభావా! ఇక్కడితో నీపాట ఆపేస్తే ఏం పుచ్చుకుంటావ్"

వి. కల్యాణి (చిందువారా–మ.ప్ర.)

* * *

శ్రద్ధకు కారణం

వెనకటికి ఒకానొక ఆంధ్రుడు పైచదువుకు ఇంగ్లండు వెళ్లాడు. ఒకానొకనాడు ఆతడు ఒక చిత్రమైన సంఘటన చూచాడు.

ఒక ఆంగ్ల యువతి భర్త సమాధివద్ద కూర్చుని విసన కర్రతో విసురుతూ ఉన్నది. ఆంధ్రుడు అదిచూసి "ఆహా! భారతదేశంలో ఎందరో ప్రతివ్రతలు ఉన్నారు. కాని ఇంతటి మహాఇల్లాలుగురించి ఎప్పుడూ విని ఉండలేదు. ఆమె భర్త నిజంగా మహాఅదృష్టవంతుడు" అనుకున్నాడు. ఆమె దగ్గరికి వెళ్లి "అమ్మా! మీ పతి భక్తి గొప్పది. మీవంటి మహాఇల్లాలిని మా భారతదేశంలో ఎప్పుడూ చూచి ఉండలేదమ్మా" అన్నాడు.

ఆమె విసురుతూనే ఇలా అన్నది: "నా భర్త సమాధి సిమెంటుచేసి పనివాళ్ళు ఇప్పుడే వెళ్ళిపోయారు. సిమెంటు ఇంకా గట్టిపడలేదు. తడి ఆరకపోతే ఆయనగారు మళ్లీ సమాధిలోనుంచి లేచి వస్తారేమోనని విసురుతున్నాను, నాయనా."

బిట్రా సూర్యనారాయణమూర్తి (కాకినాడ)

* * *

మోహన్–ఒరేయి కృష్ణా! ఇప్పుడు ఏమిచేస్తున్నావురా?

కృష్ణ–పి. యు. సి. ఫైనల్ చదువుతున్నానురా.

మోహన్ – పి. యు. సి. ఫైనల్ ఏమిటిరా?

కృష్ణ–డిగ్రీ కోర్సుల్లో అయితే మూడోఏడాది ఫైనల్ కదుట్రా. అలాగే నాకూ ఇది పి. యు. సి. మూడో ఏడాది.

—ఎమ్. వి. కృష్ణయ్య (రేబర్తి)

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd,. by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street. Madras-1. Editor S. Sambhu Prasad



"బజారు"

శిల్పి—గిడుతూరి లక్ష్మీనారాయణ (బొంబాయి–14)


అత్యంత సొగసు
మీరు "'హేజ్‌లైన్' స్నో" వాడుతుంటే అత్యుష్ణ
ప్రాంతపు ఎండ, గాలి లేక వర్షము మీ సొగసును
కళంక పర్చజాలవు. చర్మ సౌందర్యమును
గలిగించుటకు దివ్యమైన "'హేజ్‌లైన్' స్నో"
మీ చర్మమును మృదువుగాను సొగసుగాను వుంచును.
ఇది చోర-నిరోధక ప్యాకింగుతో వచ్చుచున్నది
For the Skin
HAZELINE SNOW
"'HAZELINE' SNOW"
"'హేజ్‌లైన్' స్నో"
ట్రేడ్ మార్కు
బరోస్ వెల్కమ్ ఉత్పత్తి
BWY-4